నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి 11 | సంచిక 105
శుక్రవారం | 9 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్
| పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : నవమి మ.2.34, అనూరాధ రా.7.07, వర్జ్యం రా.1.16 నుంచి 3.01 వరకు,
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి మ.1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.49 గం; సూర్యాస్తమయం: సా. 6.12 గం.

బేగం ఖలిదా జియాకు ఐదేళ్ల జైలు



6లో

- విదేశాల నుంచి తెచ్చిన విరాళాలను వ్యక్తిగతంగా వాడిన జియా

ఎట్టకేలకు కేవీపీకి మాట్లాడే ఛాన్స్



6లో

- స్థానంలో కూర్చుంటే అవకాశం ఇస్తానన్న వెంకయ్యనాయుడు

ఇకపై రాహుల్‌లే నా బాస్



6లో

- నాకింకే సందేహమూ లేదు
- ఇక నా బాస్ కూడా రాహుల్ గాంధీయే
- సోనియా కీలక వ్యాఖ్య
- నాపై చూపిన విశ్వాసాన్నే రాహుల్ పైనా చూపండి
- కాంగ్రెస్ ఎంపీలతో సోనియా గాంధీ

సవాల్‌కు సై





రాజకీయ సన్యాసానికి సిద్ధమన్న కోమటిరెడ్డి

- అధికారంలోకి రాకపోతే ఉత్తమ్‌తో కలిసి రాజకీయ సన్యాసం చేస్తా
- టీఆర్ఎస్‌కు 100 సీట్లు వస్తే ఇకపై రాజకీయాల్లోనే ఉండబోను
- రాహుల్‌ను విమర్శించే అర్హత మంత్రి కేటీఆర్‌కు లేదు
- కేటీఆర్ పదవి అహంకారంతో ఇష్టారీతిలో మాట్లాడుతున్నారు
- సీఎల్పీ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకపోతే టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు తాను రాజకీయ సన్యాసం చేస్తానని సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. దమ్ముంటే ఉత్తమ్ విసిరిన సవాల్‌ను స్వీకరించాలన్నారు. రానున్నా ఎన్నికల్లో టీఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని, కాంగ్రెస్ ఓడిపోతే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటారా అన్న మంత్రి కేటీఆర్ సవాల్‌పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. ఉత్తమ్‌తో మాట్లాడానని కేటీఆర్ చేసిన సవాల్ స్వీకరిస్తున్నామన్నారు. గురువారం అసెంబ్లీ మీడియాహాల్‌లో కోమటిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ కేటీఆర్ అధికారం ఉందని మూర్ఖంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఐఏసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని విమర్శించేస్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. కేటీఆర్ కుటుంబంలాగా, రాహుల్‌గాంధీది దోచుకునే కుటుంబం కాదన్నారు. దేశం కోసం త్యాగం చేసిన కుటుంబమని కోమటిరెడ్డి అన్నారు. కేటీఆర్ భాష తీవ్ర అభ్యంతరకరమని అన్న ఆయన, కాంగ్రెస్‌ను లోఫర్ పార్టీ అని విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో సగం కాంట్రాక్టులు , మిషన్ భగీరథ, ఫైబర్‌గ్రిడ్‌లో సగం కంపెనీలు కేటీఆర్‌వేనని ఆరోపించారు. దోచుకున్న డబ్బును దాచుకునేందుకే తరచూ ఆయన విదేశాలకు వెళ్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ చేతగానితనం వల్లే బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు తనను పార్టీలోకి రమ్మని కేటీఆర్ అడగలేదా? అని ప్రశ్నించారు. మీరు తన దగ్గరకు వచ్చారే తప్ప తాను ఏనాడూ రాలేదన్నారు. కావాలంటే కేటీఆర్‌కు సీసీ టీవీ ఫుటేజ్ చూపిస్తానని కోమటి రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోలేకపోవడం మీ అసమర్థతే అన్న కోమటిరెడ్డి మోదీని విమర్శించాలంటే భయపడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌కు 70 స్థానాలే కాదని అంతకంటే ఎక్కువ స్థానాలే వస్తాయన్నారు.

మీకు మద్దతు పలుకుతుంటే మాకు ఏమి ఇచ్చారు?



- నోట్ల రద్దు, జీఎస్టీకి మద్దతు ఇచ్చాం
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ మీవెంటే
- తెలంగాణకు ఏమిచ్చారు?
- విభజన హామీలన్నీ అమలు చేయాలి
- రైతులకు ప్రాధాన్యత మరిచారు
- ఏపీ ఎంపీలకు మద్దతు
- పార్లమెంట్‌లో కవిత

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలకు తెలంగాణ సర్కార్ పూర్తి మద్దతు ప్రకటిస్తూ వచ్చిందని, అయితే బడ్జెట్‌లో తెలంగాణాకు ఏమిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని టీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. గురువారం బడ్జెట్ అంశంపై జరిగిన చర్చలో కవిత పాల్గొంటూ పెద్ద నోట్ల రద్దుతో పాటు జీఎస్టీ అమలుపై కేంద్ర నిర్ణయానికి తెలంగాణ సీఎం కేసీఆర్ సంపూర్ణ మద్దతు తెలిపిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. జీఎస్టీ, నోట్లరద్దుకు తాము మద్దతునిచ్చామని, తెలంగాణకు కేంద్రం మద్దతునివ్వాలని అభ్యర్థించారు. కేంద్రం ఎరువుల సబ్సిడీని నేరుగా రైతులకు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. ఫర్టిలైజర్ కంపెనీల మిగతా 6లో

రైతులను మోసం చేస్తే కఠినం



- క్రిమినల్ కేసులు నమోదు
- అసలు రైతులే లబ్ధి అందాలె
- జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- మార్కెట్ యార్డులలోనే కొనుగోలుకేంద్రాలు
- మార్కెట్‌లో ధర తగ్గగానే కొనుగోలు కేంద్రాలు తెరవాలి
- మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రైతుల ముసుగులో క్రయవిక్రయాలు జరిపే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి హరీశ్ రావు కోరారు.నకిలీ రైతుల పట్ల జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇలాంటి ఘటనలపై ఆయా జిల్లా కలెక్టర్లు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసలు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మిగతా 6లో

ఏపీకి రిక్త హస్తమే



లోక్‌సభలో పాత పాటే పాడిన అరుణ్ జైట్లీ

- పార్లమెంట్‌లో జైట్లీ ప్రసంగం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు
- ఏ ఒక్క విభజన హామీపైనా ప్రకటన చేయని ఆర్థిక మంత్రి
- సానుభూతితో పరిశీలిస్తున్నామని మాత్రమే వెల్లడి
- అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని ఊరడింపు
- హోదా గురించి అడగవద్దని హితవు
- దేశ రాజధానిని తాకిన హోదా సెగ
- ఎంపిల ఆందోళనపై నిర్దిష్ట ప్రకటన చెయ్యని జైట్లీ
- ఎంపిల నిరసన మధ్యనే కొనసాగిన సభ
- ఉదయం నుంచి ఇరు సభల్లో టీడీపీ, కాంగ్రెస్, వైసిపి సభ్యుల నిరసనలు
- పార్లమెంట్ ఎదుట ప్లకార్డులు పట్టుకుని నిలబడిన ఎంపీలు
- ఎంతమాత్రమూ కరగని కేంద్ర ప్రభుత్వం



(న్యూఢిల్లీసూర్యప్రధాన ప్రతినిధి) : ఒకవైపు బంద్, మరోవైపు పార్లమెంటులో నిరసనల హోరు. మొత్తంగా ఏపీ రాజకీయాలు హస్తినను తాకాయి. పార్లమెంటు వేదికగా సెగలు కక్కుతున్నారు నేతలు. నిన్నటి వరకు మౌనంగా ఉన్న కాంగ్రెస్ నేతలు సైతం ఇప్పుడు ఏపీ విషయంలో ముందుకు వచ్చింది. ఫలితంగా లోక్‌సభలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీకి న్యాయం చేయాలని టీడీపీ, వైకాపా, కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. అనూహ్యంగా ఏపీకి మద్దతు ఇచ్చేందుకు కాంగ్రెస్ చొరవ చూపడం ఆశ్చర్యం. ఏపిని నిలువునా చీల్చిన ఘనత దక్కించుకున్న కాంగ్రెస్ ఏపీ విభజన చట్టం, హోదాపై చర్చ జరపాలని లోక్‌సభలో నోటీస్ ఇచ్చింది. 184 నిబంధన కింద ఏపీకి ప్రత్యేక హోదాపై చర్చ, ఓటింగ్ జరపాలని లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కి కాంగ్రెస్ పక్షనేత మల్లిఖార్జున ఖర్గే నోటీసులు ఇచ్చారు. గతంలో విభజన విషయంలో ముందు వెనుకా చూడకుండా చేసిన సోనియమ్మకు ఇప్పుడు జ్ఞానోదయం అయినట్లుంది. అందుకే నోటీసులు ఇచ్చింది. ఇది ఏపీకి శుభపరిణామమే. ఇప్పటికైనా తాము తప్పు చేశామని ఒప్పుకోవడమే కాదు.. ఇప్పుడు ఓటింగ్ కు పట్టుబట్టడం మంచిదే. మరోవైపు టీడీపీ ఎంపీలు.. కాంగ్రెస్ మాజీ అధినేత సోనియా గాంధీని కలిశారు. ఏపీని విభజించి మీరు అన్ని మిగతా 6లో

బంద్ విజయవంతం

- ఎక్కడికక్కడ నిలిచిపోయిన రవాణా వ్యవస్థ
- స్తంభించిన జనజీవనం
- ఏపీలో పరిపూర్ణంగా బంద్
- హోదా కోసం ప్లకార్డ్‌తో ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి శిద్దా
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన వేలాది ఆర్టీసీ బస్సులు
- మూతపడ్డ విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు
- పలుచోట్ల ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు
- నెల్లూరు జిల్లాలో ధర్నాలో పాల్గొన్న వైసిపి అధినేత వైఎస్ జగన్





6లో

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ వామ పక్షాలు గురువారం చేపట్టిన రాష్ట్ర బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలువుతూ బంద్‌లో పాల్గొంటున్నాయి. బంద్ కారణంగా వైకాపా అధినేత వైఎస్ జగన్ తన పాదయాత్రకు విరామం ప్రకటించారు. బంద్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతే ఇంతే!



మీరు హామీ ఇస్తేగానీ ఎంపీల ఆందోళనలు ఆగేటట్టు లేదు

పవన్ ముందు ఉన్నది ముళ్లబాటే

కష్టాలు కొని తెచ్చుకుంటున్న పవన్: జేపీ

- జయప్రకాశ్‌నారాయణతో పవన్ కల్యాన్ భేటీ
- రాజకీయాల్లో రాణించడం కష్టమన్న జేపీ
- పవన్ ఎలా నెగ్గుకొస్తాడోనని వ్యాఖ్య



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సినిమాల్లో అగ్ర కథానాయకుడిగా కొనసాగుతున్న పవన్ కళ్యాణ్, రాజకీయాల్లోకి వచ్చి కోరి కష్టాలు కొని తెచ్చుకుంటున్నారని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. బేగంపేటలోని లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో గురువారంనాడు ఆయన సమావేశమయ్యారు. ఏపీ విభజన హామీల సాధన కోసం ఐకాస అవసరమని అభిప్రాయపడిన పవన్.. మేధావులతో దాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే తెలిపారు. ఇందులో భాగంగా జేపీని కలిశారు. ఐకాస ఏర్పాటుతో పాటు, పార్లమెంట్‌లో ఎంపీల ఆందోళన వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ఇరువురు నేతలూ మీడియాతో మిగతా 6లో

Dwaraka

పోరాటం కోదండ చేస్తే జాక్‌పాట్ కేసీఆర్ కొట్టారు

ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ కోసం టీ-జాక్ చైర్మన్ కోదండరాం పోరాటం చేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ జాక్ పాట్ కొట్టారని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తప్ప ఏ పదవులు తనకు వద్దని యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీని నమ్మించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని నమ్మించి మోసం చేశారన్నారు. తెలంగాణ సచివాలయ తరలింపు నిరసిస్తూ గురువారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వీహెచ్ పాల్గొని ప్రసంగిస్తూ సచివాలయాన్ని ఎలా తరలించాలన్నదానిపై ముఖ్యమంత్రి కేసీఆర్ రాత్రిళ్లు మేల్కోని ఆలోచన చేస్తున్నారన్నారన్నారు. తనకొడుకుని ముఖ్యమంత్రి చేయడాని చిన్నజీయర్ స్వామి చెప్పినట్టు వాస్తుకోసం మార్పులు చేస్తున్నారన్నారు. మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ను లోఫర్ పార్టీ అనడంపై ఆయన స్పందిస్తూ గతంలో ఆయన తండ్రి కూడా కాంగ్రెస్ లో ఉండేవారని, అప్పుడు ఆయనకు కూడా వర్తిస్తుంది కదా అని ఎద్దేవా చేశారు. దేశంలో స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పోరాటం చేసిందన్న వీహెచ్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి, మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్ నిజమైన పోరాటం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నేతలంతా తామే ముఖ్యమంత్రిమని ప్రచారం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ నష్టపోయిందన్నారు. సాంఘిక సంక్షేమశాఖమంత్రి దళితులకు కేటాయించాలని, కానీ రాష్ట్రంలో సాంఘికసంక్షేమశాఖ మంత్రిగా జగదీశ్వర్ రెడ్డిని నియమించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. దళితుడిని తొలి ముఖ్యమంత్రిని చేస్తానన్న కేసీఆర్, కనీసం సాంఘికసంక్షేమశాఖకు దళితున్ని మంత్రిగా చేయలేదన్నారు. బంజారాహిల్స్ తెలంగాణ స్టడిసర్కిల్ అవినీతి మితిమీరుతోందన్న ఆయన, కేటీఆర్ అచ్చం శిఖండిలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ కు కేంద్రం బడ్జెట్ అన్యాయం జరిగినా కేసీఆర్, కేటీఆర్‌లు ప్రశ్నించడం లేదని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో అన్యాయం పై ఆంధ్రప్రదేశ్ లాగా మనం పోరాటం చేయాలన్నారు. తెలంగాణ ఎక్కువ పార్టీలొస్తే మళ్లీ టీఆర్ఎస్ లాభం జరిగే అవకాశం ఉందన్న వీహెచ్, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, కేసీఆర్ వ్యతిరేకశక్తులు ఏకం కావాలని సూచించారు.

పార్లమెంటులో ఇక పోరే

- రాష్ట్ర ప్రయోజనాలపై గళం ఎత్తుదాం
- వైసీపీ ఎంపీల నిర్ణయం
- పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీ పర్యటన వాయిదా వేసుకొన్న జగన్
- త్వరలో అవకాశాన్ని బట్టి వెళ్లాలని యోచన
- బడ్జెట్‌పై అన్యాయంతోపాటు రాష్ట్ర విభజన హామీలపై కేంద్రంపై ఒత్తిడికి యోచన
- సభలో నిరంతర నిరసనకు సమాలోచనలు?
- టీడీపీని ఇరకాటంలోకి నెట్టే యోచన



(ఏపీ-పొలిటికల్ బ్యూరో): కేంద్ర బడ్జెట్‌తోపాటు రాష్ట్రవిభజన బిల్లులోని హామీల అమలుకు పార్లమెంటు వేదికగా తమ నిరసనను నిరంతరంగా కొనసాగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకొంది. పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలో గురువారంనాడు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి నివాసంలో వైసీపీ ఎంపీల సమావేశం జరిగింది. పార్టీ అధినేత ఆదేశాల మేరకు బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు పార్లమెంటులో తమ నిరసనను నిరంతరంగా కొనసాగించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఎక్కడా అవకాశం దొరికినా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రాన్ని నిలదీయాలని ఆ పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై ఎన్‌డిఏలో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ సరైన రీతిలో కేంద్రంపై ఒత్తిడి పెంచడంలేదని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఏపీ ప్రయోజనాల విషయంలో కేంద్రంపై రాజీలేని పోరాటాన్ని సాగించాలని వైసీపీ నిర్ణయంతీసుకొంది. తద్వారా ఏపీ ప్రయోజనాల విషయంలో టీడీపీ ఏ మాత్రం చిత్తశుద్ధిలేదని చెప్పడం ద్వారా ఆ పార్టీని ఇరకాటంలోకి నెట్టాలని వైసీపీ భావిస్తోంది. అంతేకాకుండా బడ్జెట్‌లో ఏపీకి అన్యాయంపై టీడీపీ కేంద్రాన్ని ప్రశ్నించకపోవడాన్ని ప్రజా సంకల్పయాత్రలోనూ తరుచూ ప్రస్తావిస్తూ చంద్రబాబును టార్గెట్ చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం.

టీడీపీ మెతక వైఖరిపై నిలదీసే యోచన...?: సాధారణ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న ఈ తరుణంలో ఏపీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ధోరణీని ఏ పార్టీ ప్రదర్శించినా ఆ పార్టీకి నూకలు చెలినట్లే. ఇదే విషయాన్ని వైసీపీ నేతలు ప్రస్తావిస్తున్నారు. తమ పార్టీ రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసని చెబుతున్న వైసీపీ నేతలు తన కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టుపెట్టారన్నది ఇప్పుడు వాస్తవ రూపం దాల్చుతోందని వారు పేర్కొంటున్నారు. బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం జరిగిన ఈ సందర్భంలో పార్లమెంటులో గట్టిగా నిలదీయాల్సిన పరిస్థితి ఉందని, కానీ టీడీపీ అంత దూకుడుగా కేంద్రంపై ఒత్తిడి తేవడంలేదని వారు పేర్కొంటున్నారు. బడ్జెట్‌లో ఏపీకి జరుగుతున్న అన్యాయంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, కేంద్రంపై రాజీలేని పోరాటం చేయాలని తన ఎంపీలకు ఆదేశించినట్లు మీడియాలో వస్తున్న విషయాన్ని వైసీపీ నేతలు ప్రస్తావిస్తున్నారు. కానీ బాబు చెప్పినట్లు కేంద్రంపై పార్లమెంటులో టీడీపీ ఎంపీలు దూకుడు పెంచడంలేదని, ఒత్తిడి చేయడంలేదని చెబుతున్నారు. దీంతో ఏపీ ప్రజలకు కూడా టీడీపీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ప్రదర్శిస్తున్న వివక్షను గ్రహిస్తున్నారని వైసీపీ భావిస్తోంది. ఈ తరుణంలో ఇక కేంద్రంపై తొలినుంచి రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఒత్తిడి పెంచుతున్న తమ పార్టీ మున్ముందు మరింత తీవ్ర పోరాటం చేస్తుందని వైసీపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ మేరకు తమ పార్టీ అధ్యక్షుడు కూడా తమకు ఆదేశాలు జారీచేశారని వారు చెబుతున్నారు. ఇలావుంటే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరిగినంత కాలం నిరంతరంగా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని వైసీపీ నిర్ణయం తీసుకొంది. రాష్ట్ర ప్రయోజనాలను నిరంతరం సభలో ప్రస్తావిస్తూ ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీని ఇరకాటంలోకి నెట్టాలని యోచించింది. ఇదిలావుంటే బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయం కేంద్రం పెద్దలను కలిసే షెడ్యూల్‌ను జగన్ ఖరారు చేసుకొన్నప్పటికీ కొన్ని అనివార్య కార్యక్రమాల ద్వారా రద్దుచేసుకొన్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ నెల 8న వై.ఎస్.జగన్ ఢిల్లీ టూరు ఖరారు అయినా రాష్ట్రంలో బంద్‌కు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో, ఇతరత్రా కారణాల రిత్యా ఆయన ఢిల్లీ టూర్ రద్దు అయినట్లు సమాచారం. అదే సందర్భంలో ప్రజా సంకల్పయాత్ర కొనసాగుతున్న ఈ తరుణంలో సందర్భంవచ్చి ఖాళీ సమయం దొరికినప్పుడు మాత్రం ఢిల్లీ వెళ్లే యోచనలో జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని కోరడంతోపాటు రాష్ట్ర విభజన బిల్లులోని హామీలను అమలు చేయాలని జగన్ కోరనున్నట్లు సమాచారం.

విభజన హామీలను అమలు చేయడం లేదు

కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కేవీపీ



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలని, విభజన హామీలను కేంద్రం అమలు చేయడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అన్నారు. గురువారం ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి ఏమేమి చేయాలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ స్పష్టంగా పేర్కొన్నారని, ప్రభుత్వం మారిన తర్వాత విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు మాట్లాడుతూ సభ సజావుగా సాగేందుకు సభ్యులు సహకరించాలన్నారు. ఆయా అంశాలపై సూచనలు స్వీకరించేందుకు సభ సిద్ధంగా ఉందని, మంత్రివర్గంలో ఉన్నా సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వొచ్చునని ఆయన అన్నారు. అయినా సభలో సభ్యులు నినాదాలు కొనసాగించడంతో వెంకయ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. కాగా ఏపీ విభజన చట్టం, హోదాపై కాంగ్రెస్ లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీస్ ఇచ్చింది. 184 నిబంధన కింద చర్చ, ఓటింగ్ జరపాలని మల్లికార్జున ఖార్గే నోటీస్‌ల పేర్కొన్నారు.

నిరుద్యోగుల్లో ధైర్యం నింపేందుకే చైతన్యయాత్ర

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారిలో ధైర్యం నింపేందుకే యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ చైతన్య యాత్రను చేపడుతున్నట్లు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నుంచి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్ నేతృత్వంలో చేపడుతున్న నిరుద్యోగ చైతన్యయాత్ర రెండవరోజు కొనసాగింది. బుధవారం జోగులాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాత్రను ప్రారంభించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న చైతన్య యాత్ర ద్వారా కేసీఆర్ సర్కారును పాతాళానికి పాతిపెడతామని పొన్నం ప్రభాకర్ అన్నారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు టీఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ లక్షా ఆరు వేల ఉద్యోగాలను ఒకే ఏడాదిలో ఇస్తానని కేసీఆర్ చెప్పారని, తీరా చూస్తే ఆరు వేలే ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కేటీఆర్ బిజీ..బిజీ..

పలువురు మంత్రులతో వరుస భేటీలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వెళ్లిన రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, మున్సిపల్, మైనింగ్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మొదటిరోజు గురువారంనాడు బిజీ..బిజీగా గడిపారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీ నిర్వహించారు. దీంతో పాటు హైదరాబాద్‌లో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరు కావాలని పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఇందులో భాగంగానే రాష్ట్ర రాజధాని హైదరాబాదు లో డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలసి మంత్రి కేటీఆర్ కోరారు. 2018 - 19 సంవత్సానికి గాను కేంద్ర బడ్జెట్ లో 2 డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ లను కేంద్రం ప్రకటించింది. ఇందులో ఒకటి హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి. రక్షణా రంగానికి హైదరాబాదు కు అనుబంధం ఉందన్న మంత్రి కేటీఆర్. రక్షణ రంగ సంస్థలు, రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు వరుసలో ఉందని మంత్రి వివరించారు. రక్షణ రంగంలో కీలక పాత్ర పోశిస్తున్న హైదరాబాద్ లో ఒక డిఫెన్స్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కారిడార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఫిక్కీ ఆధ్వర్యంలో ఈ నెల 14 -19 వరకు హైటెక్స్ లో జరిగే ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి రావాలని కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ థోమర్, హర్ష వర్ధన్‌లను కలసి ఆహ్వానించారు. అనంతరం కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్ ను మంత్రి కే.టీ.ఆర్ కలిసి హైదరాబాద్ ఫార్మా సీటికి సహకరించాలని కోరారు. రాత్రి కేంద్ర పెట్రోలియం, మైనింగ్ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మంత్రి కే.టీ. రామారావు సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ని రాష్ట్రపతి భవన్ లో మంత్రి కే.టీ. రామారావు సమావేశం కానున్నారు.

బీసీలకు రూ.10వేల కోట్లు కేటాయించండి

సీఎస్‌ను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నేతలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బీసీల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10వేల కోట్లకు బీసీ బడ్జెట్‌ను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం నేతలు గురువారంనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జోషిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ర్యాగ కృష్ణయ్య ఆధ్వర్యంలో గుజ్జకృష్ణ, గొరిగె మల్లేశ్, జి.రమేష్, ఎస్.రామలింగం, టీఆర్ చందర్ తదితరులు కలిశారు. 2018-19 వార్షిక బడ్జెట్ గురించి భారీ ఎత్తున కసరత్తు చేస్తుండడంతో బీసీ నేతలు బీసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం రూ.10వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు నెరపాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. బీసీలకు రూ.10వేల కోట్లు కేటాయించాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే రూ.20వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ ప్రకటించాలని, అందులో అన్ని ప్రభుత్వ పథకాలలో ముఖ్యంగా వ్యవసాయం సబ్సిడీలు, హార్టికల్చర్, స్వయం ఉపాధి, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్, నీటిపారుదల, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు తదితర అన్ని సంక్షేమ పథకాలు, అబివృద్ధి పథకాలలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 52శాతం లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరినట్లు తెలిపారు. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏటా రూ.2వేల కోట్లు కేటాయించాలన్నారు. వీటి ద్వారా కులవృత్తులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు వీలుపడుతుందన్నారు. బీసీ కులవృత్తుల ఫెడరేషన్లు 14 ఉన్నాయని, వీటికి కులాల జనాభా నిష్పత్తిలో కేటాయింపులు పెరపాలన్నారు. గీత కార్పొరేషన్‌కు రూ.వెయ్యికోట్లు, మత్స్యకారుల కారొపరేషన్‌కు వెయ్యికోట్లు, వడ్డెర ఫెడరేషన్‌కు రూ.250కోట్లు, రజక ఫెడరేషన్‌కు రూ.250కోట్లు నాయిబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.250కోట్లు, విశ్వబ్రాహ్మణకు రూ.400కోట్లు, కుమ్మర ఫెడరేషన్‌కు రూ.250కోట్లు, పూసల, కృష్ణబలిజకు 250కోట్లు ,బట్రాజకు రూ.100కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. మేర,దర్జీ ఫెడరేషన్‌ను బీసీ సంక్షేమశాఖ కిందికి తీసుకరావాలని సీఎస్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బీసీలకు జనాభా ప్రకారం ఇతర సామాజిక వర్గాలకు మంజూరి చేసినట్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 4 బీసీ రెషిడెన్షియల్ పాఠశాలలు, రాష్ట్రానికి 500బీసీ రెసిడెన్షియల్స్, 100బీసీ డిగ్రీ, 100బీసీ జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీలు మంజూరు చేయాలని కోరారు. ఉన్నత విద్యనభ్యసించే బీసీ విద్యార్థులందరికి పూర్తి ఫీజు రీయింబర్స్ పథకం అమలు చేయాలని కోరారు. స్వంత భవనాలు లేని కళాశాల, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని ఇందుకోసం బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలని సీఎస్‌ను కోరినట్లు తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్తులకు కాస్మొటిక్ చార్జీలను బాలురకు నెలకు రూ.50 నుంచి 150కి, బాలికలకు రూ.75 నుంచి 250కి పెంచాలన్నారు. యూనివర్సిటీ, ప్రభుత్వ కాలేజీ హాస్టల్ విద్యార్థులకు తిరిగి పాకెట్ మనీని పునరుద్దరించాలన్నారు. స్కాలర్‌షిప్స్, హాస్టల్ అడ్మిషన్లు ఇతర లబ్ధిపొందేందుకు ప్రస్తుతం ఉన్న ఆదాయపరిమితిని రూ.4లక్షలకు పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాల స్థాయిలో చదివే విద్యార్థులకు నెలకు రూ.300 స్కాలర్‌షిప్స్ మంజూరు చేయాలన్నారు. జాతీయ స్థాయి ఐఐటి, ఐఐఎం, ఎన్ఐఇటీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్‌మెంట్ మంజూరు చేయాలని, జూనియర్ అడ్వకేట్లకిచ్చే స్టైఫండును వెయ్యి నుంచి రూ.10వేలకు పెంచాలని, బీసీ స్టడీ సర్కిళ్ల బడ్జెట్‌ను రూ.25కోట్ల నుంచి 250కి పెంచాలని పాతజిల్లా కేంద్రాలలో కాలేజీ హాస్టళ్లకు డిమాండ్ ఉందని, అదనంగా 200కొత్త బీసీ కాళలేజీ హాస్టళ్లు మంజూరు చేయాలని సీఎస్‌ను కోరినట్లు కృష్ణయ్య తెలిపారు.

విభజన హామీలపై వైసీపీ వాయిదా తీర్మానం

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్నారు. విభజన హామీల అమలుపై వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి లోక్‌సభలో వాయిదా తీర్మానం నోటీసులిచ్చారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం నడుం బిగించిన వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి నివాసంలో గురువారం ఉదయం వైఎస్ఆర్ సీపీ ఎంపీలు సమావేశం అయ్యారు. నాలుగేళ్లు అయినా విభజన చట్టం హామీలను కేంద్రం అమలు చేయక పోవడంపై పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద, పార్లమెంట్ లోపల నిరసన తెలపాలని కొనసాగించాలని వైసీపీ ఎంపీలు నిర్ణయించుకున్నారు.

పార్లమెంటులో ఏనాడైనా వైసీపీ సభ్యుడు విజయసాయిరెడ్డి నిరసన తెలిపారా?

- ఏపీకి కేంద్రం నుంచి ప్రయోజనాలు అందకుండా వైసీపీ అడ్డు
- ఏపీకి ఏ మాత్రం మేలు జరగకుండా ఉండాలనేదే వైసీపీ ఆలోచన
- విభజన హామీలపై మరింత స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని గట్టిగా కోరుతున్నాం
- టీడీపీ ఎంపీ సీఎం రమేష్

ఢిల్లీ,సూర్యబ్యూరో: పార్లమెంటులో శుక్రవారం కూడా తమ ఆందోళన కొనసాగిస్తామని టీడీపీ ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. గురువారం పార్లమెంటు ప్రాంగణం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటులో ఏనాడైనా విజయసాయిరెడ్డి నిరసన తెలిపారా? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందకుండా చేసేందుకు వైసీపీ నేతలు ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

బుధవారం తనను రాజ్యసభలో మార్షల్స్ బయటకు తీసుకెళుతుంటే అందరూ ఖండిస్తోంటే వైసీపీ ఎంపీ మాత్రం ఏమీ అడగలేదని అన్నారు. ఏపీకి ఏ మాత్రం మేలు జరగకుండా ఉండాలనేదే వైసీపీ ఆలోచనని సీఎం రమేశ్ చెప్పారు. పార్లమెంటులో తమ పోరాటం ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. విభజన హామీలపై మరింత స్పష్టత ఇవ్వాలని గట్టిగా కోరుతున్నామని చెప్పారు.

రుణమాఫీ డబ్బు వడ్డీకే సరి

- బ్యాంకుల్లో అప్పులు అలానే
- స్పీకర్‌కు టీడీపీ నేతల వినతి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వం రుణమాఫీ వడ్డీకే సరిపోయిందని, బ్యాంకుల్లో అప్పు అలాగే ఉండడంతో రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నదని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్యతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ బృందం శాసనసభ స్పీకర్ మధుసూధనాచారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. రాష్ట్రప్రభుత్వం రుణమాఫి పథకాన్ని ప్రకటించి నాలుగు విడతలుగా రైతుల రుణాలు మొత్తం ఒక లక్ష వరకు ఒక్కోక్కరికి మాఫీ పూర్తిగా చేసినట్లుగా శాసన సభలోముఖ్యమంత్రి గారు ప్రకటించారని పేర్కొన్నారు. వాస్తవంగా నాలుగు విడతలుగా ఈ డబ్బు విడుదల చేసినట్లుగా చెప్పినప్పటికి వడ్డీకి ఈ డబ్బు జమైపోవటం వల్ల అనేక మంది రైతుల అప్పు అసలు బ్యాంకుల్లో ఉండిపోయింది. దీనివలన రుణమాఫీ పథకం నీరుగారిపోయింది. రైతుల పాసు బుక్కులు, యాజమాన్యపత్రాలు బ్యాంకుల్లోనే ఉండిపోయాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనివలన రైతులకు పంట రుణాలు దొరకక, పెట్టుబడికి డబ్బులేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చెప్పినట్టుగా కిందిస్థాయిలో జరగటం లేదు. ఖమ్మం జిల్లాలో కొందరు రైతులకు సంబందించిన రుణ వివరాలను మీ దృాఎష్టికి తీసుకువస్తున్నాము. వారికి ఉన్న ఇబ్బందులు మీరు ఈ పత్రాలను చూసినట్లైతే ప్రభుత్వం చెప్తున్న విషయాలు వాస్తవ విరుద్ధం అని అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇవి మచ్చుకు మాత్రమే మీ దృష్టికి తీసుకువస్తున్నామని, ఇట్లాంటి ఉదాహరణలు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా ఉన్నాయని పేర్కొన్నారు. తమరు దయ ఉంచి ఈ విషయాలన్నీ తగు చర్య నిమిత్తం ప్రభుత్వాన్ని ఆదేశించి రైతులకు న్యాయం చేయాలని వారు స్పీకర్‌ను కోరారు.

రాజ్యసభ చైర్మన్‌పై విజయసాయిరెడ్డి అసహనం

- పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన విజయసాయిరెడ్డి
- రాష్ట్రపతిని కలసిన విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: రాజ్యసభలో తాను లేవనెత్తిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై చైర్మన్ తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆరోపించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన చైర్మనే నిబంధనలు అమలు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు గత మూడు రోజులుగా నిరసన కొనసాగిస్తున్నారు. న్యాయం చేయాలని గట్టిగా నినాదించారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి.

విభజన హామీల అమలుపై ఏపీ ఎంపీల నిరసనలతో గురువారం రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కేంద్ర మంత్రి సుజనా చౌదరి కేబినెట్ నిర్ణయానికి విరుద్ధంగా మాట్లాడారంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. కేంద్ర మంత్రులకు సమిష్టి బాధ్యత ఉంటుందని, కేబినెట్‌లో బడ్జెట్‌కు ఆమోదం తెలిపి సభలో విభేదించడం రాజ్యాంగ విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి కేబినెట్ నిర్ణయంతో విభేదించవచ్చని, మంత్రి పదవిలో కొనసాగుతూ కేబినెట్ నిర్ణయాన్ని ఎలా వ్యతిరేకిస్తారని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు స్పందిస్తూ కేంద్రమంత్రులు సలహాలు ఇవ్వచ్చని, సుజనా మాటలు కేబినెట్ నిర్ణయానికి వ్యతిరేకం కాదని చెప్పారు. దీనిపై సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు విభజన హామీలపై పెద్దల సభలో వాడివేడి చర్చ జరిగింది. విభజన హామీలను అమలుచేయాలని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేశారు. విభజన చట్టాన్ని గౌరవించాలని, బిల్లులో పొందుపరిచిన అంశాలను అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు కోరారు. సభ్యుల ఆందోళనల నడుమ రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది.

రాజ్యసభ సభ వాయిదా అనంతరం ఎంపీ విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై చైర్మన్ తీరు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన చైర్మనే నిబంధనలు అమలు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. చైర్మన్ తీరుపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఒక మంత్రి మరొక మంత్రికి సలహా ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యను చైర్మన్ ఎలా సమర్థిస్తారని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి గురువారం సాయంత్రం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాగోగులు, ఆయన చేపడుతున్న పాదయాత్ర గురించి రాష్ట్రపతి అడిగి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో ఉండి టీడీపీ మంత్రులు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, రాష్ట్రపతి ప్రసంగాన్ని కేబినెట్‌లో ఆమోదించిన తర్వాత రాజ్యాంగంలోని ఆర్టికల్ 74, 75ను వారు అతిక్రమిస్తున్నారని కోవింద్‌కు వివరించినట్టు విజయసాయిరెడ్డి తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా ఏపీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరును రాష్ట్రపతి దృష్టికి తెచ్చినట్టు చెప్పారు. రాజ్యసభ ఎన్నికల్లో గెలిచేందుకు మళ్లీ వైసీపీ ఎమ్మెల్యేలతో టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ బేరసారాలు చేస్తున్నారని, రూ. 25 కోట్లు వెచ్చించి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫిరాయింపులను ప్రోత్సహించడంలో భాగంగా టీజీ వెంకటేశ్ తమ ఎమ్మెల్యేలకు డబ్బు ఆఫర్ చేశారని, త్వరలోనే టీజీ వెంకటేశ్ బాగోతాన్ని బయటపెడతామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. విభజన చట్టంలో అమలుకాని అంశాలను రాష్ట్రపతికి వివరించామని ఆయన తెలిపారు. ఎంపీగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే క్రమంలో భాగంగా అందరినీ కలుస్తున్నామని, సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్న ఫిరాయింపులకు వ్యతిరేకంగా ఈసీని కలుస్తామని తెలిపారు.

టీఆర్ఎస్ ఓ నీటి బుడగ...

హైదరాబాద్: మంత్రి కేటీఆర్ కేంద్ర బడ్జెట్‌పై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ కూడా చౌకబారు వ్యాఖ్యలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే లక్ష్మణ్ విమర్శించారు. మంత్రి కేటీఆర్ విద్యావంతుడై.. నిరక్షరాస్యుడిగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. రైతులు, కార్మికులు, మహిళలు, వృద్ధులు మోదీ బడ్జెట్‌ను స్వాగతిస్తున్నారని అన్నారు.గతంలో రాష్ట్రంలో బీజేపీ 23శాతం ఓట్లు సాధించి.. ఒక ఎంపీ స్థానాన్ని ఒంటరిగా గెలుచుకుందన్నారు. బీజేపీ దేశంలో ఏకకాలంలో 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, తమ పార్టీని తక్కువగా అంచనా వేయకూడదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నిజాం నవాబును తలపిస్తూ కుటుంబం కోసమే పాలన సాగిస్తున్నారని, టీఆర్ఎస్ కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కేంద్ర బడ్జెట్ ఉపయోగపడలేదనే అక్కసుతోనే కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. దత్తాత్రేయను మంత్రి పదవి నుంచి తొలగించారని మాట్లాడేముందు ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి డాక్టర్ రాజయ్యను ఎందుకు తప్పించారో చెప్పాలని అడిగారు. రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు పుష్కలంగా నిధులు కేటాయించారని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన 10 వేల కోట్ల రూపాయలు నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా పెరుగుతోందని, టీఆర్ఎస్ ఓ నీటి బుడగ.. అది పేలడానికి సిద్ధంగా ఉందని కే లక్ష్మణ్ విమర్శించారు. టీఆర్ఎస్ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తుండగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ అవినీతికి నిలయమైన పార్టీలని తెలిపారు. కర్ణాటక ఎన్నికల తర్వాత జరిగే పరిణామాల్లో కాంగ్రెస్ బలమెంతో తేలిపోతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకం వల్లే వైద్య విద్య నిర్వీర్యం అవుతోందన్నారు.

సమన్వయంతో పనిచేయండి

- ప్రజలకు సంక్షేమ పలితాలు అందించండి
- ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో జారీ
- ప్రభుత్వ అధికారులకు సీఎస్ పిలుపు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించి, మెరుగైన ఫలితాలు వచ్చేలా సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి అన్నారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయం అనుబంధ రంగాలు, ఫైనాన్స్, రెవెన్యూ, ప్లానింగ్, జి.ఏ.డి, హోం, లా, పరిశ్రమలు,ఐటి, అటవీ, పౌరసరఫరాలు, ఇరిగేషన్ తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలు, శాఖల మద్య సమన్వయం, ఫెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ తదితర అంశాలపై సి.యస్ చర్చించారు. ప్రతి శాఖ లక్ష్యాలను ఏర్పరచుకొని పనిచేయాలని అన్నారు.

వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రాష్ట్రంలో పంటల సాగు, ఉత్పత్తి నీటి వసతి, పాల ఉత్పత్తి, చేపల పెంపకం, ఎరువులు, విత్తనాల పంపిణీ,పశుగ్రాసం, ఉత్పాదకత, గుడ్లు, మాంసం, చేపల ఉత్పత్తిపై చర్చించారు. రాష్ట్రంలో పాల ఉత్పత్తి అవసరాలు, ఉత్పత్తి పెంపునకు చర్యలు, నాణ్యత, మార్కెటింగ్ వివరాలు, ప్లాంట్ల సామర్థ్యం పెంపు వంటి అంశాలపై సమీక్షించారు. చేపల పెంపకంపై మత్స్యశాఖ, నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పశుగ్రాసంపై ప్రత్యేకంగా చర్చిస్తూ ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ, మార్కెటింగ్ తదితర శాఖలన్నీ కలిసి కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు వ్యాల్యూ ఆడిషన్ రావటంతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ పంటల సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, మార్కెటింగ్, గోడౌన్ల సామర్థ్యం, వ్యవసాయ యంత్రీకరణ, వ్యవసాయ సబ్సిడీలు, సేంద్రీయ ఎరువుల వాడకం వంటి అంశాలపై చర్చించారు. వ్యవసాయ, నీటి పారుదల శాఖలు సంయుక్తంగా పంటల సాగుపై కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మైక్రో డ్రిప్ ఇరిగేషన్ ను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా సూచించారు. తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదక సాధించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.

అటవీ శాఖకు సంబంధించి సమీక్షిస్తూ, ఏయిర్, వాటర్, క్వాలిటీఇండెక్స్, గ్రౌండ్ వాటర్ క్వాలిటీ, నాణ్యత, ఫారెస్ట్ కార్పోరేషన్ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం, డిగ్రేడ్ ఫారెస్ట్ లలో మొక్కలు నాటడం లాంటి పనులు చేపట్టాలన్నారు. అటవీ, పిసిబి, ఇపిటిఆర్ ఐ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎక్సైజ్, జిఎస్ టి, రిజిస్ట్రేషన్లు, మైనింగ్ ల ద్వారా వస్తున్న ఆదాయపు వివరాలు తెలుసుకున్నారు.

వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీషుతో పాటు తెలుగులోను జారీ అయ్యేలా ట్రాన్స్ లేషన్ శాఖ ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.

టెక్స్ టైల్ పార్కు, ఫార్మాసిటి, నిమ్జ్, ఇండస్ట్రియల్ క్లస్టర్, ఇఓడిబి, టియస్ఐపాస్, ఫుడ్ ప్రాసెసింగ్, జీనోం వ్యాలి, లెదర్ పార్కు, యంఎస్ యంఈ, ఫైబర్ నెట్ వర్క్, ఈ ప్రొక్యూర్ మెంట్ తదితర అంశాలపై పురోగతిని సమీక్షించారు. ఐటి శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందేలా చూడాలన్నారు.ఎప్పటికప్పుడు సమాచారాన్ని అప్ డేట్ చేయాలన్నారు. వివిధ శాఖల వెబ్ సైట్ లను సమీక్షించాలన్నారు.మీ సేవల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి, ముఖ్య కార్యదర్శులు అధర్ సిన్హా, రామకృష్ణారావు, సోమేష్ కుమార్, రజత్ కుమార్, రాజీవ్ త్రివేది, వికాస్ రాజ్, సి.వి.ఆనంద్, జయేష్ రంజన్, శాలినీ మిశ్రా, కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, శివశంకర్, పార్ధసారధి, నదీమ్ అహమ్మద్, ఆర్.వి.చంద్రవదన్, శ్రీలక్ష్మి, పిసిసిఎఫ్ పి.కె.ఝా, పోలీస్ ఉన్నతాధికారులు అంజనీకుమార్, తేజ్ దీప్ కౌర్ మీనన్,ప్రొటోకాల్ డైరెక్టర్ అర్విందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదేశాలను పాటించిన టీడీపీ ఎంపీలు

ఢిల్లీ,సూర్యబ్యూరో: లోక్‌సభలో సీఎం చంద్రబాబు ఆదేశాలను టీడీపీ ఎంపీలు తప్పకుండా పాటించారు. ఏపీ హామీల సంగతి చెప్పాకే ప్రసంగం ప్రారంభించాలని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కోరారు. ఏపీ పరిస్థితిపై తనకు అవగాహన, సానుభూతి కూడా ఉందని టీడీపీ ఎంపీలను శాంతించే ప్రయత్నం చేశారు. ఏపీకి నిధులు ఇవ్వాలని అడుగుతున్నారని, కానీ.. కేంద్రానికి ఆర్థికభారం భారీగా ఉందని ఆయన చెప్పారు. కొద్దిగా ఆర్థిక భారం తగ్గితే ఏపీ లాంటి రాష్ట్రాలకు నిధులు ఇచ్చే వెసులుబాటు ఉండేదని ఆయన పేర్కొన్నారు. ఒక్కసారిగా జైట్లీ ప్రకటనతో ఏపీ ఎంపీలు భగ్గుమన్నారు. వెల్‌లోకి వెళ్లి ఏపీకి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న చంద్రబాబు పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. దుబాయ్ నుంచి ఆయన టీడీపీ ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్‌సభలో అరుణ్‌జైట్లీ ప్రసంగం చేయనున్న నేపథ్యంలో ఆ సమయంలో నినాదాలు చేయకుండా వెల్‌లో నిలబడి ప్లకార్డులు ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. జైట్లీ ప్రసంగంలో ప్యాకేజీ ప్రస్తావన లేకపోతే మాత్రం నిరసన కొనసాగించాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు.

పలువురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం పదోన్నతలు కల్పించింది. 1993 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఐఏఎస్‌లు వెంకటేశ్వరరావు, శివశంకర్, పార్థసారథి, విష్ణు, చంద్రవదన్‌లను ముఖ్యకార్యదర్శులుగా నియమించింది. కాగా వీరిని ప్రస్తుత పోస్టింగ్‌లోనే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అదేవిధంగా 2004, 2005 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధకారులు కె. నిర్మల, గౌరవ్ ఉప్పల్, శరత్, ఇలంబర్తి, మాణిక్‌రాజ్, శర్మన్‌లను సెలక్షన్ గ్రేడ్ అధికారులుగా... 2008, 2009 బ్యాచ్‌కు చెందిన శ్రీదేవసేన, సర్ఫరాజ్ అహ్మద్, సత్యనారాయణ, అర్విందర్‌సింగ్, ఎం. ప్రశాంతిలను జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ అధికారులుగా పదోన్నతి కల్పిస్తూ నియామక ఉత్తర్వులను ప్రభుత్వం వెలువరించింది.

మోడీ కాళ్ల వద్ద మోకరిల్లిన టీఆర్ఎస్ ఎంపీలు

- రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ, వైస్సార్సీపీ ఎంపీల పోరాటం
- తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు పట్టని టీఆర్ఎస్ ఎంపీలు
- గతంలో సీఎం కేసీఆర్ చేసిన సవాల్ ఏమైంది?
- కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణాకు రావల్సి న నిధుల గురించి టీఆర్ఎస్ ఎంపీలు ప్రశ్నించకుండా, ప్రధాని మోదీ కాళ్ల దగ్గర మోకరిల్లారని కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ కుటుంబం చీటింగ్ చేయడంలో నంబర్ వన్ అని ఆయన అన్నారు.పార్ల మెంటులో రాష్ట్ర ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకులు పోరాడుతుంటే, టీఆర్ఎస్ ఎంపీలు మాత్రం మౌనంగా ఉండి మోదీకి మద్దతు పలికారన్నారు. సీబీఐ కేసుల భయంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ తన పార్టీ ఎంపీలు ఆవిధంగా ఆదేశాలిచ్చారని వ్యాఖ్యానించారు. మోదీని పార్లమెంటులో ఎందుకు ప్రశ్నించడం లేదని టీఆర్ఎస్ నాయకులను సూటిగా అడిగారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ లోఫర్ పార్టీనా? అంటూ మండిపడ్డ ఆయన, మోదీని ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఈతరహా వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా దళితుడ్ని చేస్తానన్న కేసీఆర్ మాట ఎటుపోయిందని ప్రశ్నించారు. డిసెంబర్ 31, 2017 లోగా మిషన్ భగీరథ నీళ్లు ఇస్తామన్న కేసీఆర్ మాట ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. డిసెంబర్ 2017లోగా మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగనని అన్న కేసీఆర్ సవాల్ ఎక్కడ పోయిందిని నిలదీశారు. ముఖ్యమంత్రి గతంలో చేసిన సవాళ్లపై ఆయన తనయుడు, రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని , లేకపోతే కేసీఆర్ ఓట్లు అడగన్నది నిజం కాదా ? అని రేవంత్ సూటిగా ప్రశ్నించారు. టీఆర్ఎస్ అంటేనే లత్కోర్ పార్టీ అని, దాన్ని నడుపుతున్నది ఛీటర్స్ ఫ్యామిలీ అని అన్నారు.తెలంగాణ అమరవీరుల ఆత్మ ఘోష కేసీఆర్ కుటుంబానికి తగులుతుందన్నారు. దోచుకున్న సొమ్మును విదేశాలలో దాచుకునేందుకే కేటీఆర్ విదేశీ టూర్లకు వెళుతున్నారన్నారు. విదేశీ పర్యటనల్లో చేసిన ఖర్చు ఎంత ? పెట్టుబడులేంటో ?శ్వేత పత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు తన సవాల్ పై చిత్తశుద్ధి ఉంటే ఆయన తన పాస్ పోర్ట్‌ను డీజీపీ దగ్గర డిపాజిట్ చేయాలన్నారు.

రోడ్డుపై గుండు చేయించుకున్న టీడీపీ ఎమ్మెలే

★కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు
★ పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ నిరసన



అమరావతి,సూర్యబ్యూరో: ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై రాష్ట్ర రాజకీయ నేతలు, ప్రజలు భగ్గుమంటోన్న విషయం తెలిసిందే. ఓ వైపు ఏపీ ప్రతిపక్ష పార్టీలు బంద్‌లో పాల్గొంటుండగా, మరోవైపు తమ ఎంపీల పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో టీడీపీ శాసనసభ్యులు నిరసన ప్రదర్శనలో పాల్గొంటున్నారు. కాగా, కృష్ణా జిల్లా పెనుమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఉయ్యూరులో రోడ్డుపై గుండు గీయించుకుని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఏపీకి న్యాయం చేయాలని నాలుగు రోజులుగా తమ ఎంపీలు పార్లమెంటులో ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆగ్రహావేశాలు కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి గుండు చేసి పంపిన విధంగా విభజన చేశారని, అందుకే తాను గుండు చేయించుకుని నిరసన వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు పర్చాలని డిమాండ్ చేశారు.

నెల రోజుల్లో ప్రారంభానికి సిద్ధం

- అన్ని సెగ్మెంట్లలో భగీరథ
- ఇంజనీర్లను ఆదేశించిన ఇఎన్‌సీ
- సమాంతరంగా భగీరథ పనులు
- వీసీ వేముల



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నెల రోజుల్లో భగీరథ లోని అన్ని సెగ్మెంట్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. గుట్టల దగ్గర పంపింగ్ తో వచ్చే ఒత్తిడిని (ప్రెజర్) తగ్గించడానికి అవసరమైన సర్జ్ ప్రొటెక్షన్ డివైజ్ లను ఈ నాలుగైదు రోజుల్లో బిగించాలని అధికారులను ఆదేశించారు. గురువారంనాడు ఎర్రమంజిల్ లోని కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్.ఈ, ఈఈలతో మిషన్ భగీరథ పనుల పురోగతిపై సురేందర్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల్లోని ట్రీట్ మెంట్ ప్లాంట్ లలో విజయవంతంగా ట్రయల్ రన్ నడుస్తోందని,ఏమన్నా చిన్న చిన్న పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటితోపాటు ఓ.ఎఫ్.సి డక్ట్ ఛాంబర్ పనులను కూడా సమాంతరంగా పూర్తి చేయాలన్నారు. డక్ట్ పనులు పూర్తైతేనే ఇంటింటికి మంచినీళ్లతో పాటు ఇంటర్నెట్ ను కూడా అందించడం సాధ్యం అవుతుందన్నారు. పైప్ లైన్లతో పాటు పూర్తి అయిన నిర్మాణాలన్నింటిని ప్లాట్ ఫామ్ మీద నమోదు చేయాలన్నారు. దీంతో భవిష్యత్తులో భగీరథ ప్రాజెక్టు ను మెరుగైన రీతిలో నిర్వహించవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో చీఫ్ ఇంజనీర్లు కృపాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయ్ ప్రకాశ్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్ అవతల జరుగుతున్న గ్రామీణ మిషన్ భగీరథ పనులకు అనుగుణంగా ఓ. ఆర్.ఆర్. లోపల అర్బన్ మిషన్ భగీరథ పనులు సమాంతరంగా జరగాలని వైస్ ఛైర్మెన్ వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామంలోనూ ఈ వేసవికి తాగునీటి కొరత తలెత్తకూడదన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా సచివాలయంలోని తన కార్యాలయంలో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులతో ప్రశాంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఓఆర్ఆర్ లోపలి గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న నీటి సరాఫరా వ్యవస్థల పనితీరు, జనాభా వివరాలను ప్రశాంత్ రెడ్డి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు గ్రామీణ మిషన్ భగీరథలో అమలుచేస్తున్న విధానాలను వాటర్‌బోర్డు అధికారులకు వివరించారు. ప్రాధాన్యతలకు అనుగుణంగా పనులు చేస్తే అనుకున్న లక్ష్యాన్ని ఈజీగా చేరవచ్చన్నారు. అర్బన్ మిషన్ భగీరథ పనులకు ఎక్కడైనా పైపులు, మెటీ రియల్ అవసరమైతే అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చేలా నీటి సరాఫరా వ్యవస్థ ఉండాలన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు. ఇందుకోసం కృష్ణా,గోదా వరి నదులను అనుసంధానిస్తూ తాగునీటి గ్రిడ్ ను ఏర్పాటుచేయాలన్న ఆలోచన కూడా సిఎం కు ఉందన్నారు. ఈ వేసవికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న గ్రామాలకు బల్క్ గా నీటిని సరాఫరా చేయాలన్నారు వేముల ప్రశాంత్ రెడ్డి. ఈ సమీక్షా సమావేశంలో వాటర్‌బోర్డు ఎండి దానకిశోర్, ఈడీ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అందరికి ఉపయోగం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఎంతో వ్యస, ప్రయాసలకోర్చి రూపొందించిన ఆర్టీసీ టెలిఫోన్ డైరెక్టరీ అందరికీ ఉపయోగంగా ఉంటుందని ఆర్టీసీ ఎండీ జీవీ రమణారావు అన్నారు. గురువారంనానాడు బస్‌భవన్‌లో టీఎస్ ఆర్టీసీ టెలిఫోన్ డైరెక్టరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరికొత్త హంగులతో రూపుదిద్దుకొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టెలిఫోన్ డైరెక్టరీ అధికారులతో పాటు సిబ్బందికి, ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఎస్‌ఆర్టీసీ డైరెక్టరీ ఉండేదని, నేడు ప్రత్యేకంగా టీఎస్‌ఆర్టీసీ టెలిఫోన్ డైరెక్టరీని రూపందించి అందరికీ అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని తెలిపారు. డైరెక్టరీని రూపొందించిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇడీలు సత్యనారయణ, రవీందర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు, సీనియర్ పౌరసంబంధాలశాఖ మేనేజర్ జి.ఆర్.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే ఏమి చేయాలి? ఆర్థిక నిపుణులు ఇచ్చే సలహాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నిర్ణ యాలు తీసుకుంటే సరిపోతుంది. ఇంత చిన్న లాజిక్ అర్థం చేసుకోలేకపోతే చిక్కు లు వస్తాయనేది యుపి ప్రభుత్వం నుంచి నేర్చుకోవలసిన అంశం. బహుశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఏ చిన్న లాజిక్‌నూ వదలకుండా పని చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఆర్థిక నిపుణులు తీసుకునే నిర్ణయాలకు కేంద్ర ప్రభుత్వం అడ్డు చెప్పకపోవడమనే కీలక అంశమే ఇప్పుడు దేశాన్ని కొత్త దిశగా నడిపించబోతున్నట్లు స్పష్టం అవుతున్నది. భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ పటేల్ కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తరువాతే పరపతి విధానం ప్రకటించారు. ఆయన వెల్లడించిన నూతన విధానం కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ మధ్య ఉన్న ఆరోగ్యకర సంబంధాలను వెల్లడి చేసింది. నిజానికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గించడం అనేది ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఆహార విధానంపై ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు. ఆహార పదార్థాల ఉత్పత్తి వైపు తగిన శ్రద్ధ చూపడం, డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సరఫరా ఎక్కువ జరిగేలా చేయడమనేది ప్రభుత్వ విధి. దానికి రిజర్వ్ బ్యాంక్ సహకరించగలదే గానీ ద్రవ్యోల్బణాన్ని పూర్తిగా నియంత్రించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ పగ్గాలు చేపట్టిన తరువాత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తిరిగి పెరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణం తగ్గించడమనే ముఖ్యాంశం ముందు మరేదీ పరిగణనలోని తీసుకోవలసిన అవసరం లేదనే వైఖరితో రిజర్వ్ బ్యాంక్ ఉన్నది.”

ఆర్‌బిఐ సముచిత నిర్ణయం

దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే ఏమి చేయాలి? ఆర్థిక నిపుణులు ఇచ్చే సలహాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకుంటే సరిపోతుంది. ఇంత చిన్న లాజిక్ అర్థం చేసుకోలేకపోతే చిక్కులు వస్తాయనేది యుపి ప్రభుత్వం నుంచి నేర్చుకోవలసిన అంశం. బహుశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఏ చిన్న లాజిక్‌నూ వదలకుండా పని చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఆర్థిక నిపుణులు తీసుకునే నిర్ణయాలకు కేంద్ర ప్రభుత్వం అడ్డు చెప్పకపోవడమనే కీలక అంశమే ఇప్పుడు దేశాన్ని కొత్త దిశగా నడిపించబోతున్నట్లు స్పష్టం అవుతున్నది. భారత రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఉర్జిత్ పటేల్ కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తరువాతే పరపతి విధానం ప్రకటించారు. ఆయన వెల్లడించిన నూతన విధానం కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ మధ్య ఉన్న ఆరోగ్యకర సంబంధాలను వెల్లడి చేసింది.

రెపో రేట్‌ను యథాతథంగా కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఈమధ్య తీసుకున్న నిర్ణయం ఆశ్చర్యం ఏమీ కలిగించలేదు. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడమనే తన ప్రధాన బాధ్యతపై ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) దృష్టి కేంద్రీకరించవలసి రావడం ఇందుకు ఒక కారణం. వినియోగదారుల ధరల సూచి ప్రకారం ద్రవ్యోల్బణం వరుసగా ఆరవ నెల డిసెంబర్‌లో పెరిగింది. ఈ పెరుగుదల గడచిన 17 మాసాలలోనే అత్యంత వేగంగా ఉన్నది. దీనితో రెపో రేటును కొనసాగించాలన్న నిర్ణయానికి రావడానికి బ్యాంక్ రేట్ నిర్ధారక బృందం ఏమాత్రం కష్టపడలేదు. ఆరుగురు సభ్యుల బృందంలోని ఒక సభ్యుడు రవీంద్ర హెచ్ ధోలాకియా అంత వరకు తాను అనుసరిస్తున్న వైఖరికి భిన్నంగా వడ్డీ రేట్లను ముట్టుకోరాదని నిర్ణయించుకోవడం ఇందుకు అద్దం పడుతోంది. ‘తటస్థ వైఖరి’ని కొనసాగిస్తూనే ఎంపిసి చేసిన పనే ఇది. వాస్తవానికి కమిటీలోని ఆర్‌బిఐ ప్రతినిధి దేవవ్రత పత్రా పాలసీ రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచాలని ఒత్తిడి తీసుకువచ్చారు. రిజర్వ్ బ్యాంక్ తన నిర్ణయానికి కారణాలను కూడా వివరించింది.

2018 మార్చి వరకు ఆరు మాసాల కాలంలో 4.3 శాతం నుంచి 4.7 శాతం శ్రేణిలో ద్రవ్యోల్బణం ఉండవచ్చునని రిజర్వ్ బ్యాంక్ గత డిసెంబర్‌లో సూచించింది. అయితే, జనవరిలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ నాలుగవ త్రైమాసికానికి ద్రవ్యోల్బణం రేటును 5.1 శాతంగా సవరించవలసి వచ్చింది.

దేశ ఆర్థిక రంగం ప్రధానంగా రెండు సమస్యలను ఎదుర్కొంటున్నది. ఒకటి వృద్ధి రేటు పతనం, రెండు మళ్లీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం. దేశ వృద్ధి రేటు విషయానికి వస్తే అది దారుణంగా పడిపోతున్న సమ యం ఇది. వరుసగా గత రెండు సంవత్సరాల నుంచి వృద్ధి రేటు 5 శాతం కన్నా తక్కువగానే నమోదు అవుతున్నది. గత ఆర్థిక సంవత్సరంలో 4.7 శాతం మాత్రమే వృద్ధి రేటు నమోదు కాగా ఈ ఏడాది నాలుగవ త్రైమాసికం ముగిసే నాటికి 4.6 శాతం మాత్రమే వృద్ధి రేటు నమోదై ఉంది. వృద్ధి రేటులో కూడా పారిశ్రామిక రంగం నుంచి వచ్చే వాటా బాగా తక్కువగా నమోదు అవుతున్నది. పారిశ్రామిక వృద్ధి రేటుకు ఊతం ఇవ్వాలంటే పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలని ఆయా రంగాల వారు చాలా కాలంగా కోరుతున్నారు. అయితే పడిపోతున్న వృద్ధి రేటును నిలబెట్టేందుకు నేలవిడిచి సాము చేయకుండా ఆహార ద్రవ్యోల్బణం అదుపే ప్రధాన అంశంగా పరిగణించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కూడా మరి కొందరు ఆర్థిక నిపుణులు చాలా కాలంగా చెబుతున్నారు.

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మూడు పర్యాయాలుగా రెపో రేటును యథాతథంగా కొనసాగించారు. ఇలా చేయడం వల్ల బ్యాంకు వడ్డీ రేట్లు నామమాత్రంగా తగ్గాయి. మార్కెట్‌లో ఉన్న పోటీతత్వం కారణంగా కొన్ని బ్యాంకులు తమ వ్యాపార వృద్ధి కోసం లాభాలను తగ్గించుకున్నాయి తప్ప వడ్డీ రేట్లను ఇబ్బడి ముబ్బడిగా పెంచలేదు కాబట్టి దాని పూర్తి ప్రభావం మార్కెట్‌పై కనిపించలేదు. అయితే, రెపో రేట్ల విషయంలో రిజర్వు బ్యాంకు నిర్ణయంతో పారిశ్రామికవేత్త లు తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు పెరిగిపోవడం వల్ల పారిశ్రామిక ఉత్పాదన తగ్గినట్లుగా కొందరు విశ్లేషిస్తుంటారు. ఏది ఏమైనా రిజర్వ్ బ్యాంక్ తన విధానాన్ని స్థిరంగానే కొనసాగించింది. గత మూడు దఫాలుగా రెపో రేటు, రివర్స్ రెపో రేటును యథాతథంగానే కొనసాగించింది. రెపో రేటు, రివర్స్ రెపో రేటు, క్యాష్ రిజర్వ్ రేషియో (సిఆర్‌ఆర్)లను యథాతథంగా ఉంచడం వల్ల దేశంలోని బ్యాంకుల నుంచి నిధులు వివిధ రూపాల్లో మార్కెట్‌లోకి విడుదల అవుతాయి. ఇలా విడుదలైన నిధులను బ్యాంకులు వివిధ పారిశ్రమలకు రుణాలుగా ఇవ్వడం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తిపై వారు శ్రద్ధ చూపే అవకాశం ఉంటుంది. ఇది వృద్ధి రేటుకు దోహదపడవచ్చు.

ఆర్థిక కోణానికి మరొక పార్శ్వంలో ద్రవ్యోల్బణం పెరిగిపోవడం కనిపిస్తున్నది. నిజానికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గించడం అనేది ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఆహార విధానంపై ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు. ఆహార పదార్థాల ఉత్పత్తి వైపు తగిన శ్రద్ధ చూపడం, డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సరఫరా ఎక్కువ జరిగేలా చేయడమనేది ప్రభుత్వ విధి. దానికి రిజర్వ్ బ్యాంక్ సహకరించగలదే గానీ ద్రవ్యోల్బణాన్ని పూర్తిగా నియంత్రించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా ఉర్జిత్ పటేల్ పగ్గాలు చేపట్టిన తరువాత ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తిరిగి పెరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణం తగ్గించడమనే ముఖ్యాంశం ముందు మరేదీ పరిగణనలోని తీసుకోవలసిన అవసరం లేదనే వైఖరితో రిజర్వ్ బ్యాంక్ ఉన్నది. ద్రవ్యోల్బణం అదుపుపై శ్రద్ధ చూపవలసిన అవసరం ఉన్న కారణంగా రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం ఇప్పటిలో సాధ్యం కాదనేది సువిదితమే. ఇది దేశంలో ఇప్పుడు తీసుకోవలసిన తక్షణ నిర్ణయంగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ పేర్కొన్నది. రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న నిర్ణయంపై పెదవి విరిచేవారు కూడా లేకపోలేదు. విదేశీ పెట్టుబడులు విరివిగా వస్తున్నందున మార్కెట్‌లో నిధుల కొరత లేదని, నిధుల కొరత వచ్చే అవకాశం కూడా లేదని, అందువల్ల బ్యాంకులు అదనంగా మార్కెట్‌లోకి నిధులు విడుదల చేసినంత మాత్రాన ఎటువంటి లాభమూ ఒనగూడదని అనే వారు కూడా ఉన్నారు. ఎస్ఎల్‌ఆర్ తగ్గించడం కాకుండా రెపో రేట్ తగ్గించాలని, అప్పుడు రుణాలపై వడ్డీ రేట్లు తగ్గి పరిశ్రమలకు మేలు కలుగుతుందని అనే వారు కూడా ఉన్నారు. ఈ రెండు వాదనల మధ్య సమ తూకం సాధించడమే కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ కూడా చేయవలసి ఉంటుంది. అందులో ఇది మొదటి చర్య అనుకోవచ్చు.

మాకు సాయం ఎక్కడ మిత్రమా!



–డా. డి. వి. జి. శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు
పార్వతీపురం. విజయనగరం జిల్లా

- 28 పర్యాయాలు తిరిగినా సిఎంని పట్టించుకోని మోడీ
- చేస్తున్నామన్న మాటలు తప్ప చేతలు ఎక్కడివి?
- నిధులిచ్చామని వల్లె వేతలు మినహా వాస్తవాలు చెప్పరు
- విభజన హామీల అమలులో మీనమేషాలు దేనికి?
- ప్రధాని మోడీ పూచీ పడిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే!



ఎట్టకేలకు కేంద్రాన్ని పాలిస్తున్న మిత్రుణ్ణి తెలుగుదేశం పార్టీ నిలదీస్తుంది ’నీ నుండి మాకు సాయం లేదు మిత్రమా’ అంటూ. అంతకుముందు 28 సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి హస్తిన పర్యటన లు చేశారు, సమస్యల చిట్టా పట్టుకొని.రాష్ట్రం తరవున ప్రతిపక్షాలు, పౌర సమా జం, తమకి రావాల్సిన విభజన చట్టం హామీలు ఎలా ఉదాసీనతకు గురవుతున్నాయో వివిధ పద్ధతుల్లో తెలియబరుస్తూనే ఉన్నారు. ప్రతీసారీ కేంద్రం తాము చేస్తున్న, చేయాలనుకుంటున్న సాయం లెక్కలు వల్లె వెయ్యడం తప్ప, అందులో నికరంగా గ్రౌండ్ అయ్యింది ఏమాత్రమో చెప్పడం లేదు.

ఎవరు ప్రశ్నించినా తెలుగుదేశం పార్టీ, రాజుని మించిన రాజభక్తి ని ప్రదర్శిస్తూ, మిత్రధర్మాన్ని అతిగా పాటించేదన్నది వాస్తవం. అందుకు ఉదాహరణ హోదా బదులు ప్యాకేజీ ఇస్తామని కేంద్రం చెప్పడం, ఓహ్ అదే మహా ద్భాగ్యం అంటూ రాష్ట్రం తలూపడం .అదెట్టా అని అనుమానం వ్యక్తం చేసిన వాళ్ళని అటు దేశం నేతలు ఇటు బిజెపి నేతలు ఇద్దరూ కలిసి అవమానించడం. సరే గతం గతః.

మొదటి మాట.కేంద్రం ఒప్పుకున్న హామీలు కేవలం రాజకీయ హామీలు కావు. తమ దయాగుణం మేరకు కేంద్ర పాలకులు రాష్ట్రానికి విదిలించేవి, అనుగ్రహించేవి కావు. అవి రాష్ట్ర ప్రజలకు కేంద్రం పూచీ పడిన హక్కులు. సమాఖ్య ధర్మం అనుసరించి ఈ రాష్ట్రం పట్ల కేంద్రం అనుసరించవలసిన భాధ్యతలు.విభజన ద్వారా నష్టపోయిన ప్రాంతం పట్ల తీసుకోవాల్సిన అదనపు చర్యలివి.అందుకు అత్యున్నత పార్లమెంట్ నుండి ఆమోదం కూడా ఉంది. ప్రస్తుత పాలకపక్షం కూడా ఈ హక్కులపై ఏనాడూ తన అసంతృప్తిని వెలిబుచ్చలేదు. అసంబద్ధమని అనలేదు.

ఇక రెండో మాట. ఈ విభజన హక్కుల్ని దాఖలు పరచడానికి మీనమేషాలు లెక్కించడం ఎందుకు?అన్నదే సంశయాన్ని తీసుకొచ్చింది. నిండా మునిగిపోతున్న వాడిని బయటకు లాగడానికి చెయ్యిస్తూ ముందుకు వస్తారా,’ఘుడియకో గడ్డిపరక అందిస్తూ ఇదే అభివృద్ధికి చిహ్నమంటూ మీన మేషాలు లెక్కించడాన్ని ఎలా సమర్ధించుకుంటారు. కాలనిర్ణయం,ప్రణాళిక,అమలు లేకపోతే అభివృద్ధి సాధ్యమా!ఉదాహరణకు గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి నాలుగేళ్ళ తర్వాత పది కోట్లు కేటాయించారు. నిర్వాసితులకు పరిహార మాట తర్వాత, ప్రహరీ గోడ కట్టడానికైనా ఈ నిధులు సరిపోతా యా? ఈ స్పీడ్‌లో వెళ్తే అది ఎప్పటికి సాకారం కావాలి?

నిజానికి తెలుగుదేశం పార్టీని తెలంగాణలో సర్వనాశనం చేసిన తెలంగాణ రాష్ట్రసమితి సైతం విభజన హామీలు అమలులో ఆంధ్రప్రదేశ్ నేతలు చేస్తున్న పోరాటం సమంజసమేనని మద్దతుగా నిలుస్తుండటం కూడా గమనించాల్సిన విషయం. ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఆందోళనలో నిజముందని, పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెరాస ఎంపీ కవిత గురువారం డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణ, ఏపీకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,. గత రెండు మూడు రోజులుగా తెదేపా, వైకాపా సోదరులు నిరసన చేస్తున్నారని, వారి నిరసనకు తాము మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. ఎన్డీయేలో, అందునా అధికారంలో పాలు పంచుకుంటున్న మిత్రపక్షం ఆందోళన చేయడం వల్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తప్పుడు సంకేతాలు బయటకెళతాయని స్పష్టం చేసారంటే ఈ సీరియస్‌నెస్‌ని ప్రభుత్వం గుర్తించాలని తపించారు. అయితే ఎపిలో ఆర్థిక పరిస్థితి తెలియక ఇలా కేంద్రం వ్యవహరిస్తుందని అనుకోవాల్సిన అవసరం లేదు. అదనపు నిధుల గురించి గానీ, ఈఏపీలపై గానీ విద్యాసంస్థలు, పోలవరం, రాజధానిపై కానీ తన ప్రసంగంలో ప్రధాని మోడీ కానీ, ఆర్థికమంత్రి అరుణ్ జైట్లి కానీ ఎక్కడా నిర్దిష్ట హామీ ఇవ్వక పోవటం తెలుగు ప్రజలను అవమానించమే నని చెప్పాల్సిందే.

హోదానో,ప్యాకేజీ నో పరిశ్రమలకు ఊతం, కమిట్ అయిన మేరకు విద్యాలయాలు,వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ఆర్థిక సాయం, రాజధాని, పోలవరం, పెట్రో కారిడార్, స్మార్ట్ నగరాల నిర్మాణాలకు ఊతం, ఆర్థిక లోటు భర్తీ తదితర హామీలను తీర్చేందుకు కేంద్రం పక్కా ప్రణాళికతో ముందుకు రావాలి. అంతకు మించి ఆర్థిక వెసులుబాటు ఇవ్వాల్సిన చోట ఆ మాత్రం కూడా చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధం. కేంద్రం మిత్రధర్మాలు, శత్రు ధర్మాలూ కాదు సమాఖ్య ధర్మం పాటించాలి. రాష్ట్రంలో అన్ని పక్షాలూ ఒకే గొంతు వినిపించాలి. ●

కేంద్రానికి విశ్వరూపం చూపిన ఆంధ్రులు



శిరందాసు నాగార్జున,
సీనియర్ జర్నలిస్ట్ 9440222914

- పార్టీలకు అతీతంగా పోరాటం శుభపరిణామం
- ప్రభుత్వం ‘గల్లా’ పట్టుకుని నిలదీసిన జయదేవ్
- రాష్ట్రంలో పరిణామాలపై స్పందించని బిజెపి నేతలు
- నాలుగేళ్లుగా ఆంధ్రాకు కేంద్రం అన్యాయం చేస్తోంది
- మాటలే మినహా హామీల మాట ఎత్తని ప్రధాని మోడీ



వచ్చే ఏడాదికి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయ డంతో ఒక్క బీజేపీ వారు తప్ప అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు ఇక్కడ రోడ్డెక్కి తమ నిరసన గళం వినిపించారు. ఎంపీలు అక్కడ పార్లమెంటులోనూ తమ సత్తా చాటారు. ఆంధ్రులందరూ కలసి రాజకీయాలకు అతీతంగా రాష్ట్రం కోసం ఈ విధంగా ఆందోళన చేయ డం చాలా శుభ పరిణామం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అందరూ ఆరోగ్య కరమైన వాతావరణంలో పోరాటం చేయడం వల్ల రాష్ట్రానికి మేలు జరిగే అవ కాశం ఉంది. కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా ఏపీకి అన్యాయం చేస్తోందన్న భావన ప్రజల్లో ఉంది. దానికితోడు తాజా బడ్జెట్ కేటాయింపుల్లో మొండిచేయి చూపడంతో రాష్ట్రంలోని ప్రజలే కాకుండే దేశవిదేశాల్లో ఉన్న వారు కూడా కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బడ్జెట్ లో రాష్ట్ర రెవెన్యూ లోటు, నూతన రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, రైల్వేజోన్ వంటి ముఖ్య అంశాల ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నేతలతోపాటు ప్రజలందరూ మండిపడుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీలను తీవ్రస్థాయిలో విమర్శిస్తు న్నారు. ఈ నెల 8వ తేదీ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, వామ పక్షాలు విజయవంతంగా బంద్ నిర్వహించాయి. విపక్ష వైసీపీ కూడా మద్దతు ఇచ్చింది. వారి నాయకులు, కార్యకర్తలు కూడా బంద్ లో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ కూడా ఇందుకు మద్దతు పలికింది. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కూడా రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు తెలియచేయాలని పిలువు ఇచ్చింది. ఏపీ ప్రజల ఆగ్రహావేశాలు, అభిప్రాయాలు కేంద్రానికి తెలియాలనే ఉద్దేశంతో ఈ బంద్‌కు టీడీపీ అనధికారికంగా మద్దతు పలికినట్లుగా భావిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన కేటాయింపులపై ఢిల్లీలో పోరాడాలని, తమతో అక్కడ కలసిరావాలని ఆ పార్టీకి చెందిన కొందరు నేతలు మాట్లాడినప్పటికీ బంద్ విషయంలో మెతకవైఖరి అవలంభించడమేకాక వారు నేరుగా బంద్‌కు మద్దతు ఇవ్వకుండా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. విద్యాశాఖ ముందు జాగ్రత్తగా విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించింది. సమస్య తీవ్రత దృష్ట్యా, రాష్ట్రాభివృద్ధిని దృష్టిలోపెట్టుకొని తెలుగుదేశం పార్టీ కూడా కేవలం పార్లమెంటులోనే ఈ ప్రజాందోళనలో కూడా పాలుపంచుకోవడం మంచిపనిగా భావిస్తున్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద వేరువేరుగా ఆందోళనలు చేశారు. ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచందర రావు రాజ్యసభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలన్నారు. విభజన హామీలను కేంద్రం అమలు చేయడం లేదని విరుచుకుపడ్డారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి ఏమేమి చేయాలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ స్పష్టంగా పేర్కొన్నారని, ప్రభుత్వం మారిన తర్వాత విభజన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. విభజన హామీలను అమలుచేయాలని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్టీఏలో భాగస్వామిగా ఉన్నప్పటికి పార్లమెంటులోనూ బయట తమ గళం వినిపించి తీవ్రస్థాయిలోనే నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ ఎంపీలు పార్లమెంటులో అనేక విధాల వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్ సీపీ ఎంపీలకు ధీటుగా తమ ఆగ్రహావేశాలను, ఆవేదనను వెళ్లగక్కారు. శివప్రసాద్ తనదైన శైలిలో, నిమ్మల కిష్టప్ప ఢమరుకం మోగిస్తూ నిరసన తెలిపారు. మరి ముఖ్యంగా గుంటూరు లోక్ సభ సభ్యుడు గల్లా జయదేవ్ పార్లమెంటులో ప్రసంగం అమోఘం. లోక్ సభలో ఆయన 14 నిమిషాలు ఇంగ్లీషులో అనర్ఘళంగా మాట్లాడి విశ్వరూపం చూపించారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చితీరాలని డిమాండ్ చేశారు. అందర్నీ, అన్ని సార్లూ మోసం చేయలేరు, ఆంధ్రులు ఫూల్స్ కాదని మీరు తెలుసుకోవాలి, విభజన చట్టంలోని 19 అంశాల్లో ఒక్కటీ అమలు కాలేదు, మీరిచ్చిన నిధులకన్నా బాహుబలి సినిమా కలెక్షన్స్ ఎక్కువగా ఉన్నాయని బయట ప్రజలు జోకులు వేసుకుంటున్నారు, ఏపీలో కాంగ్రెస్ గతే కోరుకుంటున్నారా?, ఇప్పుడు ఎన్నికలు లేవనే ఏపీకి నిధులివ్వలేదా?, హామీ లపై ప్రధాని, ఆర్థికమంత్రి దీనిపై సమగ్ర వివరణ ఇవ్వాలని, లేకపోతే.. మీరు దురుద్దేశంతో ఉన్నట్లే భావించి, మీతో బంధంపై ఆలోచించక తప్పదని కడిగిపారేశారు. ఓ మిత్రపక్ష ఎంపీ రాష్ట్రం కోసం ఇంత నిజాయితీగా లోక్ సభలో గళం విప్పడం సామాన్య విషయం కాదు. ఆయన ప్రసంగం అటు బీజేపీవారిని, ఇటు ఇతర పార్టీల వారిని, ప్రజలను ఆలోచింపజేసింది. ఎంపీగా ఆయన పార్లమెంటు వేదికను సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ఇటువంటి ఎంపీలను అందరూ అభినందించాలి. ●

పౌర సేవల హక్కు చట్టం రావాలి

కండలేని వానికే గండం అన్నట్లుగా తయారైంది నేడు దేశంలోని పేద ప్రజల పరిస్థితి. స్వాతంత్రం వచ్చి 70 వసంతాలు గడిచినా పేదవాడికి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ఎన్ని ప్రవేశపెట్టినా, ప్రభుత్వ సేవలను పొందటంలో ఇబ్బందులు తీర్చేలా వ్యవస్థలో మార్పు రాకపోవడం దురదృష్టకరం. స్వాతంత్ర్యం అనంతరం దేశం 29 రాష్ట్రాలుగా మారినా నేటికీ పాలన సామాన్యుడికి చేరువ కాలేకపోయింది. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి, అధికార దుర్వినియోగం, అలక్ష్యం లాంటి అంశాలు ప్రభుత్వ పాలనా వ్యవస్థను పట్టిపీడిస్తుండగా, అదే సమయంలో నిరక్షరాస్యులైన సామాన్యులకు, అక్షరాస్యులైనా ఆర్థికంగా లేనివారికి సేవలు, న్యాయం అందని ద్రాక్షగానే మారిందనటంలో అతిశయోక్తి లేదు. తెలంగాణలోస్వపరిపాలన మొదల య్యాక జిల్లాలను పునర్వ్యవస్థీకరించి పాలన చేరువ చేయబూనడం హర్షణీయమే అయినా ఉద్యోగ నియామకాలు లేక పాలనా సౌలభ్యం రాలేదనే చెప్పాలి. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో భూ దస్త్రాల పక్షాళన, సాదాబైనామా, కళ్యాణలక్ష్మి, గొర్రెల పంపిణీ లతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పేదరిక నిర్మూలనకు కృషి జరుగుతున్నా అమలులో అర్హులను ఎంపికలో, చేతివాటం , రాజకీయ ఒత్తిళ్లు, దళారుల ప్రమేయం, అలసత్వం లాంటి అంశాలతో నేటి పాలనా వ్యవస్థ కొట్టు మిట్టా డుతు న్నది. అంతే కాకుండా అంతా అంతర్జాల మయమైన నేటి సమాజంలో ఇప్పటికీ ఇంకా పాత దరఖాస్తు పద్ధతులపై ఆధారపడటం విడ్డూరం. ఆధునిక ఆవిష్కరణలను ఆలంబనగా చేసుకొని ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రతి వ్యక్తిని అనుసంధానించి జవాబుదారీతనం పెరిగేలా, పారదర్శక వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేయాలి. రాష్ట్ర సర్వీసులుకేంద్రీకృతంగా ఉండేలా ప్రత్యేక సాఫ్ట్వేర్, యాప్‌ల రూపకల్పనతో చరవాణిలోనే వీలైనన్ని పనులు జరిగే విధానం, అందుబాటులోకి వస్తుంది. అధికారుల నిర్ల క్ష్యంపై నిరక్షరాస్యులు సైతం ముఖ్యమంత్రి స్థాయి వరకు ఫిర్యాదు చేయగలిగే వ్యవస్థతీసుకువస్తేనే పారదర్శకమైన పాలన సాధ్యమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉమంగ్, నమో యాప్‌లు రాష్ట్రంలోనూ వచ్చేలా కేంద్రం ఒత్తిడి చేయాలి. నేటికీ సర్టిఫికేట్ జారీకై, కొందరు, ప్రభుత్వ ఆసరాకోసం లంచాల బాధపడుతున్న నిర్భాగ్యులు ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాల వద్ద తారసపడుతూనే ఉన్నారు. పన్నులు చెల్లించే సామాన్యులకు పాలన చేరువైనప్పుడే నిజమైన స్వాతంత్రంగా భావించవచ్చును. అందువల్ల ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆదర్శ పాలనకోసం జవాబుదారీతనం, పారదర్శకత పెంచేలా, త్వరితగతిన సమస్యలు పరిష్కారం అయ్యేలా, పౌరుడి ఇంటికే పాలన చేరేలా ఆధునిక అంతర్జాల వ్యవస్థను వాడుకొని ప్రతి పౌరుడి ఫిర్యాదును విలువైనదిగా స్వీకరించేలా అధికార వ్యవస్థను సమూలంగా ప్రక్షాళించాలి. అందుకు అనుగు ణంగా ఫిర్యాదు వివరాలతో సహా దాని పరిష్కారం, గడువు, ప్రస్తుత స్థితి, నిర్ణయం, తుది ఫలితం, ఒకవేళ తిరస్కర ణకు గురైతే కారణాలు తెలిపేలా అధికార వ్యవస్థ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించేలా పౌరసేవల హక్కు చట్టం (సమాచారహక్కుచట్టం మాదిరిగా) తీసుకురావాలి. అప్పుడే పౌరులకు పనులు మానుకొని ప్రభుత్వ కార్యాల యాలు చుట్టూ తిరిగే బాధ తగ్గటమే కాక, దళారీల దందా ను అదుపు చేయ వీలవుతుంది. ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ కు ఫిర్యాదులు తగ్గితేనే నిజమైన అభి వృద్ధి అని భావించాలి ●

– వినోద్ సుద్దాల, రిసర్చ్ స్కాలర్, 9908312949

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: editpage@suryaa.com

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 9

2008 – ప్రసిద్ధ గాంధేయవాది, కుష్టువ్యాధి పీడుతులపాలిట ఆపద్బాంధవుడుగా పిలువబడే మురళీదాస్ దేవదాస్ ఆమ్టే మరణం.
1969 – జంబో జెట్ బోయింగ్ 747 మొట్ట మొదటి ప్రయాణము పూర్తి చేసింది.
1773: విలియం హెన్రీ హారిసన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జననం.
1910: ఉమ్మెత్తల కేశవరావు, ప్రముఖ నిజాం విమోచన ఉద్యమ కారుడు జననం.
1922: రావిపూడి వెంకటాద్రి, హేతువాది మాసపత్రిక సంపాదకుడు జననం.
1936: బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి నటనాగ్రేసరుడు జననం.

బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి


బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి, స్త్రీ పాత్రధారణలో గొప్ప పేరు సంపాదించుకొన్న నటనాగ్రేసరుడు. కృష్ణా జిల్లా, అవనిగడ్డ దగ్గర పోతుగడ్డ లో 1936, ఫిబ్రవరి 9న జన్మించాడు. మేనమామ పర్యవేక్షణలో పద్యాలు, పాటాలు శ్రావ్యముగా పాడుట నేర్చుకున్నాడు. శాస్త్రి నటనా విశిష్ఠత గుర్తించిన బి.వి. నరసింహారావు నాట్యశాస్త్రములోని నూతన ప్రయోగ రీతులన్నీ నేర్పాడు. శాస్త్రి అన్న తగినంత ప్రోత్సాహమిచ్చి నాటకరంగాన నిలిపి ఉత్తమ స్త్రీ పాత్రధారిగా తీర్చి దిద్దాడు. అకుంఠిత కార్యదీక్షతో ఉత్తమ స్త్రీ పాత్రలైన సత్యభామ, చింతామణి, సక్కుబాయి, చంద్రమతి, మోహిని, మాధురి మొదలైన పాత్రలు ధరించి స్త్రీ పాత్రధారణలో ఔరా అనిపించుకున్నాడు. చలనచిత్ర రంగం లో ప్రవేశించి పోతన, స్వర్గసీమ, వేమన, పెద్ద మనుషులు, త్యాగయ్య, నా యిల్లు, రామదాసు చిత్రాల్లో నటించాడు.

బాబా ఆమ్టే



బాబా ఆమ్టే డిసెంబర్ 26, 1914న మహారాష్ట్రలోని వార్ధా జిల్లాలో జన్మించాడు. ఫిబ్రవరి 9, 2008న మరణించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు. కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అతడు చేసిన సేవలకు గుర్తింపుగా లభించాయి. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ అయ్యాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు.

బోయింగ్



1969 ఫిబ్రవరి 9వ తేదీన జంబో జెట్ బోయింగ్ 747 మొట్ట మొదటి ప్రయాణాన్ని పూర్తి చేసింది. ద జంబో జెట్45గా పిలువబడే బోయింగ్ 747 (747) బోయింగ్ కంపెనీ తయారు చేసిన ఒక వెడల్పు ఎక్కువగల విమానం. ఇది ప్రపంచంలోనే అతి త్వరగా కనుక్కో గలిగే విమానము. ఇది 1950లలో వాడుకలో ఉన్న, బోయింగ్ 707 కంటే రెండున్నర రెట్లు పెద్దది. ప్రపంచంలోనే అత్యధిక ప్రయాణీకుల రికార్డును 37 సంవత్సరాలు నిలబెట్టుకుంది. 747కి నాలుగు ఇంజన్లు, రెండు అంతస్తులు ఉంటాయి. ఇది ప్రయాణికుల వెర్షన్, కార్గోవెర్షన్, మరియు ఇతర వెర్షన్లలో లభిస్తుంది. ప్రస్తుతము వాడుకలో ఉన్న ఆధునిక మోడల్ 747-400 అత్యంత వేగమైన విమానాలలో ఒకటి. ఇది శబ్ద వేగానికి 0.85 రెట్లు (గంటకు 913 కిలోమీటర్లు) వేగంతో ప్రయా ణిస్తుంది. 747-400 ఎక్కడా ఆగకుండా 13,450 కిలోమీటర్లు ప్రయా ణించగలదు. 747-400లో 416 లేదా 524 మంది కూర్చోవచ్చు. ప్రస్తుతానికి 1,399 747 విమానాలను బోయింగ్ కంపెనీ అమ్మింది.



ఇకపై బీవోటీ ప్రాజెక్టుల జోలికి వెళ్లబోము: ఎల్అండ్‌టీ

న్యూఢిల్లీ: నిర్మించడం, నిర్వహించడం, బదలీ చేయడం (బీవోటీ) విధానంలో ఇక మీదట ప్రాజెక్టులను చేపట్టబోమని దేశీయ ఇంజనీరింగ్, నిర్మాణ రంగ దిగ్గజం ఎల్ అండ్ టీ ప్రకటించింది. ఈ తరహా ప్రాజెక్టుల పెట్టుబడులపై రాబడులు ఆలస్యం అవుతున్నాయని, ఒప్పందాలు సౌకర్యంగా ఉండకపోవడం, ప్రభుత్వాలతో న్యాయ వివాదాలు ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలుగా పేర్కొంది. తక్కువ రిస్క్ ఉండే ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టులకే పరిమితం అవుతామని, వీటికి మూలధన పెట్టుబడులు అవసరం ఉండదని పేర్కొంది. బీవోటీ ప్రాజెక్టులపై ఇక ఎంత మాత్రం పెట్టుబడులు పెట్టబోమని కంపెనీ మూడో క్వార్టర్ ఫలితాల సందర్భంగా కంపెనీ సీవో, ఎండీ ఎస్ఎం సుబ్రమణియన్ వెల్లడించారు.

ఎంతో పెట్టుబడి పెడితే వాటిపై రాబడులు రావడానికి చాలా సమయం పడుతోంది. పైగా రాయితీ ఒప్పందాల పరిమితుల్లోనే పనిచేయాలి అని ఆయన వివరించారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఎల్ అండ్ టీ బీవోటీ విధానంలో చేపట్టిందే.

బిజినెస్

8-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	34,850.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**34,413.16**
మార్పు (పా)	330.45
మార్పు (శా)	

నిఫ్టీ	
ఆరంభం	10,607.20
గరిష్ఠం	10,507.25
కనిష్ఠం	10,447.45
ముగింపు	**10,576.85**
మార్పు (పా)	100.15
మార్పు (శా)	

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,918.68	-29.62	-0.27
S&P BSE SENSEX Next 50	34,035.63	+160.65	+0.47
S&P BSE 100	10,838.00	-16.75	-0.15
S&P BSE Bharat 22 Index	3,699.90	+16.40	+0.45

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
CENTURYPLY	338.45	+44.75	+15.24
CHAMBLFERT	157.85	+16.65	+11.79
RAIN	362.20	+31.60	+9.56
LTI	1294.40	+109.45	+9.24
BAJAJELEC	487.10	+40.30	+9.02

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
NATCOPHARM	831.45	-72.85	-8.06
VAKRANGEE	202.50	-10.65	-5.00
REDINGTON	139.70	-6.55	-4.48
AMBUJACEM	245.40	-9.60	-3.76
ECLERX	1326.45	-51.70	-3.75

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SHANKARA	1711.15	77.13	459891
VEDL	315.35	76.49	2407816
TATAMOTORS	377.50	72.28	1890021
SPICEJET	134.50	62.38	4593464
PCJEWELLER	380.20	61.83	1571431

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0295	యూరో	79.7295
యన్	58.2200	పౌండ్	90.4033

వెల్లువెత్తిన నయా వాహనాలు

● మార్కెట్‌లోకి మారుతి సుజుకి స్విఫ్ట్ కొత్త మోడల్.. 5 లక్షల నుంచి ధర! ● ఢిల్లీలోని 'ఆటో ఎక్స్‌పో-2018'లో ప్రదర్శన ● రూ.4.99 లక్షలు-రూ.7.96 లక్షల ధరల్లో లభ్యం ● డీజెల్, పెట్రోల్ రెండు వేరియంట్లలోనూ అందుబాటులోకి ● టయోటా నుంచి ల్యాండ్ క్రూజర్ ● ఎలక్ట్రిక్ స్కూటర్ మోడల్ ఫ్లో ఆవిష్కరణ ● భారత తొలి ఎలక్ట్రిక్ సూపర్ బైక్

న్యూఢిల్లీ: వినియోగదారులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తోన్న సరికొత్త స్విఫ్ట్ మోడల్‌ను మారుతి సుజుకి కంపెనీ గురువారం న్యూఢిల్లీలో జరిగిన 'ఆటో ఎక్స్‌పో-2018'లో ప్రదర్శించింది. ఢిల్లీ ఎక్స్ షోరూమ్‌లో దీని ధర రూ.4.99 లక్షల నుండి రూ.7.96 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఇది ఆరు రంగుల్లో 12 రకాల వేరియంట్లలో లభించనుంది. దీనికి సంబంధించిన బుకింగ్ ఈ ఏడాది



జనవరిలోనే ప్రారంభమయింది. అయితే ఇది పూర్తిస్థాయిలో మార్కెట్లోకి అందుబాటులోకి రావడానికి మరో 6-8 వారాల సమయం పట్టవచ్చని అంచనా. ఈ కారు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో పాటు పెట్రోల్, డీజిల్ రెండు వేరియంట్లలోనూ లభించనుంది. కాగా, స్విఫ్ట్ తొలిసారిగా 2005లో భారత మార్కెట్‌లోకి అడుగు పెట్టింది. ఇప్పటివరకు 18 లక్షల యూనిట్లు విక్రయమయ్యాయి. భారత్‌లో విక్రయమవుతున్న ఐదు ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల కార్లలో స్విఫ్ట్ కూడా ఒకటి కావడం గమనార్హం.

యమహా నుంచి కొత్త బైక్: అధునాతన ఫీచర్లయిన వీవీఏ, ఏఅండ్ఎస్ క్లచ్‌తో కూడిన యమహా సరికొత్త బైక్ ఆర్ డీఎస్ఏ - వైజడ్ఎఫ్ ఆర్15 వర్షన్ 3.0 కూడా ఆటో షోలో విడుదలైంది. 155 సీసీ, లిక్విడ్ కూల్ 4 స్ట్రోక్ ఇంజన్, ఫ్యూయల్ ఇంజెక్టెడ్ ఇగ్నిషన్ దీని ప్రత్యేకతలని, 8,500ఆర్‌పీఎం శక్తితో ఇది నడుస్తుందని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాయ్ కురియన్ వెల్లడించారు.

ఒకసారి చార్జింగ్‌తో 270 కి.మీ. వెళ్లే రెనెగేడ్ థోర్: ఒకే ఒక్కసారి చార్జింగ్ చేస్తే, 270 కిలోమీటర్లు ప్రయాణించే సరికొత్త బైక్‌ను యూఎమ్ ఆవిష్కరించింది. 5 స్పీడ్ ట్రాన్స్‌మిషన్, హైడ్రాలిక్ క్లచ్ ఈ బైక్ ప్రత్యేకతలని యూఎమ్ఎల్ సీఈఓ రాజీవ్ మిశ్రా ఆటో షోలో వెల్లడించారు. దీని ఖరీదు రూ. 4.9 లక్షల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

టయోటా నుంచి ల్యాండ్ క్రూయిజర్: సరికొత్త ల్యాండ్ క్రూయిజర్ ప్రాడోను ఆటో ఎక్స్‌పోలో టయోటా ఆవిష్కరించింది. కొత్త



స్టయిలింగ్‌తో పాటు కస్టమర్ల నుంచి అందుకున్న ఫీడ్ బ్యాక్ మేరకు ఈ వాహనాన్ని తయారు చేశామని, ముందు, వెనుక బంపర్ల, పుడిల్ ల్యాంప్, అలాయ్ వీల్స్ దీని ప్రత్యేకతలని పేర్కొంది. కస్టమర్ల సేఫ్టీ కోసం యాంటీ బ్రేక్ లాక్ సిస్టమ్, 7 ఎయిర్ బ్యాగ్‌లు, వెహికిల్ స్టెబిలిటీ కంట్రోల్ తదితరాలను ఏర్పాటు చేశామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ రాజా వెల్లడించారు.

ఎలక్ట్రిక్ స్కూటర్ మోడల్ ఫ్లో ఆవిష్కరణ: ఎలక్ట్రిక్ వాహనాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుండడంతో కంపెనీల నుంచి



ఈ తరహా ఆవిష్కరణలు ఒక్కొక్కటిగా వస్తున్నాయి. ఆటో ఎక్స్ పో 2018లో ట్వెంటీ టు మోటార్స్ అనే స్టార్టప్ సంస్థ ఫ్లో పేరుతో ఓ ఎలక్ట్రిక్ స్కూటర్ ను ఈ రోజు ఆవిష్కరించింది. దీని ధర రూ.74,740. మూడేళ్లలో 2 లక్షల వాహనాలను అమ్మాలనుకుంటోంది. హర్యానాలోని తయారీ యూనిట్ లో వాహనాలను తయారు చేయనున్నట్టు కంపెనీ తెలిపింది. రోజుకు 300 వాహనాల తయారీతో కార్యకలాపాలు ఆరంభించనున్నామని కంపెనీ సీఈవో ప్రవీణ్ ఖర్బ్ ప్రకటించారు. ఈ స్కూటర్ లో జియో ఫెన్సింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. నిర్ణీత సరిహద్దులు దాటి స్కూటర్ బయటకు వెళ్లిందంటే అలర్ట్ చేస్తుంది. అంటే ఎవరైనా స్కూటర్ ను తస్కరించి తీసుకెళితుంటే అప్రమత్తం చేస్తుంది. ఒక్కసారి రీచార్జ్ చేసుకుంటే 80 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. దీని గరిష్ట వేగం 60 కిలోమీటర్లు. వాహనాలకు ముందస్తు బుకింగ్ లు నేటి నుంచి ప్రారంభం కాగా, ఏప్రిల్ నుంచి డెలివరీ చేయనున్నట్టు కంపెనీ తెలిపింది.

భారత తొలి ఎలక్ట్రిక్ సూపర్ బైక్: భారత తొలి ఎలక్ట్రిక్ సూపర్ బైక్ ఆటో ఎక్స్‌పో-2018 ప్రదర్శనకు వచ్చింది. బెంగుళూరుకు చెందిన స్టార్టప్ ఎమ్‌ఫ్లక్స్ మోటార్స్ ఎమ్‌ఫ్లక్స్ వన్ బైక్‌ను ప్రదర్శించింది. స్వదేశీ సాంకేతికతతో రూపొందిన తొలి ఎలక్ట్రిక్ సూపర్ బైక్ ఎమ్‌ఫ్లక్సే. గరిష్టంగా గంటకు 200 కిలోమీటర్ల గరిష్ఠ వేగాన్ని ఈ బైక్ అందుకోగలదు. అతి త్వరలోనే ఈ బైక్ మార్కెట్‌లోకి రానుంది. ఈ ఏడాది జులై నుంచి ప్రీ ఆర్డర్లు మొదలుకానున్నాయి. 2019 ఏప్రిల్ నుంచి బైక్స్‌ను



కొనుగోలుదారులకు అందజేస్తారు. అయితే, ఎమ్‌ఫ్లక్స్ వన్ బైక్ ధర కాస్త ఎక్కువగానే ఉంటుందని సమాచారం. దాదావు రూ.5.5లక్షల నుంచి రూ. 6లక్షల వరకూ దీని ఖరీదు ఉండనుందని మార్కెట్ వర్గాల టాక్. బైక్‌లను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే అమ్మనున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

వరుస నష్టాల తరువాత లాభాలు

● 330 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ 100 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● వెల్లువెత్తిన ఈక్విటీల కొనుగోళ్లు

ముంబై: వరుసగా ఏడు రోజుల పాటు కొనసాగిన స్టాక్ మార్కెట్ల పతనానికి ఈ రోజు బ్రేక్ పడింది. ఎట్టకేలకు సెన్సెక్స్, నిఫ్టీలు ఈ రోజు లాభాలను నమోదు చేశాయి. ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మినహా హెల్త్ కేర్, రియాల్టీ, ఫార్మా తదితర సూచీలన్నీ గ్రీన్ లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 330 పాయింట్ల లాభంతో 34,413కు పెరిగింది. నిఫ్టీ



100 పాయింట్లు పెరిగి 10,577 వద్ద క్లోజ్ అయింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (10.72%), డెన్ నెట్ వర్క్స్ లిమిటెడ్ (8.75%), జీహెచ్‌సీఎల్ (8.51%), సిప్లా (7.83), భారత్ ఫోర్జ్ (7.73) తదితర కంపెనీలుండగా, హెక్సావేర్ టెక్నాలజీస్ (-5.07%), వక్రాంజీ లిమిటెడ్ (-4.99%), స్వాన్ ఎనర్జీ లిమిటెడ్ (-4.47%), జుబిలెంట్ లైఫ్ సైన్సెస్ (-3.79%), యుఫ్లెక్స్ (-3.61%) తదితర కంపెనీలు నష్టపోయాయి.



న్యూఢిల్లీలో జరుగుతున్న మోటార్ షో 2018లో 'డీసీ టీసీఏ'ను ఆవిష్కరిస్తున్న బాలీవుడ్ నటి సోనాక్షీ సిన్హా

డ్రైవింగ్ లైసెన్స్‌లకూ ఆధార్‌తో లింక్



● నకిలీ కార్డులను ఏరివేసే ఆలోచనతో కేంద్రం ● సాఫ్ట్ వేర్ ను రూపొందిస్తున్న కేంద్రం ● ఏక కాలంలో అన్ని రాష్ట్రాల్లో అమలు ● సుప్రీంకోర్టుకు తెలిపిన కమిటీ

న్యూఢిల్లీ: ఆధార్ తో ప్రస్తుతమున్న డ్రైవింగ్ లైసెన్స్ లను అనుసంధానించడం ద్వారా నకిలీ కార్డులను ఏరివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టింది. ఇందుకోసం ఏక కాలంలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఉద్దేశించిన సాఫ్ట్ వేర్ ను రూపొందిస్తున్నట్టు సుప్రీంకోర్టుకు ఓ కమిటీ తెలిపింది. ఈ సాఫ్ట్ వేర్ అమలు చేస్తే నకిలీ లైసెన్స్ లేదా డూప్లికేట్ లైసెన్స్ పొందేందుకు అవకాశం ఉండదని వివరించింది. ఆధార్ చెల్లుబాటుపై దాఖలైన పలు పిటిషన్లను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతపై సూచనల కోసం సుప్రీంకోర్టు నియమించిన కమిటీయే నకిలీ లైసెన్స్ ల ఏరివేతకు ఆధార్ ను వినియోగించనున్నట్టు తెలియజేయడం గమనార్హం.

27 శాతం పెరిగిన హెరిటేజ్ ఫుడ్స్ ఆదాయం



హైదరాబాద్: డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికంలో హెరిటేజ్ ఫుడ్స్ ఆదాయం 26.94 శాతం పెరిగింది. మూడో త్రైమాసికంలో నికరలాభం కన్సాలిడేటెడ్ విధానంలో రూ. 456 కోట్ల నుంచి రూ. 578 కోట్లకు పెరిగాయని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుల అనంతరం నికర లాభం రూ. 16.71 కోటట్లకు చేరిందని అన్నారు. ఈ ఫలితాలు తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నాయని, అంచనాలకు తగ్గట్టుగానే ఆదాయం పెరుగుతోందని తెలిపారు.

హ్యుందాయ్ 'స్వచ్ఛ క్యాన్'

న్యూఢిల్లీ: తాము నిర్వహిస్తున్న కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ క్యాన్ పేరిట స్వచ్ఛ భారత్ అభియాన్‌కు మద్దతుగా ఓ ప్రచారాన్ని నిర్వహించనున్నట్టు హ్యుందాయ్ ప్రకటించింది. జాతీయ స్థాయిలో పరిశుభ్రతకు తాము పెద్దపీట వేస్తున్నామని సంస్థ ఎండీ వైకే కూ వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రతి హ్యుందాయ్ కారులో పోర్టబుల్ బిన్‌ను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. కాగా, హ్యుందాయ్ ప్రారంభించిన ఈ ప్రచారాన్ని తాను స్వాగతిస్తున్నట్టు బాలీవుడ్ హీరో షారూక్ ఖాన్ వెల్లడించారు.

విజయవాడ టు కడప ట్రూజెట్ విమానం

● ప్రారంభ ఆఫర్‌గా టికెట్ రూ. 798కే ● మార్చి 1 నుంచి సేవలు ● వెల్లడించిన ట్రూజెట్ సంస్థ



హైదరాబాద్: విజయవాడ నుంచి కడపకు నేరుగా విమానాలను నడపాలని ట్రూ జెట్ నిర్ణయించింది. ఈ మేరకు మార్చి 1వ తేదీ నుంచి కొత్త సర్వీసులను ప్రారంభిస్తున్నామని ప్రారంభ ఆఫర్ గా రూ. 798కే విమాన ప్రయాణం చేయవచ్చని తెలిపింది. ప్రతి రోజూ ఉదయం 8.05 గంటలకు విజయవాడలో బయలుదేరే విమానం కడపకు 9.10కి చేరుతుందని, తిరిగి 9.40కి కడప నుంచి టేకాఫ్ అయి, విజయవాడకు 10.45కు వస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. తాము ఇప్పటికే కడప నుంచి హైదరాబాద్, చెన్నైలకు విమానాలు నడువుతున్నామని గుర్తు చేసిన సంస్థ, ఇప్పుడు విజయవాడకూ ప్రారంభించామని పేర్కొంది. చిన్న పట్టణాలకు కూడా విమానయానాన్ని దగ్గర చేయాలన్న కేంద్రం ఆలోచనకు అనుగుణంగా తమ సర్వీసులను పెంచుకుంటూ వెళుతున్నామని తెలిపింది.

రూ.500కే 4జీ స్మార్ట్ ఫోన్

న్యూఢిల్లీ: టెలికం మార్కెట్ సామాన్యుని కాళ్ల ముందుకు వచ్చేస్తోంది. కేవలం రూ.500కే 4జీ స్మార్ట్ ఫోన్ ను అందించే ప్రయత్నాలను భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఇండియా, ఐడియా సెల్యులర్ మొదలు పెట్టాయి. వీలైతే రూ.500 లోపులోనే 4జీ స్మార్ట్ ఫోన్ అందించే విషయమై ఫోన్ల తయారీ సంస్థలతో టెలికం ఆపరేటర్లు సంప్రదింపులు జరువుతున్నారు. ఇదే సాధ్యమైతే ఇక ఫీచర్ ఫోన్ శకం ముగిసిపోయినట్టుగానే భావించాలి. చౌక 4జీ స్మార్ట్ ఫోన్ తో పాటు, డేటా, వాయిస్ కాల్స్ తో కూడిన ప్లాన్ ను నెలకు రూ.60-70కే అందించే ఆలోచనతో కంపెనీలు ఉన్నాయి. ఉన్నట్టుండి టెలికం కంపెనీలకు ఈ ఆలోచన వచ్చిందేంటన్న సందేహం రాక మానదు. దీనంతటికీ కారణం రిలయన్స్ జియోనే. ఫీచర్ ఫోన్ లో కేవలం రూ.49కే అన్ లిమిటెడ్ కాల్స్, డేటాతో కూడిన ప్లాన్ ను జియో ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రస్తుత టెలికం కంపెనీలకు భయం పట్టుకుంది. పెద్ద ఎత్తున కస్టమర్లు జియో వైపు వెళతారేమోనన్న ఆందోళనతో కస్టమర్లను కోల్పోకుండా నూతన వ్యూహాలకు పథక రచన చేస్తున్నాయి. భాగస్వామ్యంతో చౌక స్మార్ట్ ఫోన్లు అందించే ప్రయత్నాలను మొదలు పెట్టాం. దీంతో స్మార్ట్ ఫోన్లు మరింత చౌకగా మారనున్నాయి అని ఒక టెలికం కంపెనీ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. స్మార్ట్ ఫోన్ల ధరలను ఫీచర్ ఫోన్ల ధరలకే అందించే ఉద్దేశంతో ఉన్నట్టు మరో కంపెనీ ఉద్యోగి తెలిపారు.

హైక్, ఎయిర్ టెల్ భాగస్వామ్యం

● చౌక ఫోన్లలో టోటల్ సేవలు ● ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోయినా మెస్సేజింగ్, న్యూస్ ● ఇన్ బిల్ట్ గా టోటల్ ● ఎయిర్ టెల్ చందాదారులకు అందుబాటులోకి



న్యూఢిల్లీ: మెస్సేజింగ్ సేవల సంస్థ హైక్, ఎయిర్ టెల్ జట్టుకట్టాయి. ఎయిర్ టైల్ తన చందాదారులకు అందించే చౌక స్మార్ట్ ఫోన్లలో ఇక మీదట హైక్ కు చెందిన టోటల్ ఇన్ బిల్ట్ గా ఉంటుంది. మేరా పెహలా స్మార్ట్ ఫోన్ కార్యక్రమంలో భాగంగా ఈ ఒప్పందం చేసుకున్నాయి. హైక్ కు చెందిన టోటల్ అనేది ఆండ్రాయిడ్ కస్టమైజ్డ్ ఓఎస్ సర్వీస్. దీని ద్వారా హైక్ మెస్సెంజర్, ఇతర సేవలను ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోయినా పొందేందుకు వీలు కలుగుతుంది. వార్తలు, రీచార్జ్, వ్యాలెట్, హోరోస్కోప్, క్రికెట్ స్కోరు, రైళ్ల సమాచారం కూడా పొందొచ్చు. రూ.1 నుంచే డేటా ప్యాక్ ల ను టోటల్ నుంచి కొనుగోలు చేసుకోవచ్చు. మేరా పెహలా స్మార్ట్ ఫోన్ అన్నది తక్కువ ధరకే స్మార్ట్ ఫోన్ అందించేందుకు, స్మార్ట్ ఫోన్ల విస్తరణకు ఎయిర్ టెల్ చేపట్టిన పథకం.

క్వాడ్రియల్ క్యాపిటల్ నుంచి స్ట్రాండ్ లైఫ్‌కు పెట్టుబడులు

బెంగళూరు: ఆసియాలో ఆరోగ్య సంస్థల్లో పెట్టుబడులు పెడుతున్న క్వాడ్రియల్ క్యాపిటల్ నుంచి తమ సంస్థకు పెట్టుబడులు అందాయని స్ట్రాండ్ లైఫ్ ప్రకటించింది. ఈ విషయాన్ని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ హరిహరన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పెట్టుబడులతో సంస్థను మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళతామని ఆయన అన్నారు. ఇండియాలో విస్తరిస్తున్న స్ట్రాండ్ లైఫ్‌లో ఇన్వెస్ట్ చేయడం తమకు లాభాలను కలిగిస్తుందని భావిస్తున్నట్టు క్వాడ్రియల్ కాపిటల్ మేనేజింగ్ పార్టనర్ అమిత్ వర్మ తెలిపారు.

భారత మార్కెట్లో టాబ్లెట్స్ కొత్త ప్రొడక్టులు

హైదరాబాద్: ప్రోబయోటిక్ ప్రోడక్టును అందిస్తున్న టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్, భారత మార్కెట్లో 'రెస్క్యూనేట్' పేరిట సరికొత్త ఉత్పత్తిని విడుదల చేసింది. జపాన్ కేంద్రంగా పనిచేస్తున్న మెరినాగా మాల్క్ ఇండస్ట్రీ కంపెనీ తయారు చేసిన బైఫైడొ బ్యాక్టీరియమ్ నుంచి దీన్ని తయారు చేసినట్టు సంస్థ ప్రకటించింది. ఏళ్ల తరబడి పరిశోధనల అనంతరం శిశువుల్లో రోగనిరోధక శక్తి అభివృద్ధి చేసేందుకు ఇది తోడ్పడుతుందని వెల్లడించింది. టాబ్లెట్స్ సంస్థ ఇప్పటికే కడుపు, జననేంద్రియాలు, దంత, జీర్ణకోశ వ్యాధుల సంబంధిత ఔషధాలను మార్కెటింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

అమెరికన్లను బెదరించిన పుణె బోగస్ కాల్‌సెంటర్‌పై పోలీసుల దాడి

● ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు ● 500 నుంచి 1000 డాలర్లు చెల్లించాలంటూ బ్లాక్‌మెయిల్ ● కేసు దర్యాప్తుకు అమెరికా సంస్థల సహకారం ● మరో రెండు బోగస్ కాల్ సెంటర్ల గుర్తింపు

న్యూఢిల్లీ: పన్ను ఎగవేతకు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని సుమారు 11 వేల మందికి పైగా అమెరికా పౌరులను బెదిరించి మోసానికి పాల్పడినట్లు అనుమానించిన పుణెలోని ఓ బోగస్ కాల్‌సెంటర్‌పై స్థానిక పోలీసులు దాడులు చేశారు. ముగ్గురు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తుకు పుణె పోలీసు విభాగానికి చెందిన ఆర్థిక, సైబర్ నేరాల విభాగానికి అమెరికా ప్రభుత్వ ఇంటర్నల్ రెవిన్యూ సర్వీసెస్ (ఐఆర్ఎస్), ఫెడరల్ ట్రేడ్ కమీషన్ (ఎఫ్‌టిసి) తమ వంతు సహకారాన్ని అందించాయి.

దాడుల సందర్భంగా, దేశంలో మరో రెండు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇలాంటి రెండు కాల్ సెంటర్ల వివరాలను కూడా సేకరించామని పోలీసులు తెలిపారు. అయితే అవి ఎక్కడ ఉన్నాయి? వాటిని నడిపిస్తున్న వ్యక్తులెవరనే వివరాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు కొనసాగుతోందని



వారు చెప్పారు. మొత్తం ఈ మూడు కేసుల పురోగతిని అమెరికా సంస్థలు పర్యవేక్షిస్తున్నాయి.

అమెరికన్ల నుండి ఈ బోగస్ కాల్ సెంటర్ మోసపూరితంగా ఎంత మొత్తాన్ని వసూలు చేసిందనే విషయంతో పాటు అరెస్టయిన ముగ్గురి బ్యాంకు ఖాతాలను కూడా పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు గురించి డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ హిరిమత్ మాట్లాడుతూ... ఈ కేసుల దర్యాప్తుకు అమెరికాకి చెందిన ఐఆర్ఎస్, ఎఫ్‌టిసిలు తమ వంతు సహకారాన్ని అందివ్వడానికి నిర్ణయించుకున్నాయని ఆయన చెప్పారు. అమెరికన్ పౌరులను బెదిరించడానికి నిందితులు ఆ దేశంలోని కొన్ని సంస్థల పేర్లను వాడినట్లు ఆయన తెలిపారు. పన్నులు ఎగవేసిన కేసులో ఐఆర్ఎస్ చేతికి దొరికితే కఠిన శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నిందితులు అమెరికన్లను బెదిరించడంతో పాటు వారిని 500 డాలర్ల నుండి వెయ్యి డాలర్ల వరకు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని ఆయన చెప్పారు.

ఖేలో ఇండియాకు అక్షయ్ మద్దతు



న్యూఢిల్లీ: భారత క్రీడాభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని చెబుతూ బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్, స్టార్ ఇండియా ప్రారంభించిన ఖేలో ఇండియా ప్రచారానికి మద్దతు పలికారు. ఇండియాలోని యువత తమలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలని పిలుపునిచ్చిన ఆయన క్రీడల్లో భాగస్వామ్యం పెరగాలని అభిలషించారు. తొలిసారిగా తాను ఓ క్రీడా సంస్థకు భాగస్వామిని అయ్యానని చెప్పిన ఆయన, స్టార్ ఇండియాతో భాగస్వామ్యం కావడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని తెలిపారు.

ఎట్టకేలకు కేవీపీకి మాట్లాడే అవకాశం ఇచ్చిన వెంకయ్య నాయుడు



న్యూఢిల్లీ : గడచిన నాలుగు రోజులుగా ఏపీకి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ తరపున ఒంటరి పోరు చేస్తున్న ఎంపీ కేవీపీ రామచంద్ర రావుకు ఎట్టకేలకు రాజ్యసభలో మాట్లాడే అవకాశాన్ని చైర్మన్ వెంకయ్య నాయుడు ఇచ్చారు. బుధవారం తనకు కాంగ్రెస్ సభ్యులెవరూ మద్దతు పలకలేదన్న మనస్తాపంతో సభను వీడిన కేవీపీ గురువారం కూడా ప్లకార్డు పట్టుకుని వెల్‌లో నిలబడగా, మీ స్థానంలోకి వెళ్లి కూర్చుంటే మాట్లాడే అవకాశం ఇస్తానని వెంకయ్య చెప్పడంతో కేవీపీ అంగీకరించారు. సమస్య పరిష్కారానికి మార్గం మాత్రమే చెప్పాలని, ప్రసంగించేందుకు తాను అనుమతించనని వెంకయ్య చెప్పగా, ఆంధ్ర ప్రదేశ్ యువత ఎంతో ఆగ్రహంతో ఉన్నారని, వారందరి తరఫునా తాను మాట్లాడుతున్నానని, తనకు ఎంత సమయం ఇస్తారో చెప్పాలని కేవీపీ అడిగారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన స్థానంలో ఉన్న చైర్మన్ తన మాటలను వినాలని కోరారు. బీజేపీ తక్షణమే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని సభ సాక్షిగా హామీ ఇవ్వాలని కోరారు.

మనం ఇక్కడ కూర్చుని ప్రజా సమస్యలను ఏమి పరిష్కరిస్తున్నామని ప్రశ్నించారు. వెంటనే విభజన చట్టంలోని హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో బంద్ సంపూర్ణం

- ఎక్కడిక్కడ నిలిచిపోయిన రవాణా వ్యవస్థ
- స్తంభించిన జనజీవనం
- ఏపీలో పరిపూర్ణంగా బంద్
- హెూదా కోసం ప్లకార్డ్‌తో ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి శిద్దా
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన వేలాది ఆర్టీసీ బస్సులు
- మూతపడ్డ విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు
- పలుచోట్ల ఆందోళనకారులను అరెస్టు చేసిన పోలీసులు



(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాలు గురువారం చేపట్టిన రాష్ట్రబంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొంటున్నాయి. బంద్ కారణంగా వైకాపా అధినేత వైఎస్ జగన్ తన పాదయాత్రకు విరామం ప్రకటించారు. బంద్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలు పోలీసు శాఖను ఆదేశించింది.

శ్రీకాకుళం జిల్లాలో : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాకి నిరసనగా శ్రీకాకుళంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. జిల్లాలో తెల్లవారుజాము నుంచే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆర్టీసీ డిపోలతో పాటు ప్రధాన కూడళ్లలో మోహరించారు. శ్రీకాకుళం రెండు ఆర్టీసీ డిపోలతో పాటు పలాస, టెక్కలి, పాలకొండ డిపోల నుంచి దగ్గర ప్రాంతాలకు తప్ప దూరప్రాంతాలకు బస్సులు వెళ్లడం లేదు. అలాగే సుదీరె ప్రాంతాల నుంచి రాత్రి బయలుదేరిన బస్సులు డిపోలకు చేరుకుంటున్నాయి. శ్రీకాకుళం బస్‌స్టేషన్ వద్దకు వచ్చిన జర్నలిస్టు సంఘాల నాయకులను పోలీసులు అక్కడ నుంచి తరలించారు. అలాగే డే అండ్గ కూడలికి వచ్చిన వామపక్షాల నేతలతో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విశాఖపట్నం వెళ్లేందుకు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక బస్సు వేసి పంపించారు.

విజయనగరం జిల్లాలో...

వామపక్షాలు చేపట్టిన రాష్ట్ర బంద్ విజయనగరం జిల్లాలో కొనసాగుతోంది. వేకువజాము నుంచే వామపక్షాలతో పాటు వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు బైఠాయించి నిరసనలు తెలిపారు. విజయనగరంలో వామపక్షాలతో కలసి వైసీపీ నాయకుడు చిన్నసీను బంద్‌లో పాల్గొన్నారు. సాలూరులో అఖిలపక్షం ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేపట్టింది. పార్వతీపురంలో అఖిలపక్షం నాయకులు ఆర్టీసీ డిపో కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. బంద్‌ను పురస్కరించుకొని.. జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. దీంతో నాలుగు డిపోల పరిధిలో 349 ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సర్వీసులను డిపోలకు పంపుతున్నారు. వామపక్షాల రాష్ట్ర బంద్ పిలుపు మేరకు ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి.

విశాఖ జిల్లాలో...

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ విశాఖ నగరంలో ప్రశాంతంగా కొనసాగుతుంది. ఉదయం నుంచి వివిధ రైళ్ళలో విశాఖ చేరుకున్న ప్రయాణికులు బస్సులు లేక తమ ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఆందోళనకారులు రైల్వేస్టేషన్‌కు వస్తారన్న సమాచారంతో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది భారీగా మోహరించారు. విశాఖ మన్యం పాడేరులోనూ బంద్ జరుగుతోంది. వేకువజాము నుంచే రద్దీగా ఉండే రహదారులు ఒక్కసారే బోసిబోయాయి.పాడేరులో ఉదయానే తెరిచే కాకా హోటళ్లు మూతబడ్డాయి. తెల్లవారి నుంచి పాడేరులో సీఐ, ఎస్సైలు సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి ఆందోళనలు జరగకుండా పాడేరు కాంప్లెక్స్ వద్ద సీపీఎం జిల్లా కార్యదర్శి శంకరరావు, మరో కార్యకర్తను పోలీసులు జీపులో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆర్టీసీ బస్‌లు డిపోకే పరిమితం కావడంతో కాంప్లెక్స్ పరిసరాలు బోసిబోయాయి. పాడేరు మండలం గుత్తులపుట్టు, జి.మాడుగుల మండలం మద్దిగరువు సంత వ్యాపారస్తులు, రైతులు వాహనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో...

వామపక్షాల రాష్ట్ర బంద్ ప్రభావం తూర్పుగోదావరి జిల్లాలో స్పష్టంగా కుపిస్తోంది. తొమ్మిది డిపోల్లో 868 బస్సులు డిపోల్లోనే నిలిచిపోయాయి. ఆర్టీసీ సిబ్బంది కూడా బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. రాజమహేంద్రవరం, కాకినాడ, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలు, రావులపాలెం, గోకవరం, ఏలేశ్వరం డిపోల నుంచి బస్సులు కదలకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థలు సెలవులు ప్రకటించాయి. బ్యాంకులు, వ్యాపార వాణిజ్య సంస్థలు తెరుచుకోలేదు. అన్ని రాజకీయ పక్షాలు బంద్‌కు మద్దతు తెలపడంతో రాజమహేంద్రవరం, కాకినాడ సహా అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో బంద్ ప్రభావం పడింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో...

పశ్చిమగోదావరి జిల్లాలో అఖిలపక్షం ఆధ్యర్యంలో జిల్లావ్యాప్తంగా బంద్ చేపట్టారు. తెల్లవారుజామునుంచే ఆందోళనకారులు ఆర్టీసీ బస్ డిపోల వద్దకు చేరుకొని నిరసన చేపట్టారు. ఏలూరు ఆర్టీసీ డిపో వద్ద ఆందోళనకారులు నిరసన చేపట్టారు. రాష్ట్రానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. భారీస్థాయిలో కార్యకర్తలు చేరుకుటున్న సమయంలో వారి పోలీసులు అడ్డుకొన్నారు. ఆర్టీసీ డిపో లోనికి వెళ్లేందుకు ప్రయత్నించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. సీపీఐ, సీపీఎంకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలించారు. బంద్ కారణంగా జిల్లాలో ఏడు ఆర్టీసీ బస్ డిపోల్లోనూ బస్సులు నిలిపివేశారు. 600 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. భీమవరం, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, తణుకు, నర్సాపురం, పాలకొల్లు తదితర ప్రధాన ప్రాంతాల్లోనూ ఆర్టీసీ బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి.

కష్ణాజిల్లాలో...

విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్గ వద్దకు తెల్లవారుజాము 5 గంటలకు వామపక్ష కార్యకర్తలు చేరుకు నిరసన చేపట్టారు. దీంతో ఆర్టీసీ అధికారులు ముందు జాగ్రత్తగా బస్సులను నిలిపివేశారు. కష్ణా జిల్లాలోని 14 డిపోల పరిధిలో 1350 బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్గ సైతం బస్సుల రాకపోకలు లేకపోవడంతో బోసిపోయింది. పి.ఎన్.బి.ఎస్ వద్ద ఆందోళన నిర్వహించిన వామపక్షాలు కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుబట్టాయి. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడంతో పాటు బడ్జెట్లో ఏపీకి నిధులు కేటాయించాలు డిమాండ్గ చేశాయి. నూజివీడులోనూ బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం బస్టాండ్గ నుంచి బస్సులు బయటకు రాకుండా వామపక్ష నేతలు అడ్డంగా కూర్చున్నారు. నూజివీడు పట్టణంలో 60 శాతం మంది ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గుడివాడ ఆర్టీసీ డిపో వద్ద ఉదయం 5 గంటల నుంచి సీపీఎం, సీపీఐ కాంగ్రెస్, వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయాలు డిమాండ్గ చేశారు. వీరి ఆందోళనతో గుడివాడ డిపో నుంచి బయటకు వెళ్లే 128 బస్సులు నిలిపివేశారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. వ్యాపార వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి.

గుంటూరు జిల్లాలో...

గుంటూరులో వామపక్షాలు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న బంద్ ప్రశాంతంగా సాగుతోంది. ఉదయం నుంచే బస్టాండ్గ వద్ద బైఠాయించిన విపక్ష నేతలు, కార్యకర్తలు బస్సులు డిపోల నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో గుంటూరు రీజియన్‌లో వెయ్యికి పైగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. కేంద్రం వైఖరి నిరసిస్తూ సీపీఐ, సీపీఎం నేతలు ఆందోళనకు పిలుపువ్వగా వైసీపీ. కాంగ్రెస్ పార్టీ నేతలు మద్దతు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. బంద్‌కు సంఘీభావంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. రాష్ట్రానికి న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వామపక్ష నేతలు స్పష్టం చేశారు.

లోక్ సభ ఉద్యోగులపై పడిన టీడీపీ ఎంపీలు

వారికి దూరం జరగాలని సుమిత్ర వార్నింగ్

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ వరుసగా నాలుగవ రోజు గురువారం కూడా తెలుగు దేశం పార్టీ ఎంపీలు లోక్ సభలో వెల్‌లోకి దూసుకుపోయి నినాదాలు చేస్తున్న వేళ, స్పీకర్ చైర్ ముందు కూర్చుని ఉండే ఉద్యోగులు కాస్తంత ఇబ్బంది పడుతుండగా, చైర్‌లో ఉన్న సుమిత్రా మహాజన్ కల్పించుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. 'నేను మీ అందరినీ ఒకటే కోరుతున్నాను. దయచేసి మన లోక్ సభ ఉద్యోగుల గురించి ఆలోచించండి. వారికి దూరంగా జరగండి. వారు మీ కోసమే పని చేస్తున్నారు. వారికేమైనా జరిగితే మంచిది కాదు. అందువల్ల వారికి దూరం జరగండి' అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఎంపీలు ఉద్యోగులకు దగ్గరగా వచ్చి, వారిపై పడుతున్నారని, ఇది సరి కాదని అన్నారు. నిరసనలు విరమించి ఎవరి స్థానాల్లో వారు కూర్చోవాలని ఆమె కోరినా టీడీపీ ఎంపీలు వినే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో తనకు మిగిలిన ఆప్షన్ ఒకటేనని, చర్యలకు సిఫార్సు చేస్తానని కూడా హెచ్చరించారు. సభను 10 నిమిషాలు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కాగా, రాజ్య సభలోనూ టీడీపీ, వైసీపీ ఎంపీలు నిరసన తెలుపుతుంటే సభను చైర్మన్ మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు.

'నాకింకే సందేహమూ లేదు... ఇక నా బాస్ కూడా రాహుల్ గాంధీయే'



న్యూఢిల్లీ : గడచిన 19 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా తన కనుసన్నల్లో పార్టీని నడిపించిన సోనియా గాంధీ ఇటీవలే ఆ బాధ్యతలను స్వీకరించిన తన కుమారుడు రాహుల్ గాంధీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తనకు రాహుల్ గాంధీయే బాస్ అని ఆమె అన్నారు. 'నా బాస్ కూడా రాహుల్ గాంధీయే. ఇందులో ఎటువంటి సందేహమూ లేదు. మీరంతా ఆయనతో కలసి నడుస్తారని నాకు తెలుసు. నాపై చూపించిన నమ్మకాన్ని, విశ్వాసాన్నే రాహుల్ పైనా చూపుతారని అనుకుంటున్నా' అని కాంగ్రెస్ ఎంపీలతో పార్లమెంట్‌లో సమావేశమైన సోనియా వ్యాఖ్యానించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారాన్ని అందుకుంటుందన్న విశ్వాసం తనకు ఉందని ఆమె చెప్పారు. కాగా, తన 71 ఏళ్ల వయసులో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను గత సంవత్సరం చివర్లో రాహుల్ గాంధీకి సోనియా అప్పగించిన సంగతి తెలిసిందే.

'ప్రతిపక్షం డ్రామాలాడుతోంది'

గుంటూరు,సూర్యబ్యూరో: పార్లమెంటులో టీడీపీ ఎంపీల ఆందోళనకు మద్దతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి నక్కా ఆనంద్‌బాబు నిరసనకు దిగారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రం ఏపీకి తక్షణమే విభజన హామీలను అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఏపీ విషయంలో కేంద్ర వైఖరిపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము పోరాడుతుంటే.. ప్రతిపక్షం డ్రామాలాడుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని మంత్రి ఆనంద్‌బాబు స్పష్టం చేశారు.

'దళితుల సంక్షేమానికి టీడీపీ కృషి'


అమరావతి,సూర్యబ్యూరో: దళితుల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధి సంకల్పం దళిత తేజం– టీడీపీ కార్యాచరణతో సాకారం కానుందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ పేర్కొన్నారు. గురువారం మంత్రి జవహర్ మాట్లాడుతూ దళితుల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ నవ్యాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ 20 వరకు దళితతేజం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి దళిత పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమ లు చేసి అగ్రవర్ణాలతో సమానంగా అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఉప ప్రణాళిక నిధులను నూరుశాతం సక్రమ వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొవ్వూరు నియజకవర్గ పరిధిలో నిర్దేశించిన పనులను దళితులే చేపట్టేలా చూశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానం అమలవుతోందన్నారు. స్వయం ఉపాధి పథకం కింద దళితులకు ఆర్థిక భరోసాను ప్రభుత్వం కల్పిస్తోందని, అయితే రాయితీల కోసమే రుణాల కోసం ప్రతిపాదనలు చేయకూడదన్నారు. లక్ష్యం ప్రకారం యూనిట్లను స్థాపించి ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో కనిష్ఠంగా 5 వేల మందితో దళితతేజం ద్వారా దళితులను సంఘటితపరుస్తూ సామాజిక సాధికారత సాధనకు కృషి జరుగుతోందన్నారు. ఏప్రిల్ 20న దళిత సాధికారతను ముఖ్యమంత్రికి జన్మదిన కానుకగా అందించాలన్నారు. దళిత పారిశ్రామిక వాడలు, 2వేలకు పైగా దళిత విద్యార్థులు విద్య, స్వయం ఉపాధిగా ఇన్నోవాలు, హార్వెస్ట ట్రాక్టర్లు దళిత రైతులకు అందించి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుంటోందన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన : అర్ధనగ్నప్రదర్శన

అనపర్తి,సూర్యబ్యూరో: కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను నెరవేర్చాలని అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి డిమాండు చేశారు. గురువారం అనపర్తిలో స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ముందుగా స్థానిక పాత ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అరగుండు, అరమీసం తీయించుకుని వినూత్నంగా కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలిపారు. విభజనలో అన్యాయానికి గురైన ఏపీను కేంద్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేయటం బాధాకరమన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆందోళన చేపడుతున్న టీడీపీ ఎంపీలకు మద్దతుగా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ నేతృత్వంలో స్థానికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో వివక్షత చూపించారని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. సమయం మించిపోలేదని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

ఏపీకి రిక్త హస్తమే



రకాలుగా మోసం చేశారు. ఇప్పుడైనా స్పందించండి. ఏపీకి న్యాయం జరిగేలా చూడాలని కోరారు వాళ్లు. ఏపీ పరిస్థితులపై ఎంపీలను ఆరా తీసిన సోనియా సభలో తప్పకుండా మద్దతు పలుకుతామని చెప్పారు. అధికార పార్టీలో భాగస్వామ్యంగా ఉంటూనే కేంద్ర మంత్రి సుజనా చౌదరి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా మాట్లాడారు. ఏపీకి ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. ఫలితంగా పార్లమెంటులో నాలుగో రోజు ఏపీపై చర్చ జరిగింది. దానికి ముందుగా సుజనా చౌదరితో రాజ్ నాథ్ సింగ్, అమిత్ షాలు మాట్లాడారు. కేంద్ర మంత్రి సుజనా చౌదరి మాట్లాడే సందర్భంలో వైసీపీ నేత విజయసాయిరెడ్డి అడ్డుకునే ప్రయత్నం చేయడం హాట్ టాపికైంది. ఉప్పు నిప్పుగా ఉండే టీడీపీ, కాంగ్రెస్ నేతలు కలిసి మాట్లాడుకోవడం చాలా అరుదు. అలాంటిది ఏకంగా టీడీపీ ఎంపీలతో చాలా సావధానంగా సోనియాగాంధీ మాట్లాడటం, సమస్యపై జరిగే పోరాటానికి మద్దతు పలకడం ఆ పార్టీకి క్రెడిట్ తెచ్చింది. టీడీపీ ఎంపీలు మొత్తంగా సమస్యను హైజాక్ చేస్తున్నారనే చెప్పాలి.

స్పష్టమైన ప్రకటన చెయ్యని జైట్లీ...

ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఆందోళనపై స్పందించిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ మళ్లీ అదే పాత పాట పాడారు. ఏపీకి సాయంపై ఎలాంటి నిర్దిష్ట ప్రకటనా చేయలేదు. గతంలో మాదిరిగానే ఇస్తున్నాం. ఇస్తామంటూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. లోక్‌సభలో ఎంపీలు చేస్తున్న ఆందోళనపై స్పందించిన జైట్లీ ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ఇప్పటికే కొన్ని అమలు చేశామని, మరికొన్ని అమలు దశలో ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు తాము మద్దతిచ్చినా ఏపీ హక్కుల కోసం తాము పోరాడామన్నారు. రాష్ట్రానికి పలు జాతీయ సంస్థలు కేటాయించాము, వాటికి నిధులు ఇస్తున్నాము, ఇంకా ఇస్తాము చెప్పారు. రాజధాని నిర్మాణానికి, వెనుకబడిన జిల్లాలకు కూడా కొన్ని నిధులను కేటాయించామని తెలిపారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా తీసుకుని నిధులు ఇస్తున్నామన్నారు. గత నెలలో నాబార్డ్ ద్వారా నిధులు ఇవ్వాలు ఏపీ సీఎం లేఖ రాస్తే అలానే చేస్తున్నామని తెలిపారు. రెవెన్యూ లోటుకు సంబంధించి ఏపీ అధికారులతో కలిసి లెక్కలు వేస్తున్నాము, రైల్వే జోన్, పెట్రో కారిడార్‌కు సంబంధించి చర్చలు జరుపుతున్నామని వివరించారు. అయితే, తన ప్రసంగంలో ఎక్కడా నిర్దిష్ట ప్రకటన చేయలేదు. అదనపు నిధుల గురించి గానీ, ఈఏపీలపై గానీ స్పష్టత ఇవ్వలేదు. విద్యాసంస్థలు, పోలవరం, రాజధానిపై కచ్చితమైన హామీ ఇవ్వలేదు. దీంతో తెదేపా ఎంపీలు మరోసారి జైట్లీ ప్రసంగాన్ని అడ్డుతగిలారు. ఆ గందరగోళం నడుమ సభ రేపటికి వాయిదా పడింది.

జైట్లీ ప్రసంగంపై ఎంపీల అసంతప్తి...

తమ ఆందోళనలకు కేంద్రం నుంచి ఏదైనా నిర్దిష్ట ప్రకటన వస్తుందు ఆశించిన తెలుగుదేశం ఎంపీలకు నిరాశే ఎదురైంది. గతం మాదరిగా ఏపీకి చేశాం. చేస్తామంటూ జైట్లీ ప్రసంగం సాగడంపై వారు అసంతప్తి వ్యక్తంచేస్తున్నారు. జైట్లీ ప్రసంగం తమను తీవ్ర నిరాశకు గురిచేసిందని వారు పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీ చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు.

మీకు మద్దతు పలుకుతుంటే

మాకు ఏమి ఇచ్చారు?



విషయంలో కాంగ్రెస్ చేసిన తప్పులనే బీజేపీ ఎందుకు చేస్తోందని అన్నారు. ఈ సారి కేంద్ర బడ్జెట్‌ను చూసి రైతులు నిరుత్సాహం చెందారని ఎంపీ కవిత అన్నారు. తొలి బడ్జెట్‌లో రైతుల కోసం కృషి చేస్తామన్నారని అయితే అలా జరగడంలేదని ఎంపీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. 2022 లోపు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని తెలిపారని అయితే ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు నెరుపలేదని ఆమె తెలిపారు. నోట్ల రద్దు, జీఎస్టీకి మద్దుతు ఇచ్చామని, అయితే కేంద్ర తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. దీంతో తెలంగాణ ప్రజలు కేంద్ర బడ్జెట్ కేటాయింపులతో నిరాశ, నిస్పృహలకు లోనయ్యారన్నారు. కానీ కేంద్రం రైతులకు అండగా నిలువలేకపోయిందన్నారు. ఎరువుల ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సబ్సిడీపై రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. కేంద్రం ఆ దిశగా ఆలోచించలేదన్నారు. వ్యాపార రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత.. వ్యవసాయ రంగానికి ఎందుకు ఇవ్వడం లేదని ఆమె ప్రశ్నించారు. సాగునీటి రంగానికి కేంద్రం పెద్దగా నిధులు కేటాయించలేదని కవిత అన్నారు. 1968 నుంచి పెస్టిసైడ్స్ బిల్లు పెండింగ్‌లో ఉందన్నారు. విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీఆర్ఎస్ ఎంపీ కవిత కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఏపీ ఎంపీలకు పూర్తి మద్దతు...

ఏపీ అన్యాయంపై ఆ రాష్ట్ర ఎంపీలు చేస్తున్న ఆందోళనకు కవిత మద్దతు పలికారు. పార్లమెంటులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ ఎంపీల ఆందోళనలకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. అయితే, ప్రభుత్వంలో ఉండి నిరసనలు తెలుపడం సరైన పద్ధతి కాదని ఆమె పరోక్షంగా టీడీపీ ఎంపీలను ఉద్దేశించి పేర్కొన్నారు. కేంద్రం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏపీ కోసం టీడీపీ ఎంపీల డిమాండ్‌లో న్యాయముందన్నారు. సుమారు 10 నిమిషాల పాటు కవిత ఏపీ సమస్యల గురించి మాట్లాడారు. చివరగా జై ఆంధ్రా అంటూ కవిత తన ప్రసంగాన్ని కవిత ముగించారు.

కాగా బుధవారం రోజు టీఆర్ఎస్ ఎంపీ జితేందర్ రెడ్డి పార్లమెంట్‌లో మాట్లాడుతూ..ఏపీ ఎంపీలకు మద్దతిచ్చారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి ఏపీకి చెందిన వైసీపీ, టీడీపీ ఎంపీలు పార్లమెంట్ బయట, లోపల నినాదాలు, ఆందోళనలతో హోరెత్తిస్తున్న సంగతి తెలిసిందే.

రైతులను మోసం చేస్తే కఠినం



చెప్పారు. కొనుగోలు కేంద్రాలను ఇకపై వ్యవసాయ మార్కెట్ యార్డులలోనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గురువారం నాడిక్కడ సెక్రేటేరియట్‌లో మార్కెటింగ్ కార్యకలాపాలు, కందులు, శనగలు, వేరుశెనగ వంటి పంట కొనుగోలు కేంద్రాల అమలు తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి హరీశ్ రావు ఆ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. బహిరంగ మార్కెట్ లో ధరలు తగ్గిన వెంటనే శెన్లు, వేరుశెనగ కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని మంత్రి సూచించారు. మార్కెట్ యార్డుల వెలుపల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయొద్దని అన్నారు.ప్రస్తుతం కందుల కొనుగోలుకై ఇప్పటికే నడుస్తున్న సొసైటీల కొనుగోలు కేంద్రాలను సమీపంలోని మార్కెట్ కమిటీతో వెంటనే అనుసంధానించాలని మంత్రి కోరారు. అదేవిధంగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులచే ధృవీకరణ ప్రత్రం పొందిన రైతుల వద్ద నుంచి మాత్రమే ప్రభుత్వ కొనుగోళ్లు జరిగే విధంగా చూడవల్సిందిగా ఆదేశించారు. కందుల సేకరణ సందర్భంగా కొన్ని చోట్ల, ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్, ఆదిలాబాద్ లలో అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయని మంత్రి తెలిపారు. ఆయా ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు ఆదేశించారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి మార్కెటు కమిటీలలో జరిగే క్రయవిక్రయాలపై నిఘా ఉంచాలని మంత్రి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. 25 క్వింటాళ్ళ కు మించి అదనంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చిన వ్యక్తులపై నిఘా పెట్టాలని కోరారు. వారు ఎంత విస్తీర్ణంలో పండించారో సరాసరి తనిఖీ చేయాలని కోరారు. వ్యయసాయ శాఖ స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారుల నుంచి రైతులు ధృవీకరణ పత్రం పొందాలని హరీశ్ రావు కోరారు. కొనుగోలు,చెల్లింపుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు, ఏ రోజు కారోజు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని మంత్రి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో పంటల సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేటట్టు చూడాలని అన్నారు. ఏది ఏమైనా రైతులకు మద్దతు ధర కల్పించే విషయమై పూర్తిస్థాయి చర్యలు తీసుకొని వారి ముసుగులో ప్రభుత్వానికి నష్టం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించి, నిజమైన రైతులకు లబ్ధి చేకూర్చాలని కోరారు. వీడియో కాన్ఫరెన్సు లో మార్కెటింగ్ కార్యదర్శి పార్థసారథి, వ్యవసాయశాఖ కమిషనర్ డాక్టర్ జగన్ మోహన్, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, జాయింట్ డైరెక్టర్ లక్ష్మణుడు తదితర అధికారులు పాల్గొన్నారు.


మొదటి పేజీ తరువాయి

పవన్ ముందు ఉన్నది ముళ్లబాటే



మాట్లాడారు. జేపీ ఇంకా ఏమన్నారంటే : ప్రజలకు కావలసినవి రావాలంటే అందరూ సమిష్టిగా పోరాడాలి. ఒకసారి చట్టంలో పెట్టాక ఆశలు ఆకాంక్షలు అమలు చేయకపోవడం ఏరు దాటాక తెప్ప తగలేయడం లాగా ఉంది కేంద్రం పని. తెలంగాణకు కూడా కొన్ని హామీలు నెరవేర్చాలి. ఆర్థికంగా జరగవలసిన హామీలు ఖచ్చితంగా అమలు చేయాలి. ప్రత్యేక హోదా అనేది నష్టపోయిన ప్రాంతానికి ఆదుకోవడం కోసం మాత్రమే. బుందేల్‌ఖండ్‌కు కేంద్రం నుంచి 4 వేల కోట్లు అందాయి. పదివేల కోట్లు అందాయని కేంద్రం చెబుతుంది. మీ రాజకీయాల కోసం ప్రజలను బలి చేయొద్దు అని జేపీ అన్నారు.

పవన్ ఏమన్నారంటే : రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు కేంద్రం నెరవేర్చలేదు. హామీల సాధనకు జేఏసీని ఏర్పాటు చేస్తామని, మీరు కూడా ఉండాలని జేపీని కోరాం. జేఏసీలో రెండు రాష్ట్రాల నాయకులను భాగస్వామ్యం చేస్తాం. ఒక సమూహంగా పోరాడాల్సిన అవసరం ఉంది. అఖిలపక్ష భేటీ తరువాత ప్రధానమంత్రిని కలిసి అన్నీ వివరిస్తా అని పవన్‌కళ్యాన్ తెలిపారు.



హింసాత్మక శక్తులపై అప్రమత్తం

(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్రంలో జరుగుతున్న బంద్‌పై దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎమిరేట్స్ ఎయిర్ లైన్స్‌తో ఎంవోయూ చేసుకునేందుకు, విశాఖ సమ్మిట్‌కు విదేశీ సంస్థలను ఆహ్వానించేందుకు దుబాయ్ వెళ్లిన ముఖ్యమంత్రి ఒకవైపు ఆయా పనుల్లో బిజీగా ఉంటూనే మరోవైపు రాష్ట్రంలోని పరిస్థితులను అక్కడనుంచే ఎప్పటి కప్పుడు తెలుసుకు న్నారు. జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్,ఐపిఎస్ అధికారులతో గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. "బంద్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించడంతోపాటు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనజీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాగునీరు, భోజన వసతి కల్పించాలన్నారు.కంట్రోల్ రూమ్‌నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సకాలంలో సక్రమంగా స్పందించాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు. శాంతియుతంగా బంద్ పాటించేవారికి పోలీసులు సహకరించాలన్నారు, ఎటువంటి అనిచివేత చర్యలకు పాల్పడవద్దు సూచిం చారు. ప్రజల్లో వున్న సెంటిమెంట్ ను గౌరవించాలంటూ, రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడడం మనందరి బాధ్యతగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయం పై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విభజన జరిగి నాలుగేళ్లయినా ఇంకా ఎందుకు న్యాయం చేయలేదని ప్రశ్నించే హక్కు ప్రజలకు వుందన్నారు. ప్రజలను ఇబ్బందుల పాలుచేయకండి. ఎక్కడా ఉద్రిక్తత తలెత్తకుండా చూడాలన్నారు. బంద్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అధికారులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిజిపి మాలకొండయ్య, ఇంటలిజెన్స్ ఎ.బి.వెంకటేశ్వరరావు, సీఎంవో కార్యదర్శి రాజమౌళి,రియల్ టైం గవర్నెన్స్ సీఈవో అహ్మద్ బాబు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.


భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

- మరణించిన కార్మికులకు రూ. 6 లక్షల నష్టపరిహారం
- పేద విద్యార్థుల విద్య కోసం గురుకుల పాఠశాలను ప్రవేశపెట్టాం
- పేదలు అప్పులపాలు కాకుండా కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు ప్రవేశపెట్టాం
- మే నాటికి మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతాం
- రాష్ట్ర హోం, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి

కరీంనగర్, సూర్యప్రతినిధి : భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర హోంకార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. గురువారం పద్మనాయక కళ్యాణ మండపంలో కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల నమోదు , పథకాల అవగాహన సదస్సు కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. కార్మికులంత తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంత వరకు 10,86,192 మంది కార్మికులు నమోదు చేసుకున్నారని ఇంకా 10లక్షల మంది నమోదు చేసుకోవలసి ఉందన్నారు. కరీంనగర్ జిల్లాలో లక్షమంది భవన నిర్మాణ కార్మికులు నమోదు చేసుకున్నారని, ఇంకా లక్ష మంది కార్మికులునమోదు చేసుకోవలసి ఉందని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసామని దాని ద్వారా కార్మికులు లబ్ది పొందవచ్చని సూచించారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే గత ప్రభుత్వంలో 2లక్షలు చెల్లిస్తే, తెలంగాణ ప్రభుత్వం 6 లక్షలకు పెంచిందని తెలిపారు. అంగవైకల్యం చెందితే 5 లక్షలు చెల్లిస్తున్నామని, సహజ మరణానికి 60 వేలు, అంత్యక్రియలకు రూ. 30 వేలు, వివాహ కానుక కింద రూ. 30 వేలు, ప్రసూతి సహాయ పథకం కింద రూ. 30వేలు, తాత్కాలిక వైద్య సహాయ కింద గరిష్టంగా రోజుకు రూ. 300 చొప్పున నెలకు గరిష్టంగా 4500 చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్మికుల పిల్లలకు వృత్తి నైపుణ్య శిక్ష ఇస్తున్నామని ఇందుకు గాను న్యాక్ సంస్థకు 10కోట్లు నిధులు కేటాయించామని తెలిపారు. వచ్చే మే నాటికి మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతామని మంత్రి తెలిపారు. పాత కార్డులు రెన్యువల్ చేసుకోవడానికి నెల రోజులు గడువు పెంచామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటోలకు పూర్తి ట్యాక్స్ రద్దు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల సంక్షేమానికి గొర్రెల పెంపకం, చేపల పెంపకం, సెలున్‌లు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ వంటి ఎన్నో వినూత్న పథకాలు మరే ఇతర రాష్ట్రాలలో లేని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల వారు వచ్చి ఇక్కడి పథకాలు చూసి ప్రశంసిస్తున్నారని అన్నారు. అనంతరం స్టాళ్లను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి చేతుల మీదుగా 63 మందికి రూ.2.83 కోట్ల చెక్కులను అంద చేశారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కార్మిక సంస్థ శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకుంటే తమ కుటుంబాలకు ప్రభుత్వం సపోర్టు దొరుకుతుందని, సంక్షమ పథకాలు అందుతాయని తెలిపారు. కుటుంబ పెద్ద చనిపోతే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామాల వారీగా భవన కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగాలని మంత్రి సూచించారు. పేద పిల్లల చదువుకు అప్పులపాలు కాకుండా వారికి కార్పోరేట్ స్థాయి విద్యను అందించుటకు ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 500 గురుకుల పాఠశాలలను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. దీని ద్వారా ఉచిత విద్య అందుతుందని ఒక విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1,05,000 వరకు ఖర్చుచేస్తుందని తెలిపారు. ఆడపిల్లలు గల పేద కుటుంబాల వారు వివాహాలు చేసి అప్పులు పాలు కాకుండా అదుకోనుటకు ప్రభుత్వం రూ.75,116 కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ కింద ఆర్థిక సహాయం అందిస్తుంని అన్నారు. 24 గంటలు కరెంటు ఉంటెనే కార్మికులకు చేతినిండా పని దొరుకుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు అందిస్తున్న ఏకైక రాష్టమని అన్నారు. పేదరికం ఎవరికి శాపం కాకూడదని, పేదరకింలో ఉన్నవారు ఆలోచించి కసితో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని గొప్పగా ఎదుగాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశాంక్, జిల్లా కలెక్టర్ సర్పంరాజ్ ఆహ్మద్, కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్, ఐడిసి చైర్మేన్ ఈద శంకర్‌రెడ్డి, నగర మేయర్ సర్ధార్ రవిందర్‌సింగ్, కార్పోరేటర్ జీవితమాల, ఇతర కార్పోరేటర్లు సునిల్‌రావు, కార్మిక ఉపశాఖ కమీషనర్ ఏ. గాంధి, ఆర్డీవో రాజాగౌడ్, కార్మిక నాయకులు రాంబాయి, భాగ్యనాథ్, రూప్ సింగ్, ఐలయ్య, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.



జనన, మరణాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి



వెలగపూడి, సూర్యబ్యూరో: రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో జనన, మరణ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మెటర్నిటీ బెనిపిట్ స్కీమ్, జనన, మరణ సర్టిఫికెట్లు జారీ, రిజిష్టర్లు నిర్వహణ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సంద ర్భంగా సిఎస్ మాట్లాడుతూ మాతాశిశు మరణాలకు సంబంధించిన సంఘట నలు జరిగితే వెంటనే సంబంధిత అధారిటీకీ ఆ వివరాలను తెలియజేయాలని వాటిపై సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో జనన,మరణ సర్టిఫికెట్లను సకాలంలో జారీ చేయడంతో పాటు అందుకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతేగాక మాతాశిశు మరణాల సంఖ్యను కనిష్ట స్థాయికి తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యం,శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులను సిఎస్ ఆదేశం చారు. మెటర్నిటీ స్కీమ్ ను ఆయా మహిళలకు పూర్తిగా వర్తింప చేసేందుకు వీలుగా 2016లో రాష్ట్రంలో జరిగిన ఆసుపత్రి ప్రసవాలకు సంబంధించిన వివరాలన్నిటినీ ఈనెల 15లోగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తేవాలని సిఎస్ దినేష్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రంలో 4లక్షల 25వేల ప్రసవాలు జరిగాయని ఆడేటా అంతటినీ ఈనెల 15లోగా సిద్ధం చేస్తామని చెప్పారు.మాతా శిశు మరణాలు,హెల్తు మేనేజిమెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్) ఇమ్యునై జేషన్ తదితర డేటా అంతటినీ జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆన్లైన్లో నిర్వహిస్తున్నారని ఇందుకు సంబంధించిన రాష్ట్ర డేటాను గ్రామ, మున్సిపాలిటీలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేందుకు తగు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ఈసమావేశంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రత్యేక కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్, మున్సిపల్ శాఖ సంచాలకులు కె.కన్నబాబు,ఇంకా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బెజవాడలో బంద్ సంపూర్ణం, ప్రశాంతం

విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడలో గురువారం బంద్ సంపూర్ణం, ప్రశాంతం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు వీధుల్లోకి వచ్చి తమతమ పార్టీల జెండాలతో కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఉదయం నుంచి వివిధ బస్సులు, రైళ్ళలో విజయవాడకు చేరుకున్న ప్రయాణికులు బస్సులు లేక తమ ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా వామపక్షాలు ఇచ్చిన పిలువు మేరకు కాంగ్రెస్, వైఎస్సాంసీపీలతోపాటు జనసేన, కాంగ్రెస్ మహిళాసంఘం, వివిధ మహిళా సంఘాలు, ఆమ్‌ఆద్మీపార్టీ, లోక్‌సత్తా, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు కూడా ఈ బంద్‌లో పాల్గొని తమ నిరసన ద్వారా ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కులంటూ నినాదించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛందం దీనిలో పాల్గొని, హామీల నెరవేర్చాలంటూ తమ గళాన్ని వినిపించారు. విద్యా సంస్థలు, బ్యాంకులు, సినిమా హాళ్ళు, హోటళ్ళు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వాణిజ్య సముదాయాలు బంద్‌ను పాటించాయి. పోలీసుశాఖ తమతమ సిబ్బందితో శాంతిభద్రతలను పర్యవేక్షించారు. వామ పక్షాల నాయకులు తెల్లవారుజామునే 4 గంటలకే ఆర్టీసీ డిపోని ముట్టడించారు. ఒక్క బస్సు కూడా బయటకు రాకుండా నిలువరించగలిగారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ నినాదాలు చేసి తమ నిరసన ద్వారా వ్యక్తం చేశారు. కాగా సీపీఐ, సీపీఎం నాయకులు విడివిడిగా కూడా నిరసన ర్యాలీలు నిర్వహించారు. వామపక్షాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నాడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని అధోగతిపాలుచేస్తే నేడు బిజెపి ఆంధ్రరాష్ట్రాన్ని అథ:పాతాళానికి తొక్కిందని వామపక్షాల నాయకులు ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలలో రిక్షా వాలా, చాయ్ వాలా కంటే నరేంద్ర మోడీ చిన్నచూపుగా వ్యాఖ్యానిస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పురవీధుల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు.





జనసేన ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిరసన...

జనసేన ఆధ్వర్యంలో జనసేన ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రాంతాలలో నిరసనలో భాగంగా కేంద్రంపై మోకాళ్ళపై నిరసనను వ్యక్తం చేశారు. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోతిన వెంకటమహేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం చేసినటువంటి బిజెపి కమలం రానున్న ఎన్నికల్లో వికసించదన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీలంటూ ఊరించిన కేంద్ర ప్రభుత్వం రెంటికీ చెడ్డ రేవడిలా చేసిందన్నారు. జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించిన పోలవరానికి తగినంత విదిలించకపోవడం ఘోరమని కడప ఉక్కుకర్మాగారం, విశాఖ రైల్వేజోన్ తదితర అంశాలను బుట్టదాఖలు చేయడం దారుణమన్నారు. రాజధాని నిర్మాణానికి విభజన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన ఆర్థిక సాయం చేయకుండా రాష్ట్రానికి మొండిచేయ్యి చూపినటువంటి బిజెపిని ఆంధ్రులు క్షమించరన్నారు. బంద్‌లో భాగంగా జనసేన ఆధ్వర్యంలో మోకాళ్ళపై నిలబడి వినూత్న ప్రదర్శన నిర్వహించారు. నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి చిట్టినగర్ సెంటర్ వరకు తిరిగి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు, లెనిన్‌సెంటర్‌లో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌భాషా, కె.హరీష్, నల్లూరి అశోక్ కుమార్, బత్తుల వెంకటేష్, సిహెచ్.దుర్గాప్రసాద్, రహీం, మాల్యాద్రి, సంజీవరావు, కనకారావు, నాగోతి సాయి, రమాదేవి, పొట్లూరి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో: ఆంధ్రరాష్ట్రబంద్‌కు మద్దతుగా గురువారం వైసీపీ రాష్ట్ర కమిటీ పిలువు మేరకు విజయవాడలో పలు ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. నగర వైసీపీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన మోటార్‌బైక్ ర్యాలీలో వివిధ ప్రాంతాలలో సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటాయి.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో: కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుంకర పద్మ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు మద్దతుగా పలు ప్రాంతాలలో నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా సుంకర పద్మ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, రాజధానికి నిధులు కేటాయించలేదని, విశాఖపట్నం రైల్వే జోన్, దుగ్గరాజపట్నం పోర్టు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ప్రకటన అసలే లేదన్నారు. విభజన హామీల అమలు కేంద్రం పెట్టే బిక్ష కాదని అవి సీమాంధ్రుల హక్కు అని నినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆమ్‌ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో: అమ్ ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో నాయకులు కంభంపాటి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు మద్దతుగా పలు ప్రాంతాలలో నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా నాయకులు కంభంపాటి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, రాజధానికి నిధులు కేటాయించలేదని, విశాఖపట్నం రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్ట్, దుగ్గరాజపట్నం పోర్టు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ప్రకటన అసలే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనరు పోతిన వెంకటరామారావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపై ఉమ్మడి పోరు



(అమరావతి సూర్య ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కావాలంటూ వామపక్షాలు పిలువు నిచ్చాయి. ఇందుకు కాంగ్రెస్, వైసీపీ, లోక్‌సత్తా మద్దతు ప్రకటిం చాయి. ఇంకోవైపు పవన్ కల్యాణ్ హోదా కోసం జేఏసీ ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. బంద్ కోసం ఏకంగా తన పాదయాత్రను వాయిదా వేసుకున్నాడు ప్రతిపక్షనేత జగన్. బంద్ తెల్లారే శుక్రవారం. ఎలాగు యాత్ర ఉండదు. రెండు రోజుల పాటు సెలవుల్లా కలిసి వస్తుందని భావించినట్లున్నారు. విషయం ఏదైనా బంద్ పేరుతో ఆయన తన యాత్రకు విరామం ప్రకటించారు. ఈ విషయంలో తెలుగుదేశం వైఖరిని తప్పుపడు తున్నారు జనాలు. హోదా కావాలని ఒకసారి, అదేమైనా సంజీవినా అని మరోసారి, హోదా కంటే ప్యాకేజినే మంచిదని ఇంకోసారి. ఇప్పుడు హోదా కావాలంటూ ఇలా రకరకాలుగా మాట్లాడుతున్నారు ఆంధ్రప్రదేశ్ సి.ఎం చంద్రబాబు హోదా విషయంలో క్లారిటీ లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వంపై నాలుగేళ్లుగా ఒత్తిడి పెంచాలనే ఆలోచన చంద్రబాబుకు రాలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంటు వేదికగా అడ్డుకునే పని చేస్తోంది. కానీ కీలక సమయాల్లో చేతులెత్తేయడం పలు విమర్శలకు తావిస్తోంది.

పార్లమెంటులో మౌనం ఎందుకు?

ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడేటప్పుడు కాంగ్రెస్, తణమూల్ కాంగ్రెస్‌లు ఆందోళన చేశాయి. ఏపీకే కాదు దేశానికి మీరు అన్యాయం చేస్తున్నారు నినదించాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ ముందుగానే వాకౌట్ పేరుతో సభ నుంచి తప్పుకుంది. ఇక టీడీపీ ఆందోళన చేస్తుందనుకున్నారు. కానీ అమలు చేయలేదు. కనీసం నినాదం చేయకుండా ఆయన చెప్పింది విన్నారు. ఇంతకు ఆయన చెప్పింది ఏంటంటే ఏపీకి అన్యాయం జరిగింది, ఏంచేస్తామో చెప్పలేదు. టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ లోక్‌సభలో మాట్లాడ బట్టి సరిపోయింది. లేకపోతే టీడీపీ పరువు పోయేది. రెండు నాల్కల ధోరణితోనే చంద్రబాబుకు చిక్కు వచ్చి పడింది. ఒకసారి కావాలంటాడు. మరోసారి వద్దంటాడు. ఇలా రకరకాలుగా వ్యవహరించడం వల్లనే ఏపీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారనే ప్రజలలో చర్చ సాగుతోంది. కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేయడంతో చంద్రబాబు మెత్తబడ్డారు. ప్రధాని మాట్లాడుతున్నారు ఆటంకం కలిగించవద్దు చెప్పారు. అంతే బాబు మెత్తబడ్డారు. కీలక సమయంలో ఆందోళన చేయకుండా సహకరించారు.

ఫలితంగా ఈ విషయంలో టీడీపీ తీరును అంతా తప్పు పడుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ముందుగానే బీజేపీకి దాసోహం అనేలా వ్యవహరించింది. కీలక సమయంలో ఎలాగు సభలో లేకుండా వ్యూహాత్మకంగా తప్పుకుంది. మేము అది చేస్తాం. ఇది చేస్తాము చెప్పడం తప్ప ఎవరూ ఏం చేయలేక పోయారు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో పార్టీలు కేంద్రాన్ని చూసి భయపడుతున్నాయనే వాదన సాగుతోంది.

రాష్ట్ర ప్రయోజనాలను సాధించని కెసిఆర్, కెటిఆర్ లే లోఫర్‌లు

సిఎల్పీ ఉప నేత జీవన్‌రెడ్డి

జగిత్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ నాయకులపై రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కె. తారకరామారావు లోఫర్‌లు అంటూ చేసిన వ్యాఖ్యలపై సిఎల్పీ ఉపనేత టి. జీవన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావలిసిన ప్రయోజనాలు సాధించని కెటిఆర్, కెసిఆర్ లే అసలైన లోఫర్‌లు అంటూ ఎదురుదాడి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలను, ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను తీవ్రంగా విమర్శించారు. లోఫర్ అంటూ కెటిఆర్ చేసిన పదానికి అర్థం తెలుసా అంటూ ప్రశ్నించారు. పనిచేయనివారిని లోఫర్ లు అంటారని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రాష్ట్ర విభ జన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన పనులను చేయ ని, సాధించని ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్, టిఆర్ఎస్ పార్టీ లే నంబర్ వన్ లోఫర్‌లు అంటూ జీవన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు అంశం ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని, రాష్ట్రంలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయహోదా కల్పన సహ అనేక వాగ్దానాలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని వెల్లడించారు. కెసిఆర్ కేంద్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో సహారా ఇండియా గ్రూప్‌కు అక్రమంగా కార్మికుల పిఏఫ్ ఖాతాల బదలాయింపుపై కేంద్ర ప్రభుత్వ విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని భయపడుతున్నారని అన్నారు. అందుకే కేంద్రం విషయంలో సీఎం మెతక వైఖరి అవలంభిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను కెసిఆర్ తాకట్టు పెడుతున్నారని ఆయన అన్నారు. సీఎం కెటిఆర్ ఇకనైనా మాట లు జాగ్రత్తగా మాట్లాడాలంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ టి. విజయలక్ష్మీ దేవేందర్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బండ శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు కొలుగూరి దామోదర్ రావు, నాయకులు టి.దేవేందర్‌రెడ్డి, మహిపాల్, వైస్ ఎంపిపి మహేష్, వైస్ చైర్మన్ మన్సూర్, నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రం దిగివచ్చే వరకు అలుపెరుగని పోరాటం



విజయవాడ, సూర్య బ్యూరో : విభజన హామీలపై కేంద్రం దిగి వచ్చే వరకు పోరాటం చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర అధ్య క్షులు చెవుల కృష్ణాంనేయులు స్పష్టం చేశారు. రాష్ట్ర బంద్‌కు మద్ద తుగా గురువారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఏపీజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాంజనేయులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా అనేది సీమాంధ్రుల ఆత్మ గౌరవ పోరాటమని, కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్ల పూర్తి వివక్ష చూపిస్తోందని, విభజన చట్టంలోని హామీలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవని మూడున్నర సంవత్సరాలుగా విభజన చట్టంలోని హామీలను అమలు చేస్తారని ఎదురు చూశామని కానీ కేంద్రం మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం చేస్తూ ఎటు వంటి కేటాయింపులు జరపలేదన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజన చేసి సీమాంధ్రకు అన్యాయం చేస్తే, నేడు బీజేపీ మ్రాత్రం బాహాటంగానే వివక్ష చూపి నిట్టనిలువునా ముంచేసిందని దుయ్యబట్టారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని, రాజధానికి నిధులు కేటాయించలేదని, విశాఖపట్నం రైల్వే జోన్, దుగ్గరాజపట్నం పోర్టు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ప్రకటన అసలే లేదన్నారు. విభజన హామీల అమలు కేంద్రం పెట్టే బిక్ష కాదని అవి సీమాంధ్రుల హక్కు అని నినదించారు. అమరావతికి రూ.5లక్షల కోట్ల నిధులు అడిగితే ముష్టి వేసినట్లు కేవలం రూ. 2500 కోట్లు విసిరేశారని, విశాఖ రైల్వే జోన్ అడిగితే చర్చిస్తు న్నామని చెబుతూ మూడున్నరేళ్లు కాలయాపన చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు పైసా నిధులు విడుదల చేయకుండా పూర్తి చేస్తా మంటే ఎలా వీలవుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి యేమినేని వెంకట రమణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గాంధీబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దావులూరి దయాకర్, ఉపాధ్యక్షులు ప్రసాద్‌బాబు, నగర అధ్యక్షుడు తాతినేని వాసు, ఉపాధ్యక్షులు కొండూరి శ్రీనివాసరావు, టి.అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, జిల్లా నాయకులు వీర్ల శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.


10 నుంచి జాతీయ లోక్ అదాలత్

విజయవాడ, సూర్య బ్యూరో : జాతీయలోక్ అథాలత్‌ను విజయవాడ కోర్టు సముదాయం లో 2వ శనివారం 10న ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు 2వ ఆడిష నల్ డిస్ట్రీక్ట్ జడ్జీ, మండల న్యాయా సేవాకమిటి చైర్మన్ ఎ.వి. రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 1వ బెంచి పి.డి.యం కోర్టు హాల్‌లో 8వ అదనపు జడ్జి కం ప్రిసైడింగ్ జడ్జి ఎన్. రమేష్‌బాబు, న్యాయవాది కునుకు రాజశేఖర్, సామాజిక కార్యకర్త కె.వి నారాయణలతో కూడిన మొదటి బెంచ్ న్యాయ సేవాసదన్‌లో ఎమ్.వి.ఒ.పి కేసులుపై లోక్‌అదాలత్‌ను నిర్వ హిస్తారు. 2వ బెంచ్ 2వ ఎ.ఎస్.సి.జె కోర్టు హాలులో 8వ ఎ.డి.జె ఎస్ శారదాదేవి, న్యాయవాది పి.పద్మజారాణి, సామా జిక కార్యకర్త పి.మారింబిలు ఆడిషనల్ జిల్లా జడ్జీ, విజయవాడ, ఫ్యామిలీ కోర్టు, ఆడిషనల్ ఫ్యామిలీ కోర్టు విజయవాడకు సంబంధించి అన్ని క్రిమినల్ అపీల్స్, కాంపౌండబుల్ రివిజన్ పిటీషన్స్, అన్ని సివిల్ కేసులు పరిష్కారాన్ని చేపడతారు. 3వ బెంచి నందు సి.యం.యం కం ప్రిసైడింగ్ జడ్జి జి.భూపాల్ రెడ్డి, న్యాయవాది కె.ఉషారాణి, సామాజిక సేవ కర్త ఎం.వెంకటేశ్వరరావులతో కూడిన మూడవ బెంచ్ సి.ఎం.ఎం కోర్టు సంబంధించి కాంపౌండబుల్ క్రిమినల్ కేసుల సంబంధించి సి.ఎం.ఎం కోర్టు మరియు 1,5వ స్పెషల్ మెజిస్ట్రేట్‌కు చెందిన కేసులు పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 4వ బెంచి నందు 1వ ఎసిఎంఎం కం ప్రిసైడింగ్ జడ్జి పి.బాలవెంకట కోటేశ్వరరావు, న్యాయవాది బి.కె.వి రమణి, సామాజిక సేవ కం కె.సాల్మన్ జయకుమార్‌లతో కూడిన నాల్గవ బెంచ్ మహిళా కోర్టు హాలులో ఒకటవ ఎసిఎమ్ఎమ్ కాంపోడబుల్ క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 5వ బెంచిలో 2వ ఎసిఎంఎం కం ప్రిసె డింగ్ జడ్జి జి.రాజేశ్వరి, న్యాయవాది బి.రాధా కుమారి సామాజిక సేవకర్త ఐ.సత్య రాజులతో కూడిన ఐదవ బెంచ్ ఎమ్ఎస్‌జె కోర్టు హాలులో 2వ ఎసిఎమ్ఎమ్ కోర్టుకు సంబంధించి కాంపోడబుల్ క్రిమినల్ కేసుల పరిష్కా రాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 6వ బెంచిలో 3వ ఎసిఎమ్ ఎమ్ కం ప్రిసైడింగ్ జడ్జి జి.వెంకటేశ్వర్లు, న్యాయవాది జి.మాలతి, సామాజిక సేవ కర్త కె.అరుణాచలంలతో కూడిన ఆరవ బెంచ్ 3వ ఎసిఎమ్ఎమ్ కోర్టు హాలులో 3వ ఎసిఎమ్ఎమ్ కోర్టుకు సంబంధించి కాంపోడబుల్ క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 7వ బెంచి ఆధ్వర్యంలో 4వ ఎసీఎమ్ఎమ్ కం ప్రిసైడింగ్ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని, న్యాయవాది పి.రాము, సామాజిక సేవ కర్త జి.శివకుమార్‌లతో కూడిన ఏడవ బెంచ్ 4వ ఎసీఎమ్ఎమ్ కోర్టు హాలు సంబంధించి కాంపౌండ్గ, క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 8వ బెంచి ఐఎమ్ఎమ్ కోర్టు హాలు నందు ఐఎంఎం కం ప్రిసైడింగ్ జడ్జి పి.కోటేశ్వరరావు, న్యాయవాది కె.శివప్రసాద్, సోషల్ వర్కర్ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఒకటవ ఎమ్ఎమ్, రెండవ ఎమ్ఎమ్ (మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్) కోర్టులకు సంబంధించి కాంపోడబుల్ క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 9వ బెంచి, 3వ ఎమ్ఎమ్ కం ప్రిసైడింగ్ జడ్జి పి.తిరుమలరావు, న్యాయవాది పి.ప్రభాకరరావు, సామాజిక సేవకర్త జి.సుజాతలతో కూడి మూడవ ఎమ్ఎమ్ కోర్టుకు సంబంధించి కాంపొండబుల్ క్రిమినల్ కేసుల పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.10వ బెంచి, 2వ ఆడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ కం ప్రిసైడింగ్ జడ్జి పి.గోవర్ధన్, న్యాయవాది కుమారి వి.ఎస్తేర్, సామాజిక సేవకర్త కె.వెంకటేశ్వరరావులతో కూడి సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు 5,6 ఎసీఎమ్ఎమ్, 1,2 ప్రత్యేక కోర్టులకు సంబంధించి సివిల్ కేసులు పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 11వ బెంచి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కం ప్రిసైడింగ్ జడ్జి ఎం.కుముదుని, న్యాయవాది పి.సతీష్‌బాబు, సామాజిక సేవకర్త డి.బిందులతో కూడి జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు సంబంధించి సివిల్ కేసులు, ఎన్ఐ యాక్ట్ కేసులు పరిష్కారాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 3వ,5వ, 6వ లోక్ ఆదాలత్ బెంచిలకు సంబంధించి 3వ ఆడిషనల్ డిస్ట్రీక్ట్ జడ్జీ ఎం.వెంగయ్య, 4,7,11 లోక్ ఆదాలత్ బెంచీలకు సంబంధించి 5వ జిల్లా జడ్జీ ఎం.బబితా, 8,9 లోక్ ఆదాలత్ బెంచిలకు సంబంధించి 12వ ఆడిషనల్ డిస్ట్రీక్ట్ జడ్జీ టి.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో కేసులు సంబంధించి పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.



పెట్టుబడులతో రండి

అమరావతిసూర్య ప్రతినిధి : భారత ప్రభుత్వం ఆహార శుద్ధి రంగంలో సరైన విధానం ప్రకటిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని షరాఫ్ గ్రూవు ప్రతినిధులు దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వెల్లడించారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ నెలకొల్పే అంశంపై గతంలోనే ప్రతిపాదనలు ఇచ్చామని, ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ప్రస్తుతం యూనిట్ నెలకొల్పేందుకు అవసరమైన భూసేకరణకు ఎదురుచూస్తున్నామని చెప్పారు. లాజిస్టిక్స్ వ్యవహారాలలో భారత ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం తమకు అంత సానుకూలంగా, తమ అవసరాలకు తగ్గట్టుగా లేదని, షరాఫ్ గ్రూవు ప్రతినిధులు అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, ఈ రంగంలో అత్యుత్తమ విధానం కోసం ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి బదులిచ్చారు. ఫుడ్ల ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుతో పాటు ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించిన లాజిస్టిక్స్‌పైనా దష్టి సారించినట్టు షరాఫ్ గ్రూవు ప్రతినిధులు చెప్పారు. ఆహా౦శుద్ధి పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా రవాణా సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి కోరారు. దుబాయ్‌లో తమ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాపారవేత్తల సదస్సుకు హాజరుకావాలని హుస్సేన్ షరాఫ్ ఆహ్వానించారు. భారత్‌లో ఇప్పటికే 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టిన ఫరాఫ్ గ్రూవు, వుణె, లుథియానాలో వ్యాపారాన్ని కేంద్రీకరించింది. సంస్థ విస్తరణకు తమిళనాడులో ఇప్పటికే భారీగా భూమి సేకరించింది. ముఖ్యమంత్రి బందంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకష్ణుడు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్ చంద్ర, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, మౌలికవసతుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఏపీఈడీబీ సీఈవో జాస్తి కష్ణ కిషోర్ వున్నారు.



భవిష్యత్తుపై గిరిజనులకు భరోసా నివ్వండి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ దినేష్ కుమార్ ఆదేశం

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : విధి నిర్వహణలో ఆత్మసంతప్తి కలిగేలా పని చేస్తూ, గిరిజనులకు భవిష్యత్తుపై భరోసా కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో గిరిజన సంక్షేమంపై రాష్ట్రంలో ఐటీడీఏ పీవోలతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గిరిజనులు అన్ని రంగాల్లోనూ అభివద్ధి సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయన్నారు. మన్యంలో విద్య, ఆరోగ్యంపైనా, మౌలిక సదుపాయల కల్పనపైనా ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రతి గిరిజన విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నిర్బంధ విద్యను అమలు చేసి, డ్రాపౌట్లు లేని మన్యంగా తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నాణ్యమైన విద్యనందించడమే కాకుండా, చదువుపైనా, పాఠశాలకు రావడంపైనా ఆసక్తి కలిగేలా బోధన సాగాలని సీఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కేవలం పాఠ్యాంశాల బోధనే కాకుండా విద్యార్థులకు ఆటల పోటీలు కూడా నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. చదువు వల్ల కలిగే లాభాలను వాళ్లకు వివరించాలన్నారు. బడి బయట ఉండే విద్యార్థులందరినీ స్కూళ్లు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన్య ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మాతా శిశు మరణాల రేటు తగ్గించాలని సీఎస్ స్పష్టంచేశారు. గిరిజన గ్రామాలన్నింటిలోనూ రోడ్లను నిర్మించాలన్నారు. తాగునీటి కల్పనలో అశ్రద్ధ చూపొద్దన్నారు. పరిశుద్ధమైన తాగునీటిని అందించేలా చూడాలన్నారు. వీధిలైట్ల ఏర్పాటు చేయడంతోపాటు గిరిజనుల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు అందించాలన్నారు. గిరిజనుందరికీ పక్కా ఇళ్ల నిర్మించాలన్నారు. గిరిజనుల ఆదాయ పెంవుదలకు కృషి చేయాలన్నారు. వారు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు. అంతకుముందు మన్యంలో విద్యార్థుల సంఖ్య, మాతా శిశు మరణాల రేటు, గిరిజన మహిళలకు అందజేస్తున్న రుణాలు, గిరిజన గ్రామాల్లో తాగునీటి కల్పన, రోడ్ల నిర్మాణం, గిరిజన యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కింద చేపట్టిన శిక్షణా కార్యక్రమాల వివరాలను పవర్ ప్రజంటేషన్ ద్వారా సీఎస్ దినేష్ కుమార్‌కు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ వివరించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన గ్రామాల్లో ఎప్పటికవ్పుడు పర్యటిస్తూ, క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరును స్వయంగా తెలుసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గంధం చంద్రుడును సీఎస్ ఆదేశించారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, విధుల నుంచి తప్పించడాకి వెనుకాడేదిలేదని హెచ్చరించారు. ఉద్యోగ నిర్వహణలో ఆత్మ సంతప్తి కలిగేలా పనిచేయాలని, భవిష్యత్తుపై భరోసా కల్పించేలా గిరిజన సంక్షేమానికి పాటుపడాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఐటీడీఏ పీవోలతో గిరిజన ప్రాంతాల్లో విద్యాభివద్ధికి, తాగునీటితో పాటు ఇతర మౌలిక సదుపాయల కల్పనకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రాపౌట్ల నిరోధానికి గిరిజన విద్యార్థులకు ఇన్సెంటివ్‌లు ఇచ్చే ఆలోచన ఉందన్న సీతంపేట ఐటీడీఏ పీవో వ్యాఖ్యలను సీఎస్ దినేష్‌కుమార్ తవ్పుబట్టారు. ఎంతమందికి ఇన్సెంటివ్‌లు ఇస్తూ, పాఠశాలలకు రప్పించగలమని ప్రశ్నించారు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ, నాణ్యమైన విద్యనందించాలన్నారు. అదే సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, చదువు వల్ల కలిగే లాభాలను వారికి వివరించాలన్నారు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయల కల్పనపై ప్రాంతాల వారీగా ప్రణాళికలు రూపొందించి, రోడ్డ మ్యాప్ తయారు చేయాలు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ను సీఎస్ ఆదేశించారు. మార్చి చివరి వారంలోగాని, ఏప్రిల్ మొదటి వారంలోగాని విశాఖపట్నంలో ఐటీడీఏ పీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహిద్దామన్నారు. ఈ సమావేశంలో గిరిజనాభివద్ధికి రూపొం దించిన రోడ్‌మ్యాప్‌పై చర్చిద్దామన్నారు. ఈ సమావేశంలో పలువురు గిరిజన సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.



లోకేష్‌కు ఘన స్వాగతం

టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సజ్జా అజయ్



నందిగామ మేర్‌న్యూస్ : రాష్ట్రాభివృద్ధి జరగాలంటే పెట్టుబడి వ్యవస్థలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకు రావాలనే ధ్యేయంతో రాత్రింబవళ్లు తేడా లేకుండా గత 15 రోజులుగా వివిధ దేశాల్లో పెట్టుబడి దారులతో సమావేశాలు జరిపి రాష్ట్ర అభివృద్ధికి ఐటి శాఖా మాత్యులు నారా లోకేష్ కట్టుబడి ఉన్నారని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సజ్జా అజయ్ అన్నారు. గురువారం విదేశీ పర్యటన ముగించుకొని ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వచ్చిన నారా లోకేష్‌కు గన్నవరం విమానాశ్రయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ సభ్యులతో కలసి సజ్జా అజయ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆజయ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ప్రతిఒక్కరూ తమతమ కర్తవ్యాలను నిర్వర్తించాలని, దానికి ప్రతిబింబంగా నారా లోకేష్‌ను తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగితే వివిద కంపెనీల ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. స్వాగతం పలికిన వారిలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షులు ఈవూరి వినోద్, జిల్లా కార్యదర్శి ఐనంవూడి సాయికృష్ణ, నందిగామ టౌన్ నాయకులు రసూల్, నందు, జంపాని నవీన్, పలువురు ఉన్నారు.

పోలవరంలో ట్రాన్స్‌ట్రాయ్ కార్యాలయం ముట్టడి



పోలవరం, మేజర్‌న్యూస్ : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వివిధ విభాగాలలో పనులు చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, జీతాల కోసం గురువారం ట్రాన్స్ ట్రాయ్ ఏజెన్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో పోలవరం ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, సైట్ ఇన్‌చార్జిలు, ఇంజనీర్లు, డ్రైవర్లు, హెల్పర్లు దినసరి కూలీలు, సబ్ కాంట్రాక్ట్ పనులు చేస్తున్న వారు, బ్లాస్టింగ్ పనులు చేస్తున్న వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఎస్‌ఇ వి.ఎస్. రమేష్ బాబుకు సమస్య వివరించగా ఆయన ఏ సమాధానం చెప్పలేకపోయారు. గత 10 రోజులుగా జీతాలకోసం ఆందోళన చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోయారు. ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ ఇంక పనులు చేయకుండా వెళ్ళిపోతుందనే ఆందోళనలోఉన్న ఉద్యోగులు ఆ కంపెనీ వైఎస్ ప్రెసిడెంట్ కావూరి తిరుమలేశ్వరరావును వివరణ కోరగా ఎమ్‌డి శ్రీధర్‌తో మాట్లాడి జీతాల విషయం శుక్రవారం వెల్లడిస్తామన్నారు. కాగా ఇప్పటికే 1600 మంది తమ స్వ స్థలాలకు వెళ్ళిపోయారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు కొత్తగా రానున్న నవయుగ సంస్థ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే 2019 నాటికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుందా? అనే సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.



ఉజ్వలం.. విమానయానం

రాష్ట్రానికి ఎమిరేట్స్ గ్రూపు, దుబాయి ఎయిరో స్పేస్

(అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : విమానయాన రంగంలో నవ్యాంధ్రప్రదేశ్ ఉజ్వలంగా వెలిగిపోనుంది. దుబాయ్‌కు చెందిన ఎమిరేట్స్, దుబాయ్ ఎయిరోస్పేస్ సంస్థలు రాష్ట్రంలో అడుగుపెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఎయిర్ క్రాఫ్ట్ తయారీ, విమానాల ఇంటీరియర్, డ్యూరబుల్స్ తయారీ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ఎమిరేట్స్ గ్రూవు ముందుకొచ్చింది. ఏవి యేషన్ శిక్షణ కోసం ఒక అకాడమీని సైతం నెలకొల్పనుంది. దీంతో పాటు మెయింటెనెన్స్ రిపేర్ అండ్ ఓవర్‌హాల్ (ఎమ్ఆర్ఆర్) సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఈడీబీతో ఎమిరేట్స్ గ్రూవు అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం ఎమిరేట్స్ గ్రూవు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివద్ధి మండలి కలిసి వర్కింగ్ గ్రూవులను ఏర్పాటు చేస్తాయి. ఏరోస్పేస్ సంబంధిత మౌలిక సదుపాయాలు, తయారీ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, వాటిల్లో 'ఎమిరేట్స్' పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ వర్కింగ్ గ్రూవులు పరిశీలిస్తాయి. అలాగే ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఏపీలో నైవుణ్యాభివద్ధి, సామర్థ్యం పెంవులోనూ 'ఎమిరేట్స్', ఏపీఈడీబీ సంయుక్తంగా కలిసి పనిచేస్తాయి. ఈ ఒప్పందం వాస్తవరూపం దాల్చితే రాష్ట్రానికి కొత్తగా రూ. 30 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం లభిస్తుంది. విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి జాయింట్ వెంచర్ ప్రారంభించాలని గురువారం దుబాయ్‌లోని ఎమిరేట్స్ హెడ్‌క్వార్టర్స్‌లో తనతో సమావేశమైన ఎమిరేట్స్, దుబాయ్ నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ చైర్మన్ షేక్ అహ్మద్ బీన్ సయీద్ అల్ మక్తూమ్‌ను ముఖ్యమంత్రి కోరారు. అమరావతి సందర్శించాలని మక్తూమ్‌ను ఆహ్వానించిన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణలో భాగస్వామ్యం తీసుకునే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. ఈ విషయాన్ని తమ బందానికి చెబుతానని మక్తూమ్ బదులిచ్చారు. ఏపీ, అమరావతికి తమ విమాన సర్వీసులను ఆరంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని, కానీ భారత ప్రభుత్వ నియమ నిబంధనలు ఇందుకు అడ్డంకిగా వున్నాయని మక్తూమ్ ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. భారత ప్రభుత్వం నిబంధనలు సరళీకరిస్తే వెంటనే తమ సర్వీసులు నడిపేందుకు ఎలాంటి ఆలస్యం వుండదని వివరించారు. భారత్ నుంచి దుబాయ్ రావడానికి ఇప్పుడు కేటాయిస్తున్న సీట్ల సంఖ్య పరిమితంగా వుందని, పాత ఒప్పందాన్ని భారత ప్రభుత్వం సవరించాలని చెప్పారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎమిరేట్స్ సంస్థలు రెండూ దీనిపై చర్చించి ఒక నిర్ణయానికి రావాల్సి వుందన్నారు. 'విమానాలు ప్రయాణికులను చేరవేస్తాయి. దాంతో పాటు ఆయా గమ్యస్థానాలలో ఆ ప్రయాణికులు ఆర్థిక కార్యకలాపాలు సాగించేందుకు దోహదం చేసే ఏర్పాట్లు కూడా అవసరమే. ముఖ్యంగా అక్కడికి వెళ్లిన వారు సేద తీరేందుకు తగిన వసతి, షాపింగ్ చేసేందుకు మాల్స్, సమావేశాలు జరిపేందుకు వీలుగా విశాలమైన మందిరాలు వుండాలి. పర్యాటకాభివ ద్ధి అనేది ఎక్కడైనా కీలకం. అదే ముఖ్యం' అని మక్తూమ్ తన అభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి వెల్లడించారు. ఎయిర్‌లైన్ విజయవంతం కావడానికి ఒక మంచి పర్యావరణ వ్యవస్థను నిర్మించడం తప్పనిసరని తెలిపారు. దుబాయ్‌లోని హోటళ్లలో లక్షకు పైగా గదులు అందుబాటులో వున్నాయని, జోర్డాన్ వంటి దేశంలో 14 వేలకు పైగా హోటల్ గదులు వున్నాయని తెలిపిన మక్తూమ్, 2020 నాటికి దుబాయ్‌లో లక్షా 50 వేల హోటల్ గదులు వుంటా యని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నుంచి తొలి ఎమిరేట్స్ విమాన సర్వీసును ఆరంభించడానికి, ఆ తర్వాత భారత దేశమంతా తమ సర్వీసులను విస్తరించడానికి అప్పటి ఉమ్మడి ఏపి ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు తమకు ఎలా సహకరించిందీ మక్తూమ్ ఈ భేటీలో గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో మక్తూమ్ తోపాటు యుఏఈలో భారత రాయబారి నవ్‌దీప్ సూరి కూడా వున్నారు.

ఎయిరో సిటీ ఏర్పాటుకు దుబాయ్ ఎయిరోస్పేస్...

దుబాయ్ ఎయిర్‌పోర్టు ఫ్రీ జోన్ అథారిటీ డైరెక్టర్ జనరల్, దుబాయ్ సిలికాన్ ఒయాసిస్ అథారిటీ(%ఞూూ%) వైస్ చైర్మన్, దుబాయ్ ఎయిరో స్పేస్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అహ్మద్ అల్ ఝురూనీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వైపాక్షికంగా సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ స్థాయి ఎయిరోసిటీ ఏర్పాటు సన్నాహాల్లో వున్నామని, ఇందుకోసం సౌదీ అరేబియా ఫైనాన్షియర్స్‌తో కలిసి పనిచేస్తున్నామని ఝురానీ ముఖ్యమంత్రికి వెల్లడించారు. కేపీఎంజీ సహకారంతో మరో మూడు నెలల్లో దీనిపై సవివర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. 'ఎయిర్ బస్'తో ఒప్పందం కుదుర్చుకున్నామని, నాసాతో సంప్రదింవులు జరువుతున్నామని తెలిపారు. విశాఖలో జరిగే సీఐఐ-భాగస్వామ్య సదస్సుకు హాజరవుతానని ఝురానీ మాటివ్వగా, నాటికల్లా స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి బందంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామ కృష్ణుడు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్, మౌలికవసతుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఏపీఈడీబీ సీఈవో జాస్తి కష్ణకిషోర్ వున్నారు.

కొల్లేరు సమస్య పరిష్కారానికి కృషి

వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



(న్యూఢిల్లీ నుంచి సూర్య ప్రతినిధి) : కొల్లేరు సమస్య పరిష్కారాన్ని కోరుతూ ఎంపీలు కంభంపాటి హరిబాబు, గోకరాజు గంగరాజులతో కలసి ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడును, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్‌లను కలసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్బంగా మంత్రి కామినేని శ్రీనివాస్ గురువారం పార్ల మెంటు ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ కొల్లేరు సమస్యపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఒక రిపోర్ట్ సమర్పించిందని, ఈ అంశంపై కేంద్ర మంత్రి, ఆశాఖ ఉన్నత అధికారులను కలసేందుకు ఢిల్లీ కి వచ్చినట్లు చెప్పారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన నివేదిక, కేంద్ర ప్రభుత్వం నియమించిన ఎక్సుర్ట్ కమిటీ సమర్పించిన నివేదికలు దగ్గరగా వున్నాయని, అందువలన కొల్లేరు సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్‌లను, ఫారెస్ట్ డి.జి సిద్ధాంతదాస్, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సి.కె మిశ్రా, ఉన్నతాధికారులను కలసి చర్చించినట్లు తెలిపారు. పర్యావరణానికి ఆటంకం కలగకుండా కొల్లేరు సమస్యను పరిష్కరించాలని ఉప రాష్ట్రపతి సూచించినట్లు మంత్రి పేర్కొన్నారు.

రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

1.20 కోట్లతో సిమెంట్ రోడ్లను ప్రారంభించిన మంత్రి శిద్ధా



యర్రగొండపాలెం, మేజర్ న్యూస్ : రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి, రవాణా వ్యవస్థ మెరుగుపరుస్తుం దని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవ రావు అన్నారు. గురువారం యర్ర గొండపాలెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని త్రిపురాంతకం రోడ్డు నుంచి బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయం వరకు రూ 4.45 కోట్లుతో నిర్మించనున్న బీటీ రోడ్డు విస్తరణ పనులను మంత్రి శిద్ధా రాఘవరావు శంఖుస్థాపన చేశారు. అనంతరం బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి దేవస్థానంవద్ద రూ. 1.20 కోట్లతో రూపాయలతో ఆర్‌డీఎఫ్ నిధు లతో నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వేల కోట్లు ఖర్చుచేస్తూ రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తున్నారన్నారు. ప్రజా అభివృద్ధికి, సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పాలపర్తి డేవిడ్‌రాజు, మాజీ ఎంపీపీ జయ ప్రకాష్, వైస్ ఎంపీపీ మాధవి, సర్పంచ్ సునీత, ఆర్‌అండ్‌బీ డీఈ నాయక్, ఏఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.


'పశ్చిమ'లో బంద్ సంపూర్ణం, ప్రశాంతం

సిపిఐ, సిపిఎమ్, వైఎస్ఆర్ కాంగ్రెస్, జనసేన, కాంగ్రెస్ నేతల నిరసన
విడిగా తెలుగుదేశం పార్టీ నేతల ఆందోళన



ఏలూరు, సూర్య బ్యూరో : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు నిరసనగా, ఆంధ్రప్రదేశ్ పట్ల ఆ ప్రభుత్వం వైఖరిని ఖండిస్తూ వామపక్షాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ, జనసేన పార్టీలు గురువారం ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలువును జిల్లాలోని బి.జె.పి పార్టీ మినహా మిగిలిన వారు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ విడిగా ధర్నాలు చేయగా, మిగిలిన వైసిపి, వామపక్ష పార్టీలు ఆ పార్టీల అనుబంధ సంఘాలు, విద్యార్థి సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. జిల్లాలో పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తతలు, హౌస్ అరెస్టులు, ధర్నాలు, ప్రదర్శనలతో జిల్లా మారుమ్రోగిపోయింది. జిల్లాలోని 8 ఆర్టీసి డిపోలకు చెందిన 486 బస్సులు ఉదయం నుండే ఆయా బస్టాండులలో నిలిచి పోయాయి. బస్టాండ్లు ప్రయాణీకులు లేక వెలవెలపోయాయి. ప్రజలు రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, బ్యాంకులు, ఉదయం పూట సినిమా హాళ్లు, హోటళ్ళు, మూసివేసారు. జిల్లా కలెక్టరు కార్యాలయంతో సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఆందోళన కారులు మూసివేయించారు. ఏలూరు నగరంలో వైసిపి నేతలు కోటగిరి శ్రీధర్, మధ్యాహ్నావు బలరాం, ఈశ్వరి బలరాంలను పోలీసులు హౌస్ అరెస్టు చేసారు. వైసిపి నాయకులు, సిపిఎమ్, సిపిఐ, ఐఎఫ్‌టియు, పిడియస్‌యు, జనసేన, కాంగ్రెస్ కార్యకర్తలు పలు దఫాలుగా స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ చేరుకుని ధర్నాలు నిర్వహించారు. వైసిపి, వామపక్ష నాయకులు గురువారం ఉదయం వేకువ జాము నుంచే బస్సుల రాకపోకలను నిలిపివేసారు. జిల్లా ఎస్‌పి ఎమ్. రవిప్రకాష్ ఆధ్వర్యంలో 5 డివిజన్లకు చెందిన డిఎస్‌పిలు, ఎఎస్‌పి రత్న, అడిషనల్ ఎస్‌పి మహేష్ కుమార్, సిఐలు, ఎస్ఐ లు, హోంగార్డులు జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నిడదవోలు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు, నర సావురం పట్టణాలలోను, జిల్లాలోని వేలేరుపాడు, కుకునూరుతో సహా 48 మండలాలలోను రాష్ట్ర బంద్ ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగింది.

గ్రామాల్లో కనీస మౌలిక సౌకర్యాలు : సిఎస్



అమరావతి, సూర్య బ్యూరో : రాష్ట్రంలో నేషనల్ రూర్బన్ మిషన్ కింద 2016-2020 ఐదేళ్ల కాలానికి ఎంపిక చేసిన గ్రామ పంచాయితీల్లో కనీస మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం వెలగవూడి సచివాలయంలో ఈ పథకంపై ఏర్పాటైన రాష్ట్ర స్థాయి ఎంపవర్డ్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈపథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే అగ్రి పోసెసింగ్, ఆగ్రో సర్వీసెస్, స్టోరేజి అండ్ల వేర్ హౌసింగ్, పూర్తి పరికరాలతో కూడిన మొబైల్ హెల్తు యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక గ్రామాల్లో వీధుల్లో డ్రైన్లు, వీధిలైట్లు ఏర్పాటుకు, ఇంటర్ విలేజి రోడ్డు కనక్టవిటీకి చర్యలు చేపట్టాలని సిఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అదనవు పౌష్టికాహారాన్ని అందించేందుకు కూడా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈసమావేశంలో ముఖ్యకార్యదర్శులు ఎస్‌ఎస్ రావత్, నీరబ్ కుమార్ ప్రసాద్, కెఎస్. జవహర్ రెడ్డి, పంచాయితీరాజ్ కమీషనర్ బి.రామాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అవసరమైతే పొత్తు వదులుకునేందుకు సిద్ధం



విశాఖపట్నం, సూర్య బ్యూరో : రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీను అమలు చేయాల్సిందేనని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంపీల పోరాటానికి మద్దతుగా రాష్ట్రంలో నిరసనలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర బంద్ కారణంగా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ముందుగానే పాఠశాల లకు సెలవు ప్రకటించామన్నారు. రాష్ట్ర ప్రయోజ నాల కోసం అవసరమైతే బిజెపితో పొత్తు వదులు కునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రం దిగి రాకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధమని విలేకరుల సమావేశంలో చెప్పారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పార్లమెంటులో తమ పోరాటం కొనసాగుతుంద టీడీపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ స్పష్టం చేశారు. రాజ్యసభలో సుజనా చౌదరి ప్రసంగాన్ని విజయసాయిరెడ్డి అడ్డుకోవడం దారుణమన్నారు. విభజన హామీలపై కేంద్రం మరింత స్పష్టత ఇవ్వాలని గట్టిగా కోరుతున్నామన్నారు. పార్లమెంటులో రేవు కూడా నిరసన వ్యక్తం చేస్తా మని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కృష్ణా జిల్లా పెనుమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వినూత్నంగా నిరసన చేపట్టారు. ఉయ్యూ రులో చేప ట్టిన నిరసన ప్రదర్శనలో భాగంగా గుండు కొట్టించుకున్నారు. ఏపికి న్యాయం చేయాలని నాలుగు రోజులుగా టీడీపీ ఎంపీలు పార్లమెంటులో ఆందోళన చేస్తున్నా కేంద్రం పట్టించు కోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు కేంద్రానికి తాకాలన్న ఉద్దేశంతోనే నిరసన చేపట్టినట్లు తెలిపారు.

బాధ్యతను విస్మరిస్తే ఉద్యమం తప్పదు



- మోడీ ప్రభుత్వంపై తిరగబడ్డ తెలుగు తమ్ముళ్లు
- కేంద్ర బడ్జెట్‌ను నిరసశిస్తూ ఆందోళన బాట
- విభజన చట్ట హామీలు అమలు చేయాలని డిమాండ్
- ఏపిని ఆదుకోవాల్సిన బాధ్యత మోడీపై ఉంది
- ర్యాలీలో పాల్గొన్న మంత్రి శిద్ధా, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, సూర్యప్రతినిధి : విభజన చట్టంలో హామీలను అమలు చేసి ఆంధ్రప్రదేశ్‌ను అన్నీ విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత బీజేపి ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఒంగోలు శాసన సభ్యులు ఆధ్వర్యంలో పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన అన్యాయంపై పోరాడుతున్న యంపీలకు మద్దుతుగా సంఘీభావంగా నిరసన ర్యాలీ చేపట్టారు. నగరంలోని ఎన్‌టీఆర్ భవన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో మంత్రి శిద్ధా రాఘవరావు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ప్లకార్డులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పార్టీ కార్యాలయం నుంచి అద్దంకి బస్టాండ్ వద్ద ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహం వద్దకు నిరసన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా రాఘవరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను బీజేపి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. విభజన చట్టం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యపు ధోరణిలో ఉండటం సరైన పద్ధతి కాదన్నారు. నాలుగేళ్ల నుంచి ప్రతీ బడ్జెట్‌లో ఏపికి అన్యాయం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు మోడీని కలిసినా వారిలో ఎలాంటి స్పందన లేదన్నారు. రాష్ట్ర విభజన జరిగి ఆర్థిక లోటులో ఉన్న ఏపిని పూర్తి స్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బాధ్యతను గుర్తెరిగి విభజన చట్ట హామీలు, ప్రత్యేక ప్యాకేజీ నిధులు వెంటనే ఇవ్వాలని కోరారు. లేదంటే తమ హక్కులపై ఉద్యమ పోరుకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాసన సభ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు కొమ్మూరి రవిచంద్ర, షేక్ కరిముల్లా, రావుల పద్మజ, పటాన్ హనీఫ్ ఖాన్, తెలుగు మహిళలు, నగర అధ్యక్ష, కార్యదర్శులు కొటారి నాగేశ్వరరావు, దాయినేని ధర్మ, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోము వీర్రాజుకు అమిత్ షా వార్నింగ్



అమరావతిసూర్యప్రతినిధి : బీజేపీ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుపై సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇది టీడీపీ-బీజేపీ బంధంపై దుమారం రేవుతోంది. ఇదే విషయంపై టీడీపీ నేతలు అమిత్ షాకు ఫిర్యాదు చేశారు. పార్లమెంటులో ఆందోళన చేస్తున్న టీడీపీ ఎంపీలను బుజ్జగించేందుకు బీజేపీ తన వంతుగా ప్రయత్నిస్తోంది. అటు రాజ్‌నాథ్ సింగ్, ఇటు అమిత్ షాలు కేంద్రమంత్రి సుజనా చౌదరి, సి.ఎం చంద్రబాబుతో మాట్లాడుతున్నారు. వారి మధ్య చర్చల్లో సోము వీర్రాజు నోరు జారిన అంశాలు వచ్చాయంటున్నారు. ఆ సంగతి పూర్తిగా తెలుసుకున్న అమిత్ షా తమ పార్టీ నేత వీర్రాజుకు నోరు అదువులో పెట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. చంద్రబాబుపై వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని అమిత్‌షా ఆదేశించారు. సోమువీర్రాజుకు అమిత్‌షా వార్నింగ్ అందుకు సమాధానం ఇచ్చేందుకు ఆయన సిద్ధమవడం ఇవ్వుడు బీజేపీలో చర్చనీయాంశమైంది.

మార్చి 5 నుంచి ఏపి అసెంబ్లీ సమావేశాలు

వెలగవూడి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు మార్చి 5 తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. 8వ తేదీన సభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఉగాది, రెండవ శనివారం, ఆదివారాలు మినహాయించి 16 పనిదినాలలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. 28వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుతో అసెంబ్లీ సమావేశాలు ముగుస్తాయి. ఇందుకు సంబంధించి వెలగవూడిలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

అపసవ్యం ఆలోచన ఆపండిక



జీవితం అనే యుద్ధంలో ప్రతికూల ఆలోచనలు అనే శత్రువులు మనపై దాడి చేయడానికి ఎప్పుడూ పొంచి ఉంటాయి. పౌరాణిక యుద్ధాలలో ఒక ఆయుధాన్ని మరొక ఆయుధం జయించేది. శత్రువు అగ్ని బాణం వేస్తే కథానాయకుడు నీటి బాణం వేసి ఆర్పేవాడు. ప్రతికూల ఆలోచన బాణం మన వైపు దూసుకువస్తే అనుకూల ఆలోచన అనే అసాధారణమైన బాణాన్ని అందుకోండి

మన మనసు మనం పెంచుకునే పూల తోట లాంటిది అంటారు ప్రఖ్యాత రచయి త రాబిన్శర్మ. అవును నిజమే పూల తోటను ఎంతబాగా చూసుకుంటే అంత అందంగా వికసిస్తుంది. అదే నిర్లక్ష్యం చేస్తే ఆ తోటలో కలుపుమొక్కలు పుట్టుకొస్తాయి. అలాగే వదిలేస్తే.. కలుపుమొక్కలు పెరుగుతూనే ఉంటాయి. కొన్నాళ్లకు తోట అనే పదానికే అర్థం లేనట్టుగా తయారవుతుంది అంటారాయన. కలుపుమొక్కలను తొలగించాలంటే పాజిటివ్ థింకింగ్ ఒక్కటే సరైన ఆయుధం. అనుకూలమైన ఆలోచనలతో మన మైండ్లో ఉన్న కలుపు మొక్కల్లాంటి నెగిటివిటీని దూరం చేసుకుంటే శక్తివంతంగా ఎదుగుతాం. ప్రతిభ సమానంగా ఉన్నవారందరిలోనూ పరాజితుల నుంచి విజేతలను వేరుచేసేది వారి ఆలోచనలే.

ఆలోచనే మొదటి మెట్టు

మన ఆలోచనలను విత్తుగా నాటితే అది చర్యఅనే మొక్కలా పెరుగుతుంది. ఆ చర్య దాన్ని మళ్లీ విత్తుగా నాటితే అది అలవాటు అనే మొక్కలా పెరుగుతుంది. ఆ అలవాటునే విత్తితే అదినడవడిక అనే పంటలా ఫలిస్తుంది. ఆ నడవడికనే నాటితే అది మన అదృష్టాన్నే మార్చివేస్తుంది. అంటే ముందుగా మన మైండ్లో ఒక ఆలోచన ఉదయించాలి. రోజూ ఉదయం ఐదు గంటలకే నిద్రలేవాలనే ఆలోచన వచ్చిందనుకుందాం. అదే ఆలోచన రోజూ కలిగితే ఒక రోజు అనుకున్న సమయానికే మేల్కొంటాం. పనులను చకచకా చేసేస్తాం. అదే రోజూ త్వరగా నిద్రలేవడం అనేది అలవాటుగా మారి, పనులన్నీ సక్రమంగా చేస్తూ ఉంటే కొన్నాళ్లకు అది ఒక క్రమశిక్షణ అలవడేలా చేస్తుంది. చివరకు అది మన క్యారెక్టర్నే మార్చివేస్తుంది. అదే ఒకరిలో మద్యం తాగాలి అనే ఆలోచన కలిగిందనుకుందాం. ఒకరోజుతో తాగడం మొదలుపెట్టి, దానిని రోజూ ఓ అలవాటుగా తాగుతూ పోతే చివరకు అతని క్యారెక్టర్ అందరిలోనూ తాగుబోతుగా ముద్రపడే అవకాశం ఉంది. అందుకే మొదట మైండ్లో ఉదయించే ఆలోచన మంచి, చెడు ఎలాంటి క్యారెక్టర్ను సృష్టిస్తుందో మనకు మనమే చెక్ చేసుకోవాలి.


నెగిటివ్ చీడ

నెగిటివ్ ఆలోచనలు చీడపురుగుల్లాంటివి. అవి ఎప్పుడూ మైండ్ను తొలుస్తూనే ఉంటాయి. పాజిటివ్ ఆలోచనలతోనే వాటిని ఎదుర్కోగలం.

ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను, భర్తను భార్యను, ఉద్యోగిని పై అధికారి తిట్టడం, దూషించడం వంటివి చూస్తుంటాం. వారి మాటలు, ప్రవర్తన మనలో ఎంతో నెగిటివిటీని నింపవచ్చు. ఇలాంటప్పుడు నిరాశ నిస్పృహలకు లోనైతే మరింత కుంగుబాటు తప్పదు. మనల్ని మనం మరింత శక్తివంతంగా మలుచుకోవాలంటే ఆ నిరాశను దూరం చేసుకోవాలి.

నా బాగు కోసమేగా ఇలా జరిగింది. వారంత నెగిటి వ్‌గా మాట్లాడినంత మాత్రాన ఇప్పుడు కోల్పోయిందేముంది.. దీనిని సవాల్‌గా తీసుకొని ఇంకాస్త ఉన్నతంగా ఎదగడానికి ప్రయత్నం చేద్దాం అని ఎప్పటికప్పుడు మనల్ని మనం అనుకుంటూ ప్రోత్స హించు కుంటే ఉంటే కొత్త ఉత్సాహం చెంతకు చేరుతుంది. మరింత బాగా పని చేసి, శక్తివంతుల మవుతాం.

లోకంలో రకరకాల మనస్తత్వాలు గల వారు ఉంటారు. వారికి తోచినట్టు వారు మాట్లాడుతుంటారు. ప్రవర్తిస్తుంటారు. వీలైతే అలాంటి వారి నుంచి దూరంగా ఉండాలి. వారి స్థానాన్ని పాజిటివ్గా ఉండే వారితో భర్తీచేయాలి. ఏ కారణంగానైనా మనలో నెగిటివిటీ తొంగిచూస్తే ఒక్క పాజిటివ్ ఆలోచనతో దానిని రీప్లేస్ చేస్తే సరి అనుకూలమైన ఆలోచనలతో జీవితం ఆనందంగా మారినట్టే. ఆశావాద దృక్పథంతో వ్యవహరించే మనుషుల మధ్య ఉంటే నిరాశావాదం మెల్లగానైనా తప్పుకుంటుంది.



గుడికి వెళ్లడమో, నచ్చిన సినిమా చూడటమో, కొత్త వంటకం చేయడమో, పుస్తకం చదవడమో ఏదైనా మనసుకు నచ్చినపనిని చేస్తూ ఉండాలి. ఆ పనిలో కలిగే సంతృాఎప్తి నిరాశను తరిమికొడుతుంది.

శుభ్రంగా ఉన్న కాఫీ గ్లాసు లాంటిది మన మైండ్. కాఫీ తాగిన ప్రతిసారి ఆ గ్లాసును శుభ్రం చేసుకోవాలి. అలా కాకుండా అదే గ్లాసులో మళ్లీ మళ్లీ కాఫీ పోసుకొని తాగితే ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరు ఆలోచించగలిగితే మన మైండ్ మనకు అర్థమైపోతుంది. పాజిటివ్ ఆలోచనలు మళ్లీ మళ్లీ రానిస్తే మన మైండ్ అలాగే తయారవుతుంది. నాకు మంచి జరగాలని నేను కోరుకోకపోతే ఈ ప్రపంచంలో ఎవ్వరూ కోరుకోరు అనుకున్నా పాజిటివ్ ఆలోచనలతో జీవితం హ్యాపీగా గడిచిపోతుంది. మన బలం, బలహీనతలేంటో ఎవరికి వారు అనలైజ్ చేసుకోగలగాలి. అప్పుడే బలహీనతలను తగ్గించుకునే ప్రయత్నం చేయగలం. మరింత శక్తివంతులుగా మారగలం.

అందుకే నెగిటివ్ ఆలోచన లను దరికి రానీయకుండా బలహీ నతల ను దాటడానికి మనల్ని మనమే ప్రోత్సహించుకోవాలి. అలాగే మన బలాల ఖను గుర్తించి వాటిని ఇంకా బాగా వాడుకోవాలి. ఒంటరిగా ఉండటంలో వచ్చే నిరాశాపూరితమైన ఆలోచనలను వదిలించు =కోవాలంటే నలుగురితో కలివిడిగా ఉండాలి. వీలైనంతవరకు సహోద్యోగులతోనో, బంధుమిత్రులతోనో, ఇరుగు పొరుగువారితోనో.. మాట్లాడుతూ, నవ్వుతూ, నవ్విస్తూ ఉండాలి.

ఇచ్చిపుచ్చుకునే ధోరణి పాజిటివ్‌నెస్‌ను పెంచుతుంది. మనకు అందరూ ఉన్నారు అన్న భరోసాను ఇస్తుంది.

మన ఆరోగ్యం కోసం సలహాలెందుకు?

మనం ఆరోగ్యంగా ఉండడానికి ఎప్పుడూ ఓ డాక్టర్, ఓ న్యూట్రీషనిస్ట్, ఒక వ్యాయామ కోచ్ సలహాల కోసమే ఎదురు చూడనక్కరలేదు. మంచి జీవన శైలిని పాటిస్తు పోషకాహారం తీసుకుంటు సరైన వ్యాయామం చేస్తే చాలా ఆరోగ్యంగా ఉండవచ్చు.

కొంతమంది ఆయుర్వేద వైద్యులు చెబుతున్నట్టు కందమూలాలు తింటూ కడుపు కట్టేసుకోనక్కరలేదు.

మనకు కాఫీ తాగే అలవాటు ఉంటే రోజుకు రెండు మూడు కప్పుల కాఫీ తాగవచ్చు.

మనకు మందు తాగే అలవాటు ఉంటే రోజుకి ఒక్క గ్లాసు వైన్ తాగటం కూడా ఆరోగ్యానికి మంచిదే. అయితే ఒక్క గ్లాస్ తో ఆగగలగాలి.

వైట్ రైస్ కి, వైట్ బ్రెడ్ కి, షుగర్ కి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

రోజూ నాలుగు రంగులకు చెందిన పండ్లు, కూరగాయలు తినడం మంచిది.

టొమాటోలు తినడం కూడా చాలా మంచిది.

సాంప్రదాయ వైద్యంలో నోటికి రుచిగా ఉండేవన్నీ ఆరోగ్యానికి హానికరమని అంటారు, కాని అది నిజం కాదు..

ఎర్ర ద్రాక్షలు, డార్క్ చాక్లెట్లు, ఉల్లిపాయలు, వాల్ నట్స్ తినడానికి రుచిగా ఉంటాయి, ఆరోగ్యానికి మంచివి.

మీకు చేపలు తినే అలవాటు ఉంటే ఎక్కువగా తినండి. అందులో ఉండే మెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మీ ఆరోగ్యానికి, మీచర్మ సంరక్షణకు చాలా మంచిది.



అలాగే మీ జీవన శైలిని కొంత మార్చుకోండి.

రోజుకు కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోండి.

పొగ తాగే అలవాటు ఉంటే వెంటనే మానండి. పొగ తాగుతున్న వారికి కూడా దూరంగా ఉండండి.

బయిటనుండి వచ్చాక సోప్ తో చేతులు శుభ్రంగా కడుక్కోండి. ప్రమాదకర బ్యాక్టీరియా నుండి రక్షణ ఉంటుంది.

మనసిక ఒత్తిడినుండి వీలైనంతగా దూరంగా ఉండంది. కోపాన్ని అధిగమించే పద్ధతులని అలవాటు చేసుకోండి. వీలైతే దానికోసం ఓ పెంపుడు జంతువును పెంచుకోండి.

నవ్వే సందర్భం వస్తే వీలైనంత ఎక్కువ సేపు నవ్వడానికి ప్రయత్నించండి.

ఎండలో వెళ్ళేటప్పుడు సన్ గ్లాసస్ ధరించండి.

పుస్తకాలు చదవడం, నాటకాలు, సినిమాలు చూడడం, క్రాస్ వర్డ్ పజిల్స్ పూర్తి చేయ్యడం అలవాటు చేసుకోండి. దాని వల్ల ఉల్లాసంగా ఉండటమే కాకుండా మీజ్ఞాపక శక్తి మెరుగవుతుంది.

విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం సప్లిమెంట్స్ తీసుకోవటం మరచిపోవద్దు.

జాగ్రత్తగా వాహనం నడపండి.

జీవిత భాగస్వామితోనే మంచి లైంగిక జీవితం గడపండి.

మన జీవితంలో జరిగిన భాధకర సంఘటనలను వీలైనంత త్వరగా మరచిపోతూ, సంతోషం కలిగించే సంఘటనలను తరచు గుర్తుకు తెచ్చుకోండి. వీటిని పాటిస్తే మీ జీవితం ఆనందమయమవుతుంది.

ఇలా చేస్తే.. ఫులిపిరులు ఔట్



శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వలన పులిపిరులు వస్తాయి అలాగే కొన్ని క్యాన్సర్‌కి కూడా దారి తీస్తాయి. అయితే ఈ పులిపిరులు తగ్గించుకోవడానికి సహజ పద్ధతుల్లో కొన్ని చిట్కాలను తెలుసుకుందాం. వెల్లుల్లి పేస్ట్ నుండి రసాన్ని తీసి ఈ రసాన్ని తీసి ఈ రసాన్ని పులిపిరులు ఉన్న చోట రాస్తూ ఉండాలి ఇలా కొన్ని రోజులపాటు చేయడం వలన పులిపిరులు తగ్గిపోతాయి.

★ యాపిల్ సైడ్ వెనిగర్ లో కొన్ని నీళ్ళు కలిపి ఈ మిశ్రమంలో దూదిని ముంచి పులిపిరులుల మీద కొన్ని రోజుల పాటు అప్లై చేయడం వలనపులిపిరులు మచ్చలసహా పోతాయి.

★ రాత్ర పడుకునే ముందు అరటి పండు ను ముక్కలుగా కోసి ఆ ముక్కనుపులిపిరులపై పెట్టీ దానిపై అరటి తొక్క పెట్టీ ప్లాస్టర్ వేయాలి ఉదయం లేవగానే తీసేయాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేయడం వలన పులిపిరులు ఊడిపోతాయి.

★ అల్లం రసం లో కొద్దిగా కొత్త సున్నం కలిపి పులిపిరుల మీద పెడితే ఏవి ఊడిపోతాయి.

★ కళ్ళు ఉప్పులో ఉల్లిపాయ ముక్కను ముంచి పులిపిరుల మీద రుద్దడం వల్ల పులిపిరులు ఊడిపోతాయి.

★ ఆవునెయ్యి లో ఉత్తరేణి ఆకుల పొడి మరియు తులసి ఆకుల పొడి కలిపి పులిపిరులు ఉన్నచోట అప్లై చేస్తూ ఉండడం వలన పులిపిరులు తగ్గిపోతాయి.

★ క్యారెట్ జ్యూస్ లో ఉసిరి జ్యూస్ కలిపి పులిపిరులు ఉన్నచోట అప్లై చేయాలి దీనివలన కూడా పులిపిరులు పోతాయి.

★ కలబంద గుజ్జును పులిపిరిపై పెట్టీ దానిమీద కొంచెం దూదిని ఉంచి ప్లాస్టర్ వేయాలి ఇలా కొన్ని రోజుల పాటు చేయడం వల్ల పులిపిరులు పోతాయి.

★ ఆముదం లో కొద్దిగా బేకింగ్ సోడా మరియు వెనిగర్ వేసి కలిపిన మిశ్రమాన్ని పులిపిరులు ఉన్నచోట కొన్ని రోజుల పాటు అప్లై చేసి ఉదయాన్నే కడిగేయాలి

ఇది రోజూ ఒక్క స్పూన్ తింటే

మోకాళ్ల నొప్పులు మాయం..!



చాలా మందికి చలికాలంలో కీళ్లనొప్పులు కీళ్ల వావులు వస్తూ ఉంటాయి. చలికి ముడుచుకొని రోగనిరోధక శక్తి తగ్గుతుంది. కీళ్ళవాతము వస్తుంది .ఇలాంటప్పుడు కీళ్లు కదిలేటు వంటి వ్యాయామాలు చేయడం మంచింది .శరీరంలో బాక్టీరియా ప్రవేశించినప్పుడు జాయింట్స్ లలో ఇన్ఫ్లమేషన్ వస్తుంది. దీనివలన జాయింట్స్ దెబ్బ తింటాయి ఒకసారి జాయింట్ పెయిన్స్ వస్తే కనుక తిరిగి కోలుకోవడానికి చాల టైం పడుతుంది .ఈ వ్యాధి వచ్చినవారు చాల అలసటకు గురవుతారు ఉదయం పూట జాయింట్స్ లలో భరించరాని నొప్పి వస్తుంది. కనుక ప్రారంభ దశలోనే గుర్తించి ట్రీట్మెంట్ తీసుకోవడం మంచిది. నీరసం బడలిక రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. ఆహారపు అలవాట్లు మరియు జీవన మార్పులు చేయడం ద్వారా కీళ్లనొప్పులనుండి ఉపశమనం పొందవొచ్చు. అర్టిఫిషల్ షుగర్స్ డైరీ ప్రొడక్ట్స్ కార్న్ ఆయిల్స్ గుడ్డు వంటి పదార్థాలని తీసుకుకపోవడం మంచిది. ఫైనాపిల్ మన శరీరములోని గాయాలను నొప్పులను తగ్గిస్తుంది. ఆరంజ్ లో ఉన్న సీ విటమిన్ కీళ్ళనొప్పుల నివారణలో బాగ సహకరిస్తుంది కొన్ని చిట్కాల ద్వారా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందవొచ్చు.

కోడిగుడ్డు తెల్లసొనలో కొద్దిగ కలబండ గుజ్జుని కలిపి ఈ మిశ్రమాన్ని నొప్పులున్నచోట రాయాలి ఇలా చేయడం వలన నొప్పుల నుండి తక్షణ ఉపశమనం కలుగుతుంది. అలాగే గోరువెచ్చని పాలలో కొద్దిగా ఆముదము కలువుకుని త్రాగటం వలన కీళ్లనొప్పులు మరియు వావులు తగ్గుతాయి. ఒక బంగాళాదుంపను ముక్కలుగా కొసి బౌల్ లో వేసి నీరు పోసి రాత్రంతా నానబెట్టి పొద్దున్నే ఆ నీటిని వడపోసుకొని పరగడుపున క్రమం తప్పకుండా కొద్దిరోజులు త్రాగటం వలన మొకాళ్ళ నొప్పులు దూరమవుతాయి.

మీ పళ్ల మీద మరకలు హుష్

మనిషి ముఖంలో మరో అందమైన భాగం అందమైన దంతాల వరుస ఎంతో అందంగా ఉంటుంది. అయితే దంతాలు అందంగా ఉన్నా, పళ్ళు పచ్చగా గార పట్టి ఉంటే పదిమందిలో హాయిగా నవ్వలేము. అందుకే, ఎప్పుడూ పళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చాలా మంది వారి దంత సంరక్షణ కోసం రెగ్యులర్ గా దంత వైద్యుడిని కలుస్తుంటారు. చాల మంది రోజులో రెండు సార్లు బ్రెష్ చేసుకోవడం చేస్తుంటారు. అందుకే వారి దంతాలు తెల్లగా మిళమిళలాడుతూ ఆరోగ్యంగా ఉంటాయి.



అయితే మరికొందరికి ఎన్ని జాగ్రత్తలు తీసుకొన్న వారి దంతాలు అంత తెల్లగా కనబడవు, పసుపుపచ్చగా గార పట్టి కనబడుతుంటాయి. మరి ఈ సమస్యకు పరిష్కారం మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే కేవలం 3,4 నిమిషాల్లోనే మీ దంతాలను తెల్లగా మిలమిళ మెరిసేలా చేయవచ్చు.

పచ్చగా ఉన్న దంతాలను తెల్లగా కనిపించేలా చేసేందుకు కేవలం ఈ రెండు పదార్థాలను తీసుకుంటే చాలు. మీ పళ్ళకి పట్టిన గార తొలగిపోతుంది.

అందులో మొదటిది బేకింగ్ సోడా, మరియు నిమ్మరసం. ఒక చిన్నపాటి బౌల్‌లో ఒక స్పూన్ బేకింగ్ సోడాను తీసుకోవాలి. దానికి సగం నిమ్మకాయ నుంచి తీసిన రసాన్ని కొద్ది కొద్దిగా కలపాలి. చివరకు బేకింగ్ సోడా నిమ్మరసంలో పారదర్శకంగా కరిగి ఓ ద్రావణంలా తయారవుతుంది. ఈ ద్రావణంలో కొద్ది భాగాన్ని చేతి వేలిపై తీసుకుని దాంతో దంతాలపై బ్రష్ చేసినట్టు చేయాలి. అనంతరం నీటితో నోటిని పుక్కిలించాలి. అంతే, క్షణాల్లోనే దంతాలు తెల్లగా మారిపోవడం ఖాయం ఇంకెందుకు ఆలస్యం వెంటనే పని ప్రారంభించండి.

లో బిపితో బాధపడుతున్నారా?



బ్లడ్ ప్రెషర్ లేదా లో బిపికి కారణం డీ హైడ్రేషన్ కూడా కావచ్చు, కావున అధికంగా నీటిని తాగటం చాలా మంచిది. శరీరంలో ఉండే ద్రావణాలు చమట, వాంతులు లేదా తరచుగా మూత్ర విసర్జన ద్వారా కోల్పోవటం జరుగుతుంది. ఇలా కోల్పోయిన ద్రావణాలను నీటిని తాగటం ద్వారా బదిలీ చేయవచ్చు. నీరు కాకుండా పండ్ల రసాలను కూడా తాగవచ్చు.

శరీరాన్ని చల్లగా ఉంచుకోండి : మన చుట్టూ ఉండే వాతావరణం యొక్క ఉష్ణోగ్రతలు కూడా లో కి కారణం అవుతాయని మీరు గుర్తించలేకపోవచ్చు కానీ ఇది నిజం. కావున వెంటనే మీ శరీరాన్ని చల్లగా ఉంచుకోండి. మెడ చుట్టూ మంచుగడ్డలను ఉంచుకోవటం ద్వారా మీ శరీర వ్యవస్థలను చల్లబరచవచ్చు. అధికంగా ఉక్కగా లేదా చమట వచ్చే ప్రాంతంలో ఎక్కువ సమయం పాటూ ఉండకూడదు.

ఆహార పదార్థాలు : శరీరాన్ని హైడ్రేటేడ్‌గా ఉంచే పండ్లు మరియు కూరగాయలను తినటం ద్వారా రక్తపోటును పెంచుకోవచ్చు. కొన్ని సార్లు మినరల్ మరియు విటమిన్ లోపాల వలన కూడా లో బిపి కలగవచ్చు కావున పండ్లు మరియు కూర గాయ లను ఎక్కువగా తినటం వలన మినరల్ మరియు విటమిన్ లను భర్తీ చేయవచ్చు.

విటమిన్‌లు : విటమిన్ ", విటమిన్ '12' మరియు '9' లు ఆరోగ్యకర రక్తపోటుకు అవసర మని మీకు తెలుసా? అవును ఈ విటమిన్ లు అన్ని చాలా ముఖ్యం. ఇవి మాత్రమే కాకుండా, క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్ ఫోలిక్ ఆసిడ్ అధికంగా కలిగి ఉండే ఆహార పదార్థాలను తినటం వలన ఆరోగ్యకర రక్త పోటును నిర్వహించవచ్చు. విటమిన్ '12' రక్తపోటు క్రమబద్ధీకరించటమే కాకుండా, ప్రసరణ వ్యవస్థలో ఇన్ఫ్లమేషన్ కలగకుండా చూస్తుంది.

వ్యాయామాలు : రోజు వ్యాయమాల వలన శరీరం ఫిట్‌గా ఉంచటమే కాకుండా, హృదయ సంబంధిత భాగాలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, రక్తపోటు కూడా సాధారణ స్థాయిలకి తీసుకువస్తాయి. రోజు వ్యాయామాలు చేయటం వలన రక్తపోటును ఆరోగ్యకర స్థాయిలో నిర్వహించవచ్చు

సూర్య సినిమా

స్టైలిష్ స్టార్ మాగ్జిమమ్ ఎఫర్ట్



అల్లు అర్జున్ తాను చేసే ప్రతి సినిమాలో తను పెట్టగలిగిన ఎఫర్ట్స్ మొత్తం పెడతాడు. ముఖ్యంగా ఫైట్స్, డాన్సుల్లో తనదైన ముద్ర వేస్తుంటాడు. అందుకే తన ప్రతి సినిమాతో తన మార్కెట్‌ని ఇబ్బడి ముబ్బడిగా పెంచుకుంటున్నాడు. ఇప్పటికే మలయాళంలో అక్కడి సూపర్ స్టార్స్‌కి దీటైన స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ స్టైలిష్ స్టార్.. ఇప్పుడు తమిళ్, హిందీ భాషల్లోనూ దృష్టి పెడుతున్నాడు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆంగ్ల పత్రిక మాక్సిమ్ అల్లు అర్జున్ ముఖ చిత్రంతో తాజా సంచిక వెలువరించింది. ఆలు అర్జున్ క్రేజ్‌కిది అద్దం పడుతోంది!

ఏ పూజ చేస్తోందో ఏ మంత్రమేస్తోందో?



మహేష్ బాబుతో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో అశ్వినిదత్–దిల్ రాజు సంయుక్తంగా నిర్మించే చ్రితంలో హీరోయిన్‌గా ఎంపికైన వూజ హెగ్డే.. ఎన్టీఆర్–త్రివిక్రమ్ కలయికలో త్వరలో సెట్స్‌కి వెళ్లనున్న చిత్రంలోనూ ఛాన్స్ కొట్టేయడం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం గోపికృష్ణ మూవీస్ బ్యానర్‌పై యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో జిల్ ఫేమ్ రాధాకృష్ణ దర్శకత్వంలో రెబల్‌స్టార్ కృష్ణంరాజు నిర్మిస్తున్న చిత్రంలోనూ హీరోయిన్‌గా వూజా హెగ్డే ఎంపికయ్యింది తెలుస్తోంది. ప్రస్తుతం 'సాక్ష్యం' సినిమాలో సాయి శ్రీనివాస్ సరసన నటిస్తున్న ఈ భామ 'రంగస్థలం'లో రామ్ చరణ్ కత్తి లాంటి ఐటెం సాంగ్ చేస్తున్న విషయం తెలిసిందే!

ప్రతి ఫ్రేమ్‌లో వినాయక్ సర్ మార్క్ కనిపించే ఇంటిలిజెంట్‌తో నేను కూడా మంచి మార్కులు కొట్టేస్తాను!



మెగా మేనల్లుడిగా 'పిల్లా నువ్వు లేని జీవితం'తో తెలుగు తెరపైకి దూసుకు వచ్చిన సాయి ధరమ్ తేజ్ ప్రతి చిత్రంతో తన ప్రతిభను నిరూపించుకుంటూ వస్తున్నాడు. సాయి ధరమ్ చేసిన సినిమాలు కొన్ని ఫెయిల్ అయి ఉండొచ్చు. కానీ హీరోగా అతను మాత్రం ఎప్పుడూ ఫెయిల్ అవ్వలేదు. సాయి ధరమ్ నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా ఒక రేంజ్‌లో వసూళ్లు సాధించడం సాయి ధరమ్ కున్న క్రేజ్‌కి అద్దం పడుతుంది. అలాంటి సాయి ధరమ్ వినాయక్ లాంటి మాస్ డైరెక్టర్‌తో జత కట్టి.. ఆ సినిమాని సి.కళ్యాణ్ లాంటి డేరింగ్ ప్రొడ్యూసర్ నిర్మిస్తే.. ఆ సినిమాకి ఎంత క్రేజ్ ఉంటుందో నిరూపిస్తున్న చిత్రం 'ఇంటిలిజెంట్'. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భాన్ని వురస్కరించుకొని మెగా హీరో సాయి ధరమ్ తేజ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు..

.. నా పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పను కానీ.. చాలా ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. నా క్యారెక్టర్ నేమ్ "ధరమ్ తేజ్". ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, చిన్నప్పట్నుంచి ఏ పనినైనా తనకు అనుకూలంగా మలుచుకుంటూ ఉంటాడు. ఎలాంటి సమస్యనైనా తెలివితో సాల్వ్ చేస్తాడు. సో క్యారెక్టరైజేషన్‌కి సూట్ అవ్వడంతోపాటు, స్టోరీకి కూడా సింక్ అవ్వడంతో "ఇంటిలిజెంట్" అనే టైటిల్ పెట్టాం.

.. నేనెప్పుడు నా తదుపరి సినిమాలు ఇలా ఉండాలి, ఈ దర్శకుడితో ఉండాలి అని ప్లాన్ చేసుకోను. కథ నచ్చితే చేసేయడమే. అయితే.. "ఇంటిలిజెంట్" విషయంలో మాత్రం నేను షాక్‌కు గురైన అంశం ఏంటంటే.. వినాయక్ గారి దర్శకత్వంలో సినిమా చేయడం. ఈ ఆలోచన ఎప్పట్నుంచో ఉన్నప్పటికీ.. చిరంజీవిగారి 150వ సినిమా తర్వాత నాతో సినిమా తీస్తారని మాత్రం అస్సలు ఎక్స్ పెక్ట్ చేయలేదు.

.. నా మునుపటి నాలుగు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. అందులో "జవాన్, తిక్క" చిత్రాలు కాస్త భిన్నంగా ప్రయత్నించినా ఫెయిల్ అయ్యాయి. కారణాలు ఏవైనా అయ్యుండొచ్చు సినిమాలు ఫ్లాప్ అవ్వడం అనేది మాత్రం నా కెరీర్ మీద చాలా ప్రభావం చూపాయి. అయితే.. జరిగిన తప్పులను ఎనలైజ్ చేసుకొని భవిష్యత్‌లో అలాంటి తప్పులు మళ్ళీ రిపీట్ అవ్వకుండా జాగ్రత్తలు తీసుకొంటున్నాను.

.. వరుణ్ "తొలిప్రేమ", నా "ఇంటిలిజెంట్" ఒకేరోజు విడుదలవుతుందని అస్సలు అనుకోలేదు. కానీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ అయ్యాక మేం ఇద్దరం కూర్చుని మాట్లాడుకుంటూ "ఒకేరోజు ఇద్దరం మంచి హిట్ కొడదాం" అనుకొన్నాం. కానీ తర్వాత మా సినిమాల నిర్మాతలు కూర్చుని రిలీజ్ డేట్స్ ఛేంజ్ చేశారు. నేనైతే ఇప్పటికీ మా రెండు సినిమాలు మాత్రమే కాకుండా అదే రోజు విడుదలవుతున్న మోహన్ బాబుగారి "గాయత్రి" కూడా సూపర్ హిట్ అవ్వాలని కోరుకొంటున్నాను.

... సినిమాకి బడ్జెట్ అనుకొన్నదానికంటే కాస్త ఎక్కువే అయ్యింది. అయితే అదేమీ వృధాగా ఖర్చు పెట్టినది కాదు. ఔట్ వుట్ బాగా రావాలి, జనాలకి మంచి ఎంటర్ టైన్మెంట్‌తోపాటు ఒక రిచ్ ఫిల్మ్ చూశామన్న ఫీలింగ్ కలిగించాలన్న భావనతోనే ఎక్కువ ఖర్చు చేశాం. సినిమా చూస్తున్నప్పుడు పెట్టిన ప్రతి పైసా మీకు తెరపై కనిపిస్తుంది.

.. ఈమధ్య తెలుగు, తమిళంలో వస్తున్న కొత్త తరహా కథలు, కొత్త దర్శకులు సినిమాలు తీస్తున్న విధానం చూస్తుంటే సంతోషంగా ఉంది. కొన్ని సినిమాలు చూస్తుంటే.. నేను కూడా ఇలాంటి సినిమాలు చేస్తే బాగుందు అనిపిస్తుంది. అయితే.. నా దగ్గరకి మాత్రం ఎవరూ వైవిధ్యమైన కథలతో రావడం లేదు. ఎవరైనా అలాంటి కథ తీసుకొస్తారేమోనని నేను కూడా ఎదురుచూస్తున్నాను.

.. ఇండస్ట్రీలో ఉన్న యువ హీరోలందరూ నాకు మంచి స్నేహితులే. అందరితోనూ స్నేహపూర్వకంగా మెలగడం నాకు ఇష్టం. మా మధ్య ఎప్పుడూ సినిమా ముచ్చట్లు ఉండవు. ఇక "నువ్ ఇలాంటి సినిమా చెయ్" అని నేను చెప్పలేను. ఎందుకంటే.. "నువ్ నీ సినిమాలు చూసుకో" అని చెప్పే అవకాశం ఉంది. ఎందుకంటె నాకు హిట్లు లేవు కాబట్టి.

.. చిరంజీవి, పవన్ కళ్యాణ్ గార్లను ఇమిటేట్ చేయడం అనేది నా చేతిలో ఉండదు. దర్శకులు నాతో అలా చేయిస్తున్నారు. ఇప్పుడు వినాయక్ గారు వచ్చి "తేజ్ నువ్వు పవన్ కళ్యాణ్ గారిలా చెయ్" అని చెప్తే నేను చేయను అని చెప్పలేను. వాళ్ళు నాలో ఆ యాంగిల్‌ను ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. సో ఇంత క్లారిటీగా చెప్పినా సరే మళ్ళీ ఇంకోసారి "ఎందుకు ఇమిటేట్ చేస్తున్నారు?" అని అడిగితే "మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గార్లకు మేనల్లుడిగా వుట్టడం నేను చేసిన తప్పు" అని చెప్పాలేమో.

.. "రేయ్, పిల్లా నువ్వు లేని జీవితం" సినిమాల టైమ్‌లో హెయిర్ స్టైల్ విషయంలో ఇష్యూస్ వచ్చాయి. మా అమ్మకే నా హెయిర్ స్టైల్ నచ్చలేదు. "సుప్రీమ్" నుంచి స్టైల్ సరిగా సెట్ అయ్యింది. అయితే.. "తిక్క, విన్నర్, జవాన్" ఇప్పుడు "ఇంటిలిజెంట్" విషయంలో సేమ్ స్టైల్ కంటిన్యూ చేస్తున్నాను అంటున్నారు కానీ.. క్యారెక్టర్‌కి తగ్గట్లే అలా చేయాల్సి వస్తుంది తప్పితే నా ఇష్టం వచ్చినట్లు ఏం చేయడం లేదు.

.. ప్రస్తుతం కరుణాకరణ్ గారితో ఒక సినిమా చేస్తున్నాను. ఆ తర్వాత మారుతి గారితో ఒక సినిమా అనుకొంటున్నాం. అది వూర్తయ్యాక చంద్రశేఖర్ ఏలేటిగారి దర్శకత్వంలో ఒక సినిమా ప్లానింగ్ లో ఉంది.



వినోదాల సోడా.. గోలీసోడా

ఎస్.బి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై చక్రసీద్ సమర్పణలో మల్లూరి హరిబాబు దర్శకత్వంలో భువనగిరి సత్య సింధూజ నిర్మించిన చిత్రం 'సోడా గోలీసోడా'. మానస్, నిత్య నరేష్, కారుణ్య హీరో హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఫిబ్రవరి 16 న విడుదల కాబోతుంది.

ఈ సందర్భంగా నిర్మాత భువనగిరి సత్య సింధూజ మాట్లాడుతూ.. పూర్తి స్థాయి వినోదంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అన్ని వర్గాలను ఆకర్షించే కంటెంట్ ఉంది. కమర్షియల్ విలువలతో.. ఎక్కడా వెనుకాడకుండా చిత్రాన్ని నిర్మించాము. దర్శకుడు అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దాడు. సెన్సార్ నుండి క్లీన్ యూ సర్టిఫికెట్ వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 16న చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాము. 'సోడా గోలీసోడా' అందరికి నచ్చుతుందని ఆశిస్తున్నాము.. అని అన్నారు.

మానస్, నిత్య నరేష్, కారుణ్య, బ్రహ్మానందం, అలీ, కృష్ణ భగవాన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్: నందమూరి హరి, సహ నిర్మాత: భువనగిరి శ్రీనివాస్ మూర్తి, సంగీతం: భరత్, సినిమాటోగ్రఫీ: ముజీర్ మాలిక్, నిర్మాత: భువనగిరి సత్య సింధూజ, కథ–స్క్రీన్ ప్లే–మాటలు–దర్శకత్వం: మల్లూరి హరిబాబు.

2.0 బదులుగా కాలా?

సాంకేతిక కారణాల వల్ల ఏప్రిల్ లో విడుదల కావాల్సిన '2.0' మరి కొన్ని నెలలు వాయిదా పడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సమ్మర్ అడ్వాంటేజ్ మిస్సవ్వకుండా రజనీ నటించిన మరో చిత్రం 'కాలా'ని విడుదల చేయాలని భావిస్తున్నారని సమాచారం అందుతోంది. 'కబాలి' దర్శకుడు పా రంజిత్ దర్శకత్వంతో రజనీ అల్లుడు ధనుష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. 'కబాలి' చిత్రం ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా ఆ చిత్ర దర్శకుడికి మరోసారి వెంటనే అవకాశం ఇవ్వడంతో 'కాలా' చిత్రంపై మంచి అంచనాలున్నాయి!



దండుపాళ్యం దాడి.. మూడోస్సారి!

దండుపాళ్యం బ్యాచ్ అంటే సినిమా జనాల్లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. దండుపాళ్యం 1, దండుపాళ్యం 2 భారీ ఓపెనింగ్స్‌తో సూపర్ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. విభిన్నమైన కథాంశంతో, సహజమైన సన్నివేశాలతో, భావోద్వేగమైన నటనతో దండుపాళ్యం చిత్రాలు క్రేజ్ సంపాదించుకున్నాయి. ఇదే ఊవులో దండుపాళ్యం 3 చిత్రం కూడా రిలీజ్‌కు సిద్ధమైంది. శ్రీనివాస రాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సెన్సేషనల్ చిత్రం మార్చి2న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని క్రేజీ ఆఫర్ ఇచ్చి దక్కించుకోవడం విశేషం. ఈ చిత్ర తెలుగు హక్కులకు ఏర్పడ్డ



క్రేజీ దృష్ట్యా ఫ్యాన్స్ రేట్ ఆఫర్ చేసినట్టు నిర్మాతలు చెబుతున్నారు. శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో.. సాయి కృష్ణ ఫిల్మ్స్ సమర్పణలో... శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్‌పై శ్రీనివాస్ మీసాల, రజని తాళ్లూరి సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రాన్ని అందిస్తున్నారు. సాయి కృష్ణ పెండ్యాల కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బొమ్మాళి రవిశంకర్, పూజాగాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ఇందులో తారాగణం.



కాలమే సమాధానం చెబుతుంది

- కమలహాసన్‌తో కలసి వెళ్లడంపై రజనీకాంత్
- అందరిలోనూ ఇదే ప్రశ్న
- రజనీ కాంత్‌ను ప్రశ్నించిన ఓ జాతీయ మీడియా
- కాలమే సమాధానం చెబుతుందని రజనీ వ్యాఖ్య

చెన్నై : తమిళనాడులో పెద్ద ఎత్తున సినీ నటులు రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అగ్ర నటులు రజనీకాంత్, కమలహాసన్ పార్టీ పెడుతున్నట్లు కూడా ప్రకటించి అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. కాగా, రజనీ, కమల్ కలసి ఎన్నికల బరిలోకి దిగుతారా అన్న ప్రశ్న అందరిలోనూ ఉంది. ఇటీవల సినీ నటుడు లారెన్స్ మీడియాతో మాట్లాడుతూ ఆ ఇద్దరు నటులు రాజకీయాల్లో కలసి ముందుకు వెళితేనే బాగుంటుందని అన్నారు. అయితే, దీనిపై గురువారం ఓ జాతీయ మీడియా రజనీకాంత్‌ను ప్రశ్నించింది. కమల హాసన్‌తో కలిలసి ముందుకు వెళతారా అని ప్రశ్నించగా కాలమే అన్నింటికి సమాధానం చెబుతుందని రజనీ కాంత్ జవాబు ఇచ్చారు. గతంలోనూ రజనీ కాంత్ మీడియాకు ఇటువంటి సమాధానాలే ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రజనీ, కమల్ వెబ్‌సైట్‌ల ద్వారా తమ పార్టీల కోసం సభ్యత్వాలు తీసుకుంటున్నారు. మరో వైపు సినిమాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంటున్నారు.

ఆ గుర్తింపుకు మనం గర్వపడాలి కదా?

- 'ఆధార్' వాదనల సందర్భంగా సుప్రీం
- ఈ ఆలోచన రాజ్యాంగబద్ధమైన చెల్లుబాటును తేల్చాలి
- డేటా భద్రతకు వంద శాతం భరోసా ఎవరూ ఇవ్వలేరు
- ఆధార్ లేకపోయినా అందరూ భారతీయులేనని స్పష్టీకరణ



న్యూఢిల్లీ : 'ఒకే దేశం... ఒకే గుర్తింపు' ఆలోచన పూర్తిగా తప్పు అని, ఈ ఆలోచనకు ఉన్న రాజ్యాంగబద్ధమైన చెల్లుబాటును నిర్ధారించాలని పశ్చిమ బెంగాల్ తరపు న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. దాంతో ఈ ఆలోచన వల్ల తప్పేమిటి అని కోర్టు ప్రశ్నించింది. ఆధార్ పౌరుల గోప్యతకు భంగం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై కోర్టులో విచారణ మొదలైంది. ఈ సందర్భంగా ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ అశోక్ భూషణ్ మాట్లాడుతూ, 'ఈ ఆలోచనతో తప్పేమిటి? మనమంతా భారతీయులం.

ఆ గుర్తింపునకు మనం గర్వపడాలి కదా' అని అన్నారు. అందుకు సమాధానంగా సిబల్ ఈ ఆలోచన పూర్తిగా తప్పు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపై కోర్టులో చర్చకు వెళ్లరాదని ఆయన అన్నారు. 'ఒక భారతీయుడిగా గర్వపడడం వరకు బాగానే ఉంది. అయితే, దానిని నిర్ధారించడానికి ఆధార్‌ను తప్పనిసరి చేయడం సబబు కాదు' అని ఆయన అన్నారు. ఆధార్ లేకపోయినా మనమంతా భారతీయులమేనని ఆయన కోర్టుకు స్పష్టం చేశారు. కాగా, ఆధార్ సమాచారం గోప్యంగానే ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది కదా అని కోర్టు అడిగినప్పుడు, ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సమాచార భద్రతకు ఎవరూ హామీ ఇవ్వలేరని, డేటాను వంద శాతం గోప్యంగా ఉంచడం ఎవరికీ తెలియదని ఆయన బదులు ఇచ్చారు.

తమిళనాట శశికళ కాళ్లపై పడని మంత్రి లేడు

- దినకరన్ మద్దతుదారుడు తంగ తమిళ్ సెల్వన్
- అన్నా డీఎంకే పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాలని శశికళ కాళ్లపై పడని మంత్రి లేడు
- పదవులు పోతాయన్న భయంతో మంత్రులు ఆందోళన చెందేవారు
- వారందరిలో ధైర్యం నింపిన శశికళ ముఖ్యమంత్రి పీఠం సైతం వదులుకున్నారు

చెన్నై : అన్నా డీఎంకే బహిష్కృత ప్రధాన కార్యదర్శి శశికళ కాళ్లపై పడని మంత్రులే లేరని టీటీవీ దినకరన్ మద్దతుదారుడైన తంగ తమిళ్ సెల్వన్ ఎద్దేవా చేశారు. తమిళనాడులోని దిండిగల్‌లో నిర్వహించిన సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంజీఆర్ మరణానంతరం పార్టీని, రెండాకుల చిహ్నాన్ని కాపాడిన అమ్మ జయలలిత కోట్లాది మంది కార్యకర్తల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. అస్వస్థతతో ఆమె ఆసుపత్రిలో చేరినప్పుడు అప్పటి మంత్రులైన ఓపీఎస్, ఈపీఎస్ సహా మంత్రులంతా పదవులు పోతాయేమోనని ఆందోళన చెందేవారని ఆయన చెప్పారు. దీంతో పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాలని వారంతా శశికళ కాళ్లపై పడేవారని, వారందరిలో ధైర్యాన్ని నింపి పార్టీని నిలబెట్టిన శశికళ వారిని నమ్మి ముఖ్యమంత్రి పీఠం సైతం త్యాగం చేశారని, అలాంటి ఆమెను వారంతా వెన్నుపోటు పొడిచారని ఆయన విమర్శించారు. ఆర్కే నగర్ ఉప ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ అండదండలతో సీఎం, డిప్యూటీ సీఎం, 32 మంత్రులు ప్రచారాలు చేపట్టినా ప్రజలు వారిని నమ్మలేదని, దినకరన్‌కు అఖండ విజయం చేకూర్చారని ఆయన తెలిపారు. త్వరలోనే ఎడప్పాడి ప్రభుత్వం కూలిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో ప్రజాభీష్టం మేరకు అన్నా డీఎంకే ఆధ్వర్యంలో దినకరన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



మత్తు పదార్థాలకు బానిసలైన కాశ్మీర్ యువతకు ఆర్మీ కౌన్సెలింగ్



- బారాముల్లాలోని మైండ్‌ట్రీ సెంటర్‌లో సదస్సు
- కుటుంబాలు, మిత్రుల పాత్ర అవసరమని సూచన
- కాశ్మీర్‌లో డ్రగ్స్‌పై పోరాటం కొనసాగుతుందని ఆర్మీ ప్రకటన

జమ్మూ : అందమైన కాశ్మీర్ లోయలో మత్తుపదార్థాలకు బానిసలైన యువతకు భారత ఆర్మీ కౌన్సెలింగ్ ఇచ్చింది. ఇప్పటి వరకు ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత సైన్యం డ్రగ్స్‌కు అలవాటైన యువకులను తిరిగి మామూలు మనుషులుగా చేయడానికి సంకల్పించుకుంది. మాదకద్రవ్య సేవనం కాశ్మీర్ లోయలో అతిపెద్ద సమస్యగా మారిపోయింది. వేలాది మంది స్థానిక యువకులు ఈ మహమ్మారి వలలో చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వారిని కాపాడే దిశగా భారత సైన్యం మానసిక, శారీరక ఆరోగ్యం, సమాజంపై మాదకద్రవ్యాల ప్రమాదకర ప్రభావం, ఒక వ్యసనపరుడి లక్షణాలను గుర్తించడం, అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రతలు అనే అంశంపై బారాముల్లాలోని మైండ్‌ట్రీ కోచింగ్ సెంటర్‌లో ఒక సదస్సును నిర్వహించిందని ఆర్మీ ప్రతినిధి ఒకరు తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదకరమైన, అంతిమ దుష్ప్రభావాల గురించి కౌన్సెలర్లు యువతకు వివరించారు. చివరగా, డ్రగ్స్ వ్యసనం మన దేశ యువతను ఏ రకంగా దెబ్బ తీస్తున్నదీ, వారి జీవితం చివరకు ఎలా అంధకారంలో చిక్కుకుపోతోందో కూడా కౌన్సెలర్లు చక్కగా వివరించారని ఆయన తెలిపారు. కాశ్మీర్ లోయలో డ్రగ్స్ భూతంపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ వ్యసనం నుండి బయటపడడానికి చేసే పోరాటంలో బాధితులకు వారి కుటుంబాలు, మిత్రుల పాత్రను కూడా వారు వివరించారు. కాగా, 2008 నుంచి పోలీసుల డీ అడిక్షన్ కేంద్రంలో దాదాపు పది వేల మందికి పైగా డ్రగ్ వినియోగదారులకు చికిత్స అందించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా నేరం కింద పోలీసులు గత ఏడాది 888 కేసులు నమోదు చేసి 1213 మందిని అరెస్టు చేశారు.

రామాయణంలో ఆ నవ్వు ఎవరిదబ్బా?

- పార్లమెంటు లాబీల్లో ఎడతెగని చర్చ
- 7న మోడీ ప్రసంగాన్ని అడ్డుకున్న రేణుకా చౌదరి
- రామాయణంలోని ఓ పాత్ర నవ్వుతో పోల్చిన ప్రధాని
- ఆ పాత్ర ఏమిటోనని ఆసక్తికర చర్చ



న్యూఢిల్లీ : బుధవారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తున్న వేళ తనను అడ్డుకుంటున్న కాంగ్రెస్ మహిళా ఎంపీ రేణుకా చౌదరిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు ఎడతెగని చర్చ జరుగుతోంది. మోడీ ప్రసంగిస్తుండగా, గట్టిగా నవ్విన శబ్దం రాగా, అందరూ అటు వైపు చూడగా రేణుగా చౌదరి కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైర్‌లో ఉన్న వెంకయ్య నాయుడు ప్రధాని ప్రసంగాన్ని ఆపించి, 'మీకేమైంది? ఈ ప్రవర్తన సరి కాదు' అని హితవు పలకగా, 'సభాపతి గారూ! రేణుకను అడ్డుకోకండి. రామాయణం సీరియల్ తరువాత అంతటి నవ్వును వినే భాగ్యం ఈ రోజే మనకు దక్కింది' అని మోడీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఇక రామాయణంలోని ఏ పాత్రతో రేణుకను ప్రధాని పోల్చారా? అని ఎంపీల మధ్య చర్చ ఆసక్తికరంగా జరుగుతోంది. వాస్తవానికి మహాభారతంలో ద్రౌపది నవ్వు కురుక్షేత్ర యుద్ధానికి దారి తీసిందన్న సామెతలను మనం వింటుంటాం. మరింక రామాయణంలో ఎవరు నవ్వారో, వారి నవ్వు ఫలితమేమిటో ప్రధానే చెప్పాలేమో?!

సిరియాలోని డైర్ ఎజ్జోర్ ప్రావిన్స్‌లో దాడులు చేసి 100 మందిని హతమార్చిన అమెరికా



వాషింగ్టన్ : సిరియాలోని డైర్ ఎజ్జోర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ అనుకూల దళాలపై అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారని అమెరికా ప్రకటించింది. ఇటీవల తూర్పు సిరియాలో జరిగిన దాడులకు ప్రతీకారంగా ఈ దాడులు చేసినట్లు సమాచారం. సిరియా దళాలు రసాయన ఆయుధాలు వాడుతున్నారని అనుమానిస్తున్న అమెరికా సిరియా దళాల దూకుడును అడ్డకునేందుకు ఈ దాడులు చేసింది. ఈ దాడుల్లో ఎస్‌డీఎఫ్‌కి చెందిన ఒకరు గాయపడ్డారని అమెరికా తెలిపింది. కాగా, ఈ దాడుల్లో 20 మంది మృతి చెందినట్లు సిరియాలోని మానవ హక్కుల పరిశీలన సంస్థ తెలియజేసింది.

కంగన 'మణికర్ణిక' రిలీజ్‌కు అడ్డంకులు

- ఆగస్టు 3 నుండి మరోసారి వాయిదా పడే ఛాన్స్
- లక్ష్మీభాయ్ పాత్రను వక్రీకరించారని బ్రాహ్మణుల వార్నింగ్
- తాంతియా తోపేగా అతుల్, సదాశివ్‌గా సోనూ సూద్

ముంబయి : దీపికా పదుకొణె ప్రధాన పాత్రలో నటించిన 'పద్మావత్' చిత్రం అనేక అడ్డంకులను ఎదుర్కొని ఎట్టకేలకు విడుదలయింది. ఇప్పుడు కంగనా రనౌత్ నటిస్తున్న 'మణికర్ణిక' చిత్రం వంతు వచ్చినట్లుంది. ఆ సినిమా విడుదలకు కూడా అడ్డంకులు ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాజస్థాన్‌లోని ఓ బ్రాహ్మణ వర్గం ఈ సినిమా షూటింగ్‌ను అడ్డుకుంటామని వార్నింగ్ ఇవ్వడంతో అనుకున్న సమయానికి ఇది రిలీజ్ కాకపోవచ్చని తెలుస్తోంది. బ్రాహ్మణ కులానికి చెందిన వీర నారి రాణి లక్ష్మీభాయ్ పాత్రను ఇందులో అనుచితమైన రీతిలో చిత్రీకరించారని ఆ వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తొలుత దీనిని ఏప్రిల్‌లో విడుదల చేయాలనుకున్నారు. కానీ అది జరగలేదు. రిలీజ్ తేదీ కాస్త ఆగస్టు 3కు వాయిదా పడింది. కానీ, బ్రాహ్మణుల తాజా హెచ్చరిక నేపథ్యంలో చిత్ర నిర్మాతలు కమల్ జైన్, జీ స్టూడియోస్ రిలీజ్ తేదీని మరోసారి వాయిదా వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో టైటిల్ రోల్‌ను కంగనా రనౌత్ పోషించగా, అతుల్ కులకర్ణి తాంతియా తోపే పాత్రను, సదాశివ్ పాత్రను సోనూ సూద్, ఝల్‌కరిభాయ్ పాత్రను అంకిత లోఖండే పోషిస్తున్నారు.



అది సెంట్రల్ జైలు కాదు.. ఉగ్రవాదుల స్వర్గధామం



- జైలులోని ఉగ్రవాదులకు సకల సదుపాయాలు
- బయట నుంచి కావాల్సిన ఆహారం
- తరగని డేటాతో మొబైల్ ఫోన్లు
- వినోదం కోసం ఆర్కెస్ట్రా

శ్రీనగర్ : శ్రీనగర్ సెంట్రల్ జైలుకు సంబంధించి విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. కరడుగట్టిన ఉగ్రవాదులు ఉన్న ఈ జైలు వారికి స్వర్గధామంలా మారింది. ఇంటర్నెట్ ప్యాకేజీలతో స్మార్ట్ ఫోన్లు, కాశ్మీరీ మాంసాహారం, విలాసవంతమైన జీవితంతో జైలు లోపల ఉగ్రవాదులు ఎంజాయ్ చేస్తున్నారు. ఇంకో రకంగా చెప్పాలంటే బయట కంటే బ్రహ్మాండమైన జీవితం అనుభవిస్తున్నారు. పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాది నవీద్ జాట్ తప్పించుకునే ప్రయత్నంలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చి సంచలనం సృష్టిస్తున్నాయి. జైలులోని సెక్యూరిటీ లోపాలు కొట్టవచ్చినట్టు కనిపించాయి. జైలు వ్యవహారాల్లో రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు జోక్యం చేసుకుంటున్నారని జైలు వర్గాలు ఆరోపించాయి. మానవ హక్కుల నేత హెచ్‌ఎన్ వాంఛూ హత్య కేసులో జీవిత శిక్ష ఎదుర్కొంటున్న కరడుగట్టిన ఉగ్రవాది ఖాసిం ఫక్తు అలియాస్ ఆషిక్ ఫక్తును దేవుడిగా భావించే ఆయన భక్తులు తరచూ పదుల సంఖ్యలో జైలుకు వచ్చి కలుస్తుంటారని, ఆయనతో తావీజులు కట్టించుకుని వెళతారని జైలు అధికారి ఒకరు తెలిపారు. దోషులుగా తేలిన ఉగ్రవాదులు సెల్ ఫోన్లు వాడుతూ తమ వారితోనూ, ఇతర జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న వారితోనూ నిత్యం టచ్‌లో ఉంటారని తెలిపారు. కరడుగట్టిన భారత వ్యతిరేక ఇస్లామిస్ట్ వ్యతిరేక నేత మసారత్ ఆలంతో కలసి జైలులో ఆర్కెస్ట్రా కూడా నిర్వహించినట్టు జైలు వర్గాలు తెలిపాయి. ఇలా చెప్పుకుంటూ పోతే పలు ఘటనలు ఉన్నాయని సాక్షాత్తు జైలు అధికారులే చెబుతున్నారు. ఇక్కడ ఉగ్రవాదులు అన్ని సౌకర్యాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టులో 20 మొబైల్ ఫోన్లను, కొంత ఉగ్రవాద ప్రేరేపిత సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. మొత్తంగా ఈ జైలు ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని, ప్రభుత్వ పెద్దల జోక్యం ఎక్కువ కావడంతో తామేమీ చేయలేకపోతున్నామని ఉన్నతాధికారులు వాపోతున్నారు.

లోక్ సభలో ఢమరుకం మోగించిన ఎంపీ శివప్రసాద్

- టీడీపీ ఎంపీలను చాంబర్‌కు ఆహ్వానించిన స్పీకర్!
- పార్లమెంటులో కొనసాగిన ఎంపీల ఆందోళన
- ఢమరుకం మోగిస్తూ, పాటలు పాడుతూ శివప్రసాద్ నిరసన
- సిబ్బందికి ఇబ్బంది కలిగించవద్దని కోరిన స్పీకర్

న్యూఢిల్లీ : వినూత్న శైలిలో నిరసన తెలపడంలో టీడీపీ ఎంపీ శివప్రసాద్‌కు మించినవారు మరెవరూ ఉండరనడంలో ఎలాంటి సందేహం లేదు. స్వతహాగా సినీ నటుడు కావడంతో, తన నటనా చాతుర్యాన్ని నిరసన కార్యక్రమాల్లో సైతం ప్రదర్శిస్తుంటారు. గురువారం లోక్ సభలో టీడీపీ ఎంపీలు తమ ఆందోళనను కొనసాగించారు. వాయిదా అనంతరం సభ ప్రారంభమైన తరువాత కూడా వెల్‌లోకి దూసుకువెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ ఢమరుకం మోగిస్తూ హల్‌చల్ చేశారు. ఎంపీలంతా విభజన హామీలను నినదిస్తూ 'గోవిందా.. గోవిందా' అంటూ నిరసన చేపట్టారు. ఏపీ అంశంపై ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడతారని మంత్రి అనంత కుమార్ చెబుతున్నా ఎంపీలు పట్టించుకోలేదు. మరోసారి, నిమ్మల కిష్టప్ప ఢమరుకం మోగించగా శివప్రసాద్ పాట పాడుతూ నిరసన తెలిపారు. సభ వాయిదాకు ముందు టీడీపీ ఎంపీలను లోక్ సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తన చాంబర్‌కు ఆహ్వానించారు. వెల్‌లో నిరసన చేపట్టవద్దని, అక్కడ ఉండే సిబ్బందికి ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. అయితే, స్పీకర్ చాంబర్‌లోకి వెళ్లేందుకు శివప్రసాద్ నిరాకరించారు. మరో వైపు, స్పీకర్‌తో సమావేశం ముగిసిన తరువాత కూడా టీడీపీ ఎంపీలు తమ ఆందోళనను కొనసాగించారు.



లోక్ సభలో చిత్తూరు ఎంపీ శివప్రసాద్ గలాటా

తీవ్రంగా స్పందించిన స్పీకర్



న్యూఢిల్లీ : లోక్ సభలో తెలుగు దేశం ఎంపీలు చేస్తున్న నిరసన గురువారం కాస్తంత శ్రుతి మించడంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ తీవ్రంగా స్పందించారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ వెల్‌లోకి దూసుకువెళ్లి చేసిన గలాటాపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. లోక్ సభ సెక్రటరీ జనరల్ ఎదుట ఉన్న పుస్తకాలను శివప్రసాద్ లాగి పారేసే ప్రయత్నం చేశారు. వెంటనే స్పందించిన ఇతర సిబ్బంది, అధికారులు శివప్రసాద్‌ను అడ్డుకున్నారు. ఆపై స్పీకర్ స్పందిస్తూ శివప్రసాద్ వైఖరిని తప్పు పట్టారు. ఈ ప్రవర్తన సరి కాదని హితవు పలుకుతూ, సభను ఇలా అడ్డుకోవడం సరి కాదని, నిరసన తెలిపే హక్కు ఉందని, అధికారులతో అనుచితంగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదని అన్నారు.

అమిత్ షా, జైట్లీలతో భేటీ అయిన సుజనా చౌదరి

ఏపీ బంద్, ఆందోళనలపై ఆరా



న్యూఢిల్లీ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీలతో కేంద్ర మంత్రి సుజనా చౌదరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లో బంద్, ఆందోళనల గురించి సుజనా చౌదరి దగ్గర వారు వాకబు చేశారు. వాస్తవ పరిస్థితిని వారికి సుజనా వివరించారు. ఇదే సందర్భంగా విభజన చట్టంలోని అంశాలను అమిత్ షాకు మరోసారి వివరించారు. మరో వైపు ఏపీ ఎంపీల ఆందోళనలతో ఉభయ సభలు అట్టుడికాయి. ఈ నేపథ్యంలో, రాజ్యసభను చైర్మన్ వెంకయ్య నాయుడు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. లోక్ సభ మాత్రం ఆందోళనల మధ్యే కొనసాగుతోంది.

లోక్ సభలో పడుకుని నిరసన వ్యక్తం చేసిన టీడీపీ ఎంపీలు

కొనసాగిన టీడీపీ ఎంపీల ఆందోళన



న్యూఢిల్లీ : విభజన హామీలను నెరవేర్చాలని, ఆంధ్ర ప్రదేశ్‌కు న్యాయం చేయాలని కోరుతూ లోక్ సభలో టీడీపీ ఎంపీలు ఆందోళన చేస్తున్నారు. గురువారం ఉదయం వెల్‌లోకి వెళ్లి ఢమరుకం మోగిస్తూ, గోవిందా గోవిందా అంటూ వినూత్న రీతిలో నిరసన తెలిపిన టీడీపీ ఎంపీలు తాజాగా సభలో పడుకుని నిరసన తెలిపారు. స్పీకర్ సుమిత్రా మహాజన్ వారిస్తున్నప్పటికీ, వారు బేఖాతరు చేశారు. తమను సభ నుంచి సస్పెండ్ చేసినా ఆందోళనను విరమించబోమని వారు అన్నారు. విభజన హామీలను అమలు చేసేంత వరకు తమ నిరసన కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

రేణుకా చౌదరిపై మోడీ వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

రేణుకా చౌదరిని కించపరిచేలా మోడీ వ్యాఖ్యలు చేశారు

న్యూఢిల్లీ : బుధవారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి నవ్వడం.. అందుకు, నరేంద్ర మోదీ స్పందిస్తూ రామాయణం సీరియల్ తరువాత ఇంత పెద్ద నవ్వు మళ్లీ వినే భాగ్యం దక్కిందని వ్యాఖ్యానించడం తెలిసిందే. మహిళలను కించపరిచేలా మోడీ వ్యాఖ్యానించారంటూ రేణుక ప్రతిస్పందించడం విదితమే. రేణుకపై మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసింది. రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరిని కించపరిచే విధంగా మోడీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొంది. పక్షపాత ధోరణితో వ్యవహరించవద్దని, సభలో సాటి సభ్యులను గౌరవించాలని రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడిని కోరామని ఆ ట్వీట్‌లో కాంగ్రెస్ పార్టీ తెలిపింది. కాగా, రేణుకా చౌదరిపై మోడీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ మహిళా నేత స్మృతి ఇరానీ సమర్థించారు. మహిళ అనే దానిని అడ్డం పెట్టుకుని రేణుక తన ఇష్టానుసారం మాట్లాడితే ఎలా అని స్మృతి ఇరానీ ప్రశ్నించారు.

ముస్లింలు పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్‌కు వెళ్లిపోవాలి : వినయ్ కటియార్

అసదుద్దీన్ వ్యాఖ్యలకు వినయ్ కటియార్ కౌంటర్



న్యూఢిల్లీ : ముస్లింలు భారత్‌లో నివసించకూడదని బీజేపీ ఎంపీ వినయ్ కటియార్ సూచించారు. భారతీయ ముస్లింలను పాకిస్తానీలని సంబోధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం జనాభా ఆధారంగా దేశాన్ని విభజించారని అన్నారు. అలాంటప్పుడు ముస్లింలకు ఇక్కడేమి పని? ఇక్కడ వారెందుకు ఉంటున్నారు? అని ఆయన ప్రశ్నించారు. ముస్లింల కోసం ప్రత్యేక దేశం ఏర్పాటు చేశారు కదా? అని ఆయన అన్నారు. భారత్ లోని ముస్లింలు పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ వెళ్లిపోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సచిన్ టెండూల్కర్ కూతురి పేరుతో అభ్యంతరకర పోస్టులు : టెకీ అరెస్టు



ముంబయి : టీమిండియా దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ పేరిట ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేసి, అసభ్య పోస్టులు చేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నితిన్ సిశోడేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముంబయి అంధేరీలో నివాసముండే నితిన్ సెలబ్రిటీలు, వారి కుమార్తెల పేరిట ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లు రూపొందించి, తప్పుడు కామెంట్లు పెడుతుంటాడని పోలీసులు తెలిపారు. సారా, అర్జున్ టెండూల్కర్‌లకు సోషల్ మీడియా అకౌంట్లు లేవని, అభ్యంతరకర పోస్టులు పెడుతున్నారంటూ సచిన్ ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు నితిన్‌ను అదుపులోకి తీసుకున్నారు. సారా పేరిట క్రియేట్ చేసిన ఫేక్ ట్విట్టర్ అకౌంట్ నుంచి ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌పై అభ్యంతరకరమైన పోస్టులు చేసినట్లు సైబర్ విభాగం పోలీసులు గుర్తించారు. 2014లో సారా, అర్జున్ ట్విట్టర్‌లో లేరని, వారి పేర్లతో ఉన్న ట్విట్టర్ అకౌంట్లను విశ్వసించవద్దని సచిన్ కోరిన సంగతి తెలిసిందే.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
9 ఫిబ్రవరి 2018

సూర్య స్పోర్ట్స్

'ప్రపంచంలోనే మేటి బ్యాట్స్‌మన్ కోహ్లీ'

కరాచీ : విరాట్ కోహ్లీ ఓ జీనియస్, ప్రపంచంలోనే మేటి బ్యాట్స్‌మెన్ అంటూ పాక్ మాజీ క్రికెటర్ జావెద్ మియాందాద్ భారత పరుగుల యంత్రం విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో కోహ్లీ 160 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. కోహ్లీ కెప్టెన్ ఇన్నింగ్స్ యావత్తు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ నేపథ్యంలో పాక్ మాజీ ఆటగాడు జావెద్ మియాందాద్ మాట్లాడుతూ..కోహ్లీ బ్యాటింగ్‌లో ప్రత్యేకమైన టెక్నిక్ ఉంది. అందుకే అతడు ప్రతి ఇన్నింగ్స్‌లో పరుగులు రాబట్టగలుగుతున్నాడు. ఏ బ్యాట్స్‌మెన్‌కి అయినా ఓ టెక్నిక్ ఉంటుంది. అయినప్పటికీ ఒక్కోసారి ఫెయిలవుతూ ఉంటాడు. కానీ, కోహ్లీ విషయంలో అలా జరగదు. బౌలర్ల బలాలు, బలహీనతలను తెలుసుకుని వారిని సమర్ధంగా ఎదుర్కొంటున్నాడు. అతడో జీనియస్. అంతేకాదు ప్రపంచంలోనే మేటి బ్యాట్స్‌మెన్ అని ప్రశంసించాడు.



కోహ్లీ, యువీలతో నన్ను పోల్చొద్దు!

అండర్-19 జట్టు సభ్యుడు మన్‌జోత్ కల్రా




న్యూఢిల్లీ : తనను భారత స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్‌లతో పోల్చవద్దని కోరుకుంటున్నాడు అండర్-19 ఆటగాడు మన్‌జోత్ కల్రా. ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో మన్‌జోత్ కల్రా శతకం సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో అతడికి ఒక్కసారిగా అభిమానులు పెరిగిపోయారు. ఫైనల్లో కల్రా ఇన్నింగ్స్ చూసిన అభిమానులు అప్పటి నుంచి విరాట్ కోహ్లీ, యువరాజ్ సింగ్‌తో పోల్చుతున్నారట. దీనిపై అతడు తాజాగా స్పందించాడు. దయచేసి నన్ను కోహ్లీ, యువీలతో పోల్చొద్దు. వారు దిగ్గజ ఆటగాళ్లు. నేను ఇప్పుడిప్పుడే క్రికెట్లో కీలక అడుగులు వేస్తున్నాను. ఇలాంటి సమయంలో నన్ను వారితో పోల్చి ఒత్తిడికి గురి చేయవద్దు అని కల్రా కోరాడు. టోర్నీ సమయంలో కోచ్ రాహుల్ ద్రవిడ్ చాలా సాయం చేశారు. పరిస్థితులను అర్థం చేసుకుని మాకు ఎంతో వివరణాత్మకంగా మెలకువల చెప్పేవారు. మేము ఆశించిన దాని కంటే ఎక్కువగా అందరి నుంచి మాకు మద్దతు దక్కింది. ప్రపంచకప్ అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది అని కల్రా వివరించాడు.



అప్పుడే అయిపోలేదు ఇంకా ఉంది

- వచ్చే మ్యాచ్‌ల్లో మేం పుంజుకుంటాం
- మిగిలిన మూడు మ్యాచ్‌లు గెలిచి సిరీస్‌ను సమం చేస్తాం
- నాల్గో వన్డేకు డివిలియర్స్ అందుబాటులో ఉంటాడు
- అది మాకు కలిసొచ్చే అంశం
- వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమిపై డుమినీ స్పందన





కేప్‌టౌన్ : సొంతగడ్డపై భారత్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో పరాభవం ఎదుర్కొన్న సౌతాఫ్రికా తమకు ఎదురైన పరాభవాన్ని జీర్ణించుకోలేకపోతోంది. మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకొని భారత్ జోరుకు కళ్లెం వేశామని సంబరపడ్డ ఆతిథ్య జట్టుకు వన్డే సిరీస్‌లో ఓటమి పరిణామాలను జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలోనే ఆరు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 3 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసి తీవ్ర నిరాశలో ఉంది. ఈ విషయంపై గురువారం నాడు మీడియాతో మాట్లాడిన డుమిని ఇప్పటికే ఏమీ అయిపోలేదని, ఇంకా జరుగాల్సింది చాలా ముందుందని వ్యాఖ్యానించాడు. తమ జట్టుపై టీమిండియా వరుస విజయాలు సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని సొంతం చేసుకున్నప్పటికీ... మిగతా మ్యాచ్‌ల్లో సత్తాచాటి సిరీస్‌ను సమం చేస్తామని ఈ మిడిల్ ఆర్డర్ ఆటగాడు ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటివరకూ సగం వన్డే సిరీస్ మాత్రమే అయిన విషయాన్ని డుమినీ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. తదుపరి వన్డేలకు ఏబీ డివిలియర్స్ కూడా జట్టుతో కలుస్తున్నాడని, అతని రాక తమ జట్టులో కొత్త ఉత్సాహాన్ని తీసుకొస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నాడు. 'ఇంకా సిరీస్ ముగిసిపోలేదనే విషయం మాకు తెలుసు. సిరీస్‌ను కాపాడుకోవడానికి మాకు ఇప్పటికీ ఛాన్స్ ఉంది' అని తెలిపాడు.

డివిలియర్స్ పునరాగమనం కలిసొచ్చే అంశం

గాయం కారణంగా తొలి మూడు వన్డేలకు దూరమైన మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్ శనివారం భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగే నాలుగో వన్డే సమయానికి అందుబాటులో ఉండనున్నాడు. జట్టులోకి డివిలియర్స్ పునరాగమనం తమకు కలిసొచ్చే అంశమని సఫారీ మిడిలార్డర్ ఆటగాడు జేపీ డుమిని తెలిపాడు. కేప్‌టౌన్ వన్డే అనంతరం డుమిని మాట్లాడుతూ... ప్రపంచంలోనే గొప్ప ఆటగాళ్లలో డివిలియర్స్ ఒకడు. గాయం కారణంగా భారత్‌తో తొలి మూడు వన్డేలకు దూరమయ్యాడు. శనివారం జొహానెస్‌బర్గ్‌లో ఇరు జట్ల మధ్య నాలుగో వన్డే జరగనుంది. ఈ వన్డేకు డివిలియర్స్ అందుబాటులో ఉంటాడు. అతని పునరాగమనంతో జట్టులో ఉత్సాహం రెట్టింపవుతుంది. సిరీస్ ఇంకా భారత్ వశం కాలేదు. ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఒత్తిడి నుంచి కోలుకుని మిగతా మూడు వన్డేల్లో సత్తా చాటుతాం అని డుమిని తెలిపాడు. అనంతరం కోహ్లీ సేన గురించి మాట్లాడిన డుమిని... భారత జట్టు మాకంటే ఎక్కువగా పరిస్థితులను అర్థం చేసుకుంటోంది. ఎంత లెంగ్త్‌తో, ఎంత వేగంతో బంతులేయాలో ప్రణాళిక ప్రకారం అమలు చేస్తోంది. అందుకే మేము పరుగులు చేయలేకపోతున్నాం. వారి బంతుల్ని మా బ్యాట్స్‌మెన్ అర్థం చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఒకసారి మేము ఫామ్‌లోకి వస్తే చాహల్, కుల్‌దీప్ యాదవ్ బంతుల్ని సులువుగా ఎదుర్కొంటాం అని డుమిని ఆశాభావం వ్యక్తం చేశాడు.

బుమ్రా అంటే పిచ్చి

- అతని కోసమే మ్యాచ్‌లు చూస్తా
- దక్షిణాది సినీనటి రాశీఖన్నా వ్యాఖ్య



న్యూఢిల్లీ : భారత బౌలర్ల మాయాజాలానికి సఫారీ బ్యాట్స్‌మెన్లు విలవిలలాడిపోతున్నారు. బ్యాట్స్‌మెన్లతో పాటు వారి బౌలింగ్ మాయకు ఓ దక్షిణాది భామ కూడా పడిపోయిందట. ఆమె మరెవరో కాదు.. తెలుగులో వరుస సినిమాలతో దూసుకెళ్తోన్న రాశీఖన్నా. రాశీఖన్నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టమట. అంతేకాదండోయ్ భారత బౌలర్‌బుమ్రా అంటే పిచ్చిఅట. ఈ విషయాన్ని ఆమె ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. భారత క్రికెట్ జట్టు ఎక్కడ మ్యాచ్‌లు ఆడినా చూస్తాను. ఏ ఒక్క మ్యాచ్ కూడా మిస్సవ్వను. ఎందుకో తెలుసా.. నాకు బుమ్రా అంటే చాలా ఇష్టం. నేను అతనికి చాలా పెద్ద ఫ్యాన్‌ని. అతని కోసమే మ్యాచ్‌లు చూస్తాను. ఒక్కోసారి మ్యాచ్‌లు రాత్రి వేళల్లో ఉంటాయి. అయినా, సరే వదలిపెట్టను అని నవ్వుతూ చెప్పింది రాశీఖన్నా. గతంలో బుమ్రా బౌలింగ్‌పై రాశీఖన్నా సామాజిక మాధ్యమాల్లో పలుమార్లు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. వరుణ్ తేజ్-రాశీఖన్నా జంటగా నటించిన చిత్రం తొలిప్రేమ ఈ నెల 10న విడుదలకు సిద్ధమైంది.

ఏకాగ్రతతోనే రాణింపు

సక్సెస్ మంత్రను వెల్లడించిన కోహ్లీ



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా పర్యటనలో వీరోచిత ఫామ్‌ను కొనసాగిస్తున్న టీమిండియా సారథి విరాట్ కోహ్లీ... మూడు వన్డే మ్యాచ్‌ల్లో వరుసగా రెండు శతకాలు బాదేశాడు. కేప్‌టౌన్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో అయితే అతడి ఆట అద్భుతం అనకుండా ఉండేలరెవ్వరు. కేవలం సింగిల్స్, డబుల్స్ ద్వారానే తన 160 పరుగుల్లో 100 సాధించాడు. తన శారీరక దారుఢ్యం ఎంత బాగుందో ఈ ఇన్నింగ్స్ ద్వారా చెప్పకనే చెప్పాడు కోహ్లీ. సఫారీలపై మూడో వన్డేలో విజయం సాధించిన తర్వాత కోహ్లీ మీడియాతో మాట్లాడుతూ... "ఈ ఏడాది నేను 30వ పడిలో పడ్డాను. ఇప్పుడు ఆడినట్టే 34-35 ఏళ్లప్పుడూ ఆడాలను కుంటున్నా. అందుకే చాలా తీవ్రంగా కసరత్తులు చేస్తున్నాను. నేను ఏకాగ్రతతో ఆడే రకాన్ని. ఆ ఏకాగ్రతే నా నుంచి పోతే మైదానంలో నేనేమి చేస్తానో నాకే తెలియదు. అందుకే నేనెప్పుడూ కసరత్తులు చేస్తూనే ఉంటాను. ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను. అవే ఇప్పుడు నాకు ఫలితాలను ఇస్తున్నా యి. జట్టుకు అవసరమైనప్పుడు మనం నిలబడాలి. ఒక ఆటగాడిగా ఇలాంటి రోజుల కోసం ఎదురుచూడాలి అని కోహ్లీ అన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో పరుగులు చేయడం సులభం కాదు. చాలా కష్టపడాలి. బ్యాటింగ్, ఫ్లాట్ పిచ్ లపై సులభంగా పరుగులు చేయొచ్చేమోగానీ బౌన్స్, స్వింగ్ పిచ్‌లపై అంత తేలిక కాదు. అలాంటప్పుడు పరిస్థితులకు తగినట్టు అలవాటు పడి పరు గులు సాధించాలి. మూడో వన్డేలో 30వ ఓవర్ తర్వాత పిచ్ మారింది. అలాంటప్పుడు దానికీ అలవాటు పడాలి. నేను 90 పరుగుల వద్ద ఉన్నప్పుడు పిక్కలు పట్టుకున్నాయి. వికెట్లు పడుతుండటంతో బలం లేకున్నా నిలకడగా ఆడాలని నిర్ణయించుకున్నా. పిచ్‌లో ఒకరు దూకుడుగా ఆడుతుంటే మరొకరు స్ట్రైక్ ఇవ్వాలి. నేను అలాగే చేస్తాను. ఛేదనలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. ఎప్పుడు సింగిల్స్ తీయాలి ఎప్పుడూ దూకుడుగా ఆడాలని నిర్ణయించుకోవడం చాలా కష్టం. మేం సిరీస్‌లో 3-0తో ఆధిక్యంలో ఉన్నం దుకు సంతోషంగా ఉంది. ఇప్పుడు మేం సిరీస్ చేజార్చుకునే అవకాశమే లేదు. నాలుగో మ్యాచులో మేం మరింత తీక్షణతతో, పట్టుదలతో ఆడతాం"అని కోహ్లీ అన్నాడు.

భారత పేసర్ల ప్రదర్శన సూపర్ : అక్రమ్



సెయింట్ మార్టిజ్ (స్విట్జర్లాండ్) : టీమిండియా పేస్ దళం ప్రదర్శన పట్ల పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్ సంతృప్తి వ్యక్తం చేశారు. మహ్మద్ షమి రన్ అప్‌ను సరిచేసుకుంటే, బుమ్రా కౌంటీ క్రికెట్ ఆడితే ఈ ఏడాది ఇంగ్లాండ్‌లో భారత పేస్ దళం దుమ్మురేపగలదని అంచనా వేశాడు. పోయిన తరంతో పోలిస్తే ఈ తరం భారత పేసర్ల ప్రదర్శన చాలా బాగుందని కితాబిచ్చాడు. ఆటగాళ్లు కొన్ని మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించాడు. షమి చాలా మంచి బౌలర్. కాకపోతే కొన్నిసార్లు పరుగెత్తడంలో వేగం తగ్గిస్తాడని నాకు అనిపిస్తోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌గా అతడు మ్యాచ్‌తో, పరిస్థితులతో సంబంధం లేకుండా వేగంగా పరుగెత్తాలి. బ్యాట్స్‌మెన్ ఫ్రంట్‌ఫుట్ వేయకుండా చూసుకోవాలి. బౌలింగ్ చేసేటప్పుడు షమి ఆగి ఆగి వేగం తగ్గిస్తున్నాడు. లయబద్ధంగా ఉండి చక్కగా.. సమం గా అడుగులు వేసి పరుగెత్తితే అతడి బౌలింగ్ బాగుంటుంది. మధ్యలో కాస్త ఆగినట్టు అడుగులు వేస్తే వ్యతిరేక ఫలితాలు వస్తాయి. దృఢంగా ఉండే షమి ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో మంచి బౌలర్‌గా ఎదిగాడు. అతడు మరో పదేళ్లు ఆడగలడు. అందుకే ఈ చిన్న చిన్న సవరణలు చేసుకుంటే చాలా బాగుంటుంది అని అక్రమ్ అన్నాడు. బుమ్రా కౌంటీ క్రికెట్ ఆడితే ఇంకా మెరుగవుతాడు అన్న మాజీ క్రికెటర్ మైకేల్ హోల్డింగ్స్ వ్యాఖ్యలతో అక్రమ్ ఏకీభవించాడు. మైక్‌తో నేను ఏకీభవిస్తాను. ఇంగ్లాండ్ పిచ్‌లపై అనుభవం ఉంటేనే బుమ్రా పిచ్‌పై బంతిని బలంగా వేయగలడు. ఏడాదిలో ఒక నెల అతడు కౌంటీ క్రికెట్ ఆడేలా బీసీసీఐ అనుమతి ఇస్తే మంచిది. కౌంటీలకు బుమ్రాను ఒక నెల పాటు వదిలివేయాలి. ఐపీఎల్ సమయంలో ఒక నెల అతడిని ఇంగ్లాండ్ పంపించాలి. అప్పుడు బుమ్రా మరింత మెరుగైన క్రికెటర్ అవుతాడు. అతడు టీ20 స్పెషలిస్టుగా క్రికెట్లో అడుగుపెట్టాడు. టెస్టు ఫార్మాటుకు అలవాటు పడాలంటే కాస్త సమయం పడుతుంది. ఇక నా దృష్టిలో భువి అత్యుత్తమ బౌలర్. దక్షిణాఫ్రికాలో అతడి ప్రదర్శన అసాధారణం. భారత పేస్ దళం ఇంగ్లాండ్‌లో రాణించగలదు అని అక్రమ్ అన్నాడు.

గురువులూ తల్లిదండ్రులే : సచిన్



ముంబయి : కోచ్‌లు, గురువులు సైతం తల్లిదండ్రుల వంటి వారేనని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అన్నారు. తన చిన్ననాటి క్రికెట్ గురువు రమాకాంత్ అచ్రేకర్‌ను గుర్తు చేసుకుంటూ ఆయన ఈ మాటలు అన్నారు. కోచ్‌లు, గురువులు తల్లిదండ్రులతో సమానులు. మనం వారితో చాలా సమయం గడుపుతాం. వారి నుంచే ఎన్నో నేర్చుకుంటాం అని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సచిన్ గురువుల ప్రాముఖ్యం వివరించారు. అచ్రేకర్ గురువుగారు చాలా కఠినంగా ఉండేవారు. అంతే జాగ్రత్తగా చూసుకునేవారు. ప్రేమించేవారు. నాతో ఆయన ఎప్పుడూ చాలా బాగా ఆడావు అని చెప్పలేదు. కానీ అప్పుడప్పుడు పానీ పూరీ తినిపించే వారు. అంటే అప్పుడు నేను మైదానంలో బాగా ఆడానని గుర్తించేవాడిని. నేను చాలా అల్లరి పిల్లవాడిని. నా అల్లరి భరించలేకపోయేవారు. అయితే మంచి కుటుంబం దొరకడం నా అదృష్టం. మా నాన్న నాపై ఎప్పుడూ కోప్పడేవారు కాదు. ఆందోళన పడేవారుకాదు. స్వేచ్ఛనిచ్చారు. అయితే కఠినంగా ఉండాల్సిన సమయంలో కఠినంగానే ఉన్నారు. మా నాన్న బాధ్యతల గురించి వివరించడం నాకిప్పటికే గుర్తే అని సచిన్ అన్నారు. తాను కెరీర్‌లో ఎడతెరపి లేకుండా ఆడుతున్నప్పుడు పిల్లలు సారా, అర్జున్‌ని తన భార్య అంజలి చక్కగా పెంచిందని సచిన్ అన్నారు. వారి భవిష్యత్తును బంగారు మయం చేసిందని పొగిడారు.

సింధు గెలిచినా

భారత్‌కు ఓటమి తప్పలేదు



అలోర్ సెటార్ (మలేసియా): ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు గెలిచినా... భారత్‌కు పరాజయం తప్పలేదు. గ్రూప్-డబ్ల్యూలో ఉన్న భారత మహిళల జట్టు లీగ్‌లో భాగంగా గురువారం జపాన్‌తో తలపడి 1-4 తేడాతో ఓటమి పాలైంది. మహిళల సింగిల్స్ తొలి మ్యాచ్‌లో సింధు 21-19, 21-15 తేడాతో ప్రపంచ నంబర్-2 క్రీడాకారిణి యమగూచిపై రెండు వరుస సెట్లలో విజయం సాధించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. అనంతరం జరిగిన మరో సింగిల్స్‌లో శ్రీ కృష్ణ ప్రియ 12-21, 10-21 తేడాతో సయాక సాటో చేతిలో పరాజయం పాలైంది. అనంతరం జరిగిన డబుల్స్ మ్యాచుల్లో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. దీంతో 1-4 తేడాతో భారత్ జపాన్ చేతిలో ఓటమి చవిచూసింది. ఇక్కడ ఊరట కలిగించే విషయం ఏమిటంటే జపాన్ చేతిలో ఓడినప్పటికీ భారత్‌కు క్వార్టర్స్‌లో చోటు దక్కింది. ఎందుకంటే అంతకుముందు భారత్... చైనా, హాంకాంగ్‌పై విజయం సాధించి గ్రూప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. దీంతో గ్రూప్-డబ్ల్యూ నుంచి జపాన్‌తో పాటు భారత్ క్వార్టర్స్ చేరుకుంది. అంతకు ముందు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన భారత పురుషుల జట్టు తొలి మ్యాచ్‌లో ఫిలిప్పీన్స్‌ను 5-0తో చిత్తు చేసింది. రెండో మ్యాచ్‌లో మాల్దీవులును కూడా అంతే తేడాతో మట్టికరిపించింది. తొలి సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-5, 21-6తో షహీద్ హుస్సేన్‌పై ఘనవిజయంతో భారత్‌కు శుభారంభాన్నందించగా.. మిగతా రెండు సింగిల్స్‌లో సాయిప్రణీత్ 21-10, 21-4తో అహ్మద్ నిబాల్‌ను, సమీర్ వర్మ 21-5, 21-1తో మహ్మద్ అలీని చిత్తు చేశారు. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ 21-8, 21-8తో షహీద్-షహీమ్‌లపై, అర్జున్-శ్లోక్ 21-2, 21-5తో మహ్మద్ అలీ-నిబాల్‌లపై విజయాలు సాధించారు. భారత్ గురువారం తన చివరి లీగ్ మ్యాచ్‌లో ఇండొనేసియాను ఢీకొంటుంది. ఈ టోర్నీలో తమ తొలి మ్యాచ్‌లో హాంకాంగ్‌ను ఓడించిన మహిళల జట్టు.. గురువారం జపాన్‌ను ఢీకొంటుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·